Registered No 1118

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 ★ మదరాసు 12-2-41 బుధవారము MADRAS, WEDNESDAY FEBRUARY 12, 1941 ★ No. 307

అఖిల దక్షిణ భారత పారిశ్రామిక ప్రదర్శనం
బెజవాడ
ఫిబ్రవరి 24 — ఏప్రిల్ 5
పరిశ్రమలు - వ్యాయామములు - వినోదములు పాటలు-నృత్యములు మొదలైనవి. స్టాల్సుకు, ప్రాస్పెక్టస్‌కు, ఆర్గనైజరు
యన్. హెచ్. ఉప్పాల్, పేరవాయుడు.

టెండరు నోటీసు

ఈ దినక్రమవసరించిన పనికి సీలు టెండర్లు పిలువబడినవి. టెండర్లు అందుకొనుటకు 14-3-41 తేదీ ఆఖరుదినము. ఈ పనికి సంబంధించిన ప్లానులు, షెడ్యూల్సు కాకినాడలోని జిల్లాబోర్డు యింజనీరువారి ఆఫీసులో సెట్టు 1-కి 15 రూపాయలు రెట్టించినయెడల ఆఫీసు వున్నదినములలో పగలు 11 గంటలు లగాయితు సాయంకాలము 5 గంటలవరకు దొరకును.

మంకెపేట కపిలేశ్వరపురోడ్డు మీద కోరంగికాల్వపైన కాసా 1 @ 38 అడుగుల 6 అంసశేషములగల రెండుకానల ఆర్.సి.టి. వంతెనకట్టుట. ఎస్టిమేటు రు. 36000/-

కాకినాడ. (Sd) P. S Barboza,
District Board Engineer,
East Godavary.
జిల్లా బోర్డు యింజనీరు ఆఫీసు,

ట్రేడు మార్కు

ప్రస్తుతము బ్రిటిష్ ఇండియాలో వుపయోగములో యున్న ట్రేడు మార్కులన్నిటికిని వెంటనే డిపాజిట్ చేయవలసినదిగా క్రొత్తగా 1940 వ సం॥ ట్రేడుమార్కుల చట్టము ప్యాసయినది. లోగడ యేచట్టము ప్రకారము రిజిష్టరుచేసిన ట్రేడు మార్కులయినను చెల్లవు. ట్రేడు మార్కులన్నియు క్రొత్త ఆక్టుప్రకారం తిరిగి రిజిష్టరుచేసికొనవలయును

ట్రేడ్ మార్కుల డిపాజిట్‌కు 1941 సం॥ మార్చి 31 ఆఖరుతేదీగా నిర్ణయింపబడినది. యీక్రింది చిరునామాకు వ్రాసిన వివరములు ఉచితముగా తెలుపబడును.

The Globe Trading Company,
Patent and Trade Marks Agents
Bezwada.

అఖండమైన 5 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
7-2-41 శుక్రవారం
మొదలు

ఫేమస్ ఫిల్మ్సువారి క్రొత్త
తెలుగు టాకీ
ధర్మపత్ని
DHARMA PATNI
(IN TELUGU)
మిస్ శాంతకుమారి, రాజు, భానుమతి, మిస్టర్ హనుమంతరావు, కుటుంబరావు, వగైరా.

మూలవ్యాధి
ఒక యోగిపుంగవుని కావ్యరాజము.
రక్తము కారుచున్న తేక పోయినను, క్రొత్తదైనను దీర్ఘశాలము దైనను, లేక లోపలిభాగమున నున్నను, ఎట్టిస్థితిలోనైన అర్శ-మూల ఒకనాటి వూసినచో మూలవ్యాధికి పనిచేయును. బాధ, దురద, మంట, చీము, నెత్తురుకారుట, ఆగిపోవును మూడుదినములలో మూలరంధ్ర గాని, భగందరముగాని శీఘ్రముచికిత్స లేకయే కుదురును. లేనిచో, సొమ్ము వాపసు. ఖరీదు రు. 2/-
ఆరోగ్యసదన్, దుర్గాదేవివీధి, బొంబాయి 4

ఉచితపలహా:-
పండిత ఇ. ఎస్. గోపన్
నాడీపరీక్ష నిపుణులు ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.
గుంటూరులో 3 రోజులు మాత్రము
ఫిబ్రవరి 13 తేది మొదలు 15 తేదివరకు మునిసిపల్ రాధారిబంగాళాయందు.
తెనాలిలో 2 రోజులు మాత్రము
ఫిబ్రవరి 16, 17 తేదీలలో మునిసిపల్ రాధారిబంగాళాయందు.
టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసి, లిమిటెడ్., మద్రాసు.

శ్రీ రామకోటి శ్రీశైలయాత్ర
ఏలూరునుండి ది 16-2-1941 సా॥ షు॥ గం 3 లకు బయలుదేరును
బెజవాడనుండి ది 17—2—1941 బయలుదేరును
వెళ్లునపుడు దారిలో విభూతిరుండెము, శిఖరదర్శనము, కొండపైన మల్లిఖార్జున దర్శనము, లింగాలగట్టు, మొదలయినవియు, వచ్చునపుడు మహానంది, ఓంకారం మొదలయినవియూ దర్శింపవచ్చును.
ఏలూరునుండి తిరిగి ఏలూరు చేరువరకు,
భోజనము, రైలుఛార్జీ (యుద్ధపన్నుతో సహా) రు. 16—8—0
బెజవాడనుండి తిరిగి బెజవాడ చేరుటకు
డిటో డిటో రు. 15—8—0
భోజనములేకుండ, ఏలూరునుండి పోను రాను రు. 6—8—0
డిటో బెజవాడనుండి డిటో రు. 5—8—0
వివరములకు:—శ్రీ భగవత్ ప్రార్థన సమాజము, ఏలూరు.

"భారత్" ఆయిల్ యెక్సుపెల్లర్
(స్టాండర్డు టైపు)
తక్కువ శక్తిచే యెక్కువ నూనె తయారు అగును.

'భారత్' నూనె తీయు యంత్రముచే మీ ఖర్చు తగ్గింపుము.
వివరములకు వేయండి:
చిట్టూరి రామకృష్ణయ్య అండు సన్సు,
బెజవాడ.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.
ది బాంబే మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)
భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు
గత 69 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది
1939 అత్యధిక అభివృద్ధిగాంచిన మరొక సంవత్సరం
ఉద్దేశించిన వ్యాపారము రు. 2,58,25,000
చెల్లించిన వ్యాపారము రు. 2,07,15,000
హెడ్ ఆఫీసు:
బాంబేమ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబయి.
సరసమైన పరతులకు ఏజంట్లు కావలెను.
ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
11, లింగిశెట్టి వీధి, మదరాసు.

1941 సం॥ కాలెండరు — ఉచితము
కాండల్, వేప్, రోజ్ ఒక్కొక్క సబ్బుబిళ్ల కలిగిన
కేరళ కాంబినేషన్ సోపుల ప్యాకెట్ కొనువారికి
శ్రేష్ఠమయిన రవివర్మ
"మోహిని" చిత్రము కలిగిన 1941 సం॥ క్యాలండరు
ఉచితముగా ఇవ్వబడును.
మీ దగ్గరవర్తకులను అడిగి తీసికొనుడు. ఈ ఆఫరు కొద్దిదినములవరకు మాత్రమే.
KERALA SOAP INSTITUTE, CALICUT.



త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.

ఎం. అండ్ ఎస్.ఎం.రైల్వే.
మహాశివరాత్రి
శ్రీశైలం (నంద్యాల రైల్వేస్టేషన్)
మహానంది (గాజులపల్లి రైల్వేస్టేషన్)
20—2—1941 మొదలు 26—2—1941 వరకు
శివరాత్రి 24-2-1941 సోమవారము
సప్లిమెంటరీచార్జీతో సహా 3-వ తరగతి ఒకప్రయాణమునకు చౌకచార్జీ.

స్టేషనునుండి	నంద్యాలకు రాకపోకలలో జేనికైనను. పెద్దలకు రు. అ. పై.	గాజులపల్లికి రాకపోకలలో జేనికైనను. పెద్దలకు రు. అ. పై.
బళ్లారి	1 14 0	2 0 0
ఎంతికల్లు	1 7 0	1 10 0
తెనాలి (గుంటూరుమీదుగా)	2 13 0	2 11 0
బెజవాడ	2 13 0	2 11 0
గుంటూరు	2 9 0	2 7 0
నరసారావుపేట	2 3 0	2 1 0
దొనకొండ	1 8 0	1 6 0
తర్లుపాడు	1 3 0	1 0 0
కంబం	1 0 0	0 14 0
గిద్దలూరు	0 11 0	0 8 6
దువపెట్ట	0 9 0	0 7 0

టిక్కెట్లు నంద్యాలకు, గాజులపల్లికి 11-2-1941 మొదలు 24-2-1941 వరకున్ను నంద్యాలనుండి, గాజులపల్లినుండి 24-2-1941 మొదలు 2-3-41 వరకున్ను ఇవ్వబడును.
ఒకప్రయాణపు చౌకటిక్కెట్లు పోవునప్పుడు మార్కాపురం రోడ్డునకును.
తిరుగుప్రయాణమునకు గాజులపల్లినుండియును యివ్వబడును.

మార్కాపురం రోడ్డుకు చార్జీలు సప్లిమెంటరీ చార్జీతో సహా	పెద్దలు రు. అ. పై.	గాజులపల్లి నుండి దిగువస్టేషనులకు సప్లిమెంటరీ చార్జీతో సహా రైల్వేచార్జీ	పెద్దలు రు. అ. పై.
వాల్తేరు	1 8 0	వాల్తేరు	5 8 0
అనకాపల్లి	4 4 0	అనకాపల్లి	5 4 0
రేపలమంచిలి	4 1 0	రేపలమంచిలి	5 1 0
నరసపట్నంరోడు	3 15 0	నరసపట్నంరోడు	4 14 0
సామర్లకోట	3 4 0	సామర్లకోట	4 4 0
తుని	3 12 0	తుని	4 10 0
నిడదవోలు	2 9 0	నిడదవోలు	3 9 0
రాజమండ్రి	2 13 0	రాజమండ్రి	3 13 0
యేలూరు	2 0 0	యేలూరు	3 0 0
పవర్‌పేట	2 0 0	పవర్‌పేట	3 0 0
గోదావరి	2 13 0	గోదావరి	3 12 0
1941 ఫిబ్రవరి 14 నుండి 21 వరకు యివ్వబడును.		1941 ఫిబ్రవరి 24 నుండి మార్చి 2 వరకు యివ్వబడును.	

రైల్వేచార్జీలతోపాటు, ఉన్నచోట్ల యాత్రికులపన్ను వసూలుచేయబడును.
ప్రయాణీకులు కొనిపోవు అన్నిబస్సులను యీ టిక్కెట్లు వర్తించును.

ఆంధ్రవాఙ్మయసూచిక
1927 - వ సంవత్సరము వరకును ముద్రితములై నట్టియు, అముద్రితములై వివిధభాండాగారము లందున్నట్టియు ఆంధ్రగ్రంథముల పట్టిక. వెల 1-0-0
ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుశెట్టి వీధి, జి. టి. మదరాసు.

నోటీసు

చిత్తూరు డి. ము. కోర్టులో
S. C. No. 808 of 1940.
వాది:—పూజారి సిద్దారెడ్డి.
ప్రతివాది.—పదిరిగాడు.
పైవాది ప్రతివాదిపద్దమంచి రు 100 వసూలుకొట్టుటకై తెచ్చియుండు దావా 18—2—1941 తేదీన వాయిదా వేయబడియున్నది.
ఆరోజు 11 ఘంటలకు హాజరుకానందుట ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును నని తెలుపుకొనుచున్నది.
చిత్తూరు, 11-2-41. } I. శేషగిరిరావు, B A., B.L. వాదికీలు.

నోటీసు

1941-42 సం॥లో (1) స్టేషనరీవస్తువులు (2) కిరసనాయలు నూనె (3) అప్పుపని (4) గడ్డలకు గడ్డి, పులసలు, తెలగపిండి, తవుడు (5) కొత్త తీగ వేయుటకు బండ్లు, పోస్టులు సప్లయిచేయుటకు 4-3-41 వ తేదిని సాయంకాలము 5 గంటలకు గాని, దానికి ముందు గాని ఏవస్తువునకయినది వ్రాసి టెండరు సీలుచేసి యీ ఆఫీసుకు పంపవలెను. నిబంధనలకు విశాఖపట్నముడిట్లా గజెటు చూడవలెను.
స్యూపిరిండెంటు ఆఫీసు భీమునిపట్నం 10-2-41 } హెచ్. ఏ. ఖాన్, కమీషనరు.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్
త్యాగరాయ నగరులోనున్న దహనపు భవనపు స్మశానభూమికి యింత్రావు మెంట్లు చేయుటకుగాను 1941 సంవత్సరము ఫిబ్రవరి 21 వ తేదీ మధ్యాహ్నము 3 గంటల వరకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరు గారిచే టెండర్లు తీసికొనబడును.
టెండరు డిపాజిటుక్రింద కార్పొరేషన్ ట్రెజరీలో రూ. 75/-లు చెల్లించి నదరు రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను
టెండరు తెరచుసమయమున నగదుగాని చెక్కుగాని అంగీకరింపబడవు.
టెండరు, కంట్రాక్టుయొక్క అమ్మఫారములు సెట్టు 1-కి రూ. 5/-ల వంతున ఇంజనీరుగారివద్ద దొరకును.
కారణములను తెలుపకయే తక్కువ టెండరుగాని లేక యేయితర టెండరును గాని అంగీకరించుటకును లేక అన్ని టెండరులను నిరాకరించుటకును కమీషనరుకు అధికారము కలదు.
రిపన్ బిల్డింగ్సు మద్రాసు, 11-2-1941. } ఒ. పుల్లారెడ్డి, కమీషనర్.

క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి
సర్వ శఖులకు సుధా చంద్రిక సీసా రు 1-2-0
సర్వ కుసుమలకు చంద్ర సీసా 1-2-0
శఖులకు మరియు శత సహస్రములున్న నూగసేరియాకు సుధా చంద్రిక, లుకోరియా (కుసుమలకు) చంద్ర, మలేరియాకు క్వినయిన్, ఇవి తప్పనిసరిమందులని, డాక్టర్లు సలహా నిచ్చుచున్నారు. అన్నిచోట్ల దొరకును.

వసంతకుసుమాకరము
రసాయనము. ప్రమేహరోగములకుపయోగించిన తు 1 కి రూ 30
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

మనసూర్ పంచదార
కరగోగమునకు వజ్రాయుధము. ఎరుపు, లెలుపు, పసిమి మొదలగు అంటు కరగోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును, సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి ప్రత్యేకం
నుపానమునకు చందిని అత్తరు సీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా
నెం. (3)

కుష్టు, బొల్లి వగైరా

పేయాముచ్చులు, చెగ, సవాయి వ్యాధులకు స్థిరాంతి చికిత్స. కాంటాలకు ఉచితము. పి. వి. రెడ్డి, ప్రొ. వయిద్యుడు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

అమ్మకానికి పుస్తకములు

పతకమంజరి ప్రాచీన తెలుగు శతకములు వెల రూ. 1-0-0. భక్తిసంపుటము. ప్రాచీనశతకముల క్రోడీకరణము.

పవపురాణము బాలపరికి సోమనాథ కవి రచించిన ద్విపదకావ్యము; వేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన చక్కని, విపులమయిన పీఠికతో సహితము.
వెల 2-8-0.

శ్రీరంగరాజపురాంధ్రనాయకరాజచరిత్ర కురుగంటి సీతారామయ్యగారు రచించినది. తంజావూరును పరిపాలించిన ఆంధ్రనాయకరాజుల చరిత్రోదంతములు విస్తరముగా వివరింపబడియున్నవి. అనేక చిత్రపటములతో సంకలితమై యున్నది.
వెల 1-0-0

శ్రీకృష్ణదేవరాయవిజయనగరచరిత్ర కుమారు ఈశ్వరదత్తగారు రచించినది. కృష్ణదేవరాయుడు రాజధానియైన హంపి విజయనగరము యొక్క ప్రాచీన వైభవమును కళ్లకు కట్టినట్లు వివరించుచున్న చారిత్రకగ్రంథము. అనేక చిత్రములతో సంకలితమైనది.
వెల 1-0-0

శ్రీరంగరాయమధురాలుడు టి. శివశంకరయ్యగారు రచించినది విజయనగరపు రాజగు అళియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0

ఆత్మకథ గ్రంథకర్త: మహాత్మాగాంధి వెల రూ 1-12-0 నేటి కాలమునకు యుగపురుషుడుగా పరిగణింపబడుచున్న గాంధీమహాత్ముని యొక్క సమగ్రమైన జీవితచరిత్రఇది. శతావధాని జేబూరి శివరామశాస్త్రిగారు దీనినిపరశమై మృదుమధుర శైలిలో ఆంధ్రీకరించి యున్నారు. రెండు సంపుటములు.

చెయిలికట్ట (గ్రంథకర్త: విశ్వనాథసత్యనారాయణ) వెల రూ 0-8-0 ఇది యొక సాంఘికనవల. స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యము మొదలైన మహిళాసమస్యలు దీనిలో చర్చింపబడియున్నవి. మనోహరమైన కథ. రచనయందును, పాత్రపోషణయందును క్రొత్త పోకడలు గలిగి ఈ నవల చదువుటకు ఇంపుగా వుండును.

భీష్ముడు గ్రంథకర్త: పొణకా పిచ్చిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒకనాటకము. నాటకకథా గురువంధరుడైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాందు' అను మూల గ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికి మాతృక. కొలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

వనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ. 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రభోగము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రసవత్తరమైన రచన.

కాంగ్రెసుచరిత్ర గ్రంథకర్త: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య వెల రూ 2-8-0 అఖిలభారత కాంగ్రెసు పుట్టినవారి నిన్న మొన్నటివరకు ఏబదియేండ్లకాలము గాలించిన సంరంభమంతయు విపులముగా ఈ గ్రంథమునందు విశదీకరింపబడియున్నది. కాంగ్రెసు నాయకుల ఉద్యోగములూత సమకూడి తముగా ఇందు చేర్పబడియున్నవి. కాంగ్రెసు అధ్యక్షుల బొమ్మలుకూడ ఉన్నవి. కాంగ్రెసువాది యనుకొను ప్రతివ్యక్తియు నదివి తీరవలసిన గ్రంథము ఖద్దరు గుడ్డ జిల్లెడు వేయి పుటలు.

ఆంధ్రగ్రంథమాల
7 తంబుశెట్టివీధి, మద్రాసు

ఆంధ్రదేశ వార్తలు

అనంతపురము

ఫిబ్రవరి 10:—గవర్నమెంటు సెకండరీ స్కూలింగ్రీనింగుస్కూలు ఉపాధ్యాయవిద్యార్థుల సంఘ వార్షికోత్సవము నిన్న సాయంకాలము రిటయర్డు జిల్లావిద్యాధికారియగు రావుబహదూరు శ్రీ యం. లక్ష్మీనారాయణరావుగారి అధ్యక్షతను జరిగెను. (స్వ. వి.)

తిరుపతి

ఫిబ్రవరి 9.—తిరుపతి డిస్ట్రిక్టు మునసబు శ్రీ గరికపెట్ల కృష్ణమూర్తి ఎం. ఏ., బి. యల్. గారు తిరుపతిలో రేపు గృహమునందు పదవ తృతీయవర్షపు త్రిక చిరంజీవి భోగ్యవతి శుభంతలను, నిశ్చితపట్టణమునగవర్నమెంటు సెలిగ్రాఫ్ ఆఫీసులో సూపరింటెండెంటుపని చేసిన కీర్తిశేషులైన శ్రీదంపట శివరామకృష్ణ రావుగారి ద్వితీయకుమారుడగు చిరంజీవి డా॥ సోమసుందరరావుగారు ఎం. బి., బి. ఎస్., గారికిచ్చి, నిన్నటికోజున పాణిగ్రహణ మహోత్సవమును జరిపిరి. (స్వ. వి)

బరంపురం

ఫిబ్రవరి 9:—నిన్నటిదినము చిన్నబజారులో శ్రీ ఇమ్మిడిశెట్టి రామమూర్తిగారి మేడ కెదురుగానున్న పడియాస్థలములో చక్కగా అలంకరించిన వేదికపై ఉత్కళ ప్రాంతీయరాష్ట్ర భాషాప్రచారసభ 9 వ వార్షికోత్సవము ఏర్పాటుచేయబడెను. కలకత్తా, కటకం, పలుప్రాంతములనుండి ప్రతినిధులు వచ్చిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత ఎ. ఎల్. జగన్నాథరావుగారు ప్రతినిధులకు లభిన సదుపాయములు కల్గించి ఆహ్వానము చేసిరి. శ్రీ గదాధర్ రామానుజదాస్ గోస్వామిజి (అమర్‌మత్) పూరి, అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

రేపల్లె

ఫిబ్రవరి 9:— ఇచ్చట శంకర విద్యాలయమునకు శ్రీ నరసింహారావు పంతులు బి. ఎ. బి. ఎల్. గారు, రంగ్రిగారి జ్ఞాపకార్థమై ఒక యోగరం మాగాని భూమిని శ్రీ యేశ్వరపు ముత్తయ్యగారు, రు 116-0-0 లు దానం ఇచ్చినారు. మూలన భవన ప్రారంభోత్సవం గావించుటకు శ్రీ వాడ్రేవు వెంకటేశ్వర శాస్త్రిగారిని ఆహ్వానించుటకు కూడా తెలియుచున్నది.

పేటేరు గ్రామంలో శ్రీ చెన్నకేశ్వర స్వామివారికి స్వజన్మధ్వజ ప్రతిష్ఠ. శిఖర ప్రతిష్ఠలు మహావైభవంగా జరిగినవి. (స్వ. వి)

ప్రొద్దుటూరు

ఫిబ్రవరి 9:—నిన్నటి దినము సాయంత్రము యీ తాలూకాయుద్ధకమిటీవారు కన్యకాపరమేశ్వరీ నాటకశాలయందు పౌర సభ జరిపిరి. సమావేశ పరచియుండిరి. కడప జిల్లాకలెక్టరు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్ గారధ్యక్షతవహించిరి. శ్రీ. సి. నారాయణజోస్యులు గారును, శ్రీ. నారాయణరెడ్డిగారును, శ్రీ. వెంకటశేషశాస్త్రులుగారును, శ్రీ. పి. నరసింహారెడ్డిగారును ప్రజలు యుద్ధమునకు తోడ్పడవలసిన ఆవశ్యకమునుగురించి యుపన్యసించిరి. జనాబు దయ్యదుపీరాసాహెబ్ గారు అదే విషయమును ఉర్దూభాషలో నుపన్యసించిరి. అధ్యక్షుని ఉపన్యాసముతో సభ ముగిసెను. (స్వ. వి.)

తుని

ఫిబ్రవరి 9:— శ్రీ ద్విపాది బ్రహ్మానంద శాస్త్రిగారు యిచట ఉన్నత పాఠశాలలో 25 సం॥లైగా లేబరు పంచేత పనిలో పని చేసిరి.

వీరు రేపు చదవి నుండి నికమించి స్వగ్రామమునకు వెళిలోయిరి. వారు తిరిగి యిచటకు జానుండుటచే వారి గౌరవార్థము గొప్ప పిక్నిక్కులు ఏర్పాటు చేయుటకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు గారు ప్రయత్నము జేయుచున్నారు.

యిచట శ్రీ పూడిపెద్ది భాస్కరరావు గారిచే స్థాపించబడిన కాస్మోపాలిటన్ క్లబ్ మూడవ వార్షికోత్సవము యోగ్య అల్పంతైభవముగా జరుపబడెను. మధ్యాహ్నము కాస్మోపాలిటన్ డిన్నరుగను, సాయంత్రము సభయుగను జరిగెను. (స్వ. వి)

ఎలమంచిలి

ఫిబ్రవరి 9:—నిన్నటిదినము స్థానికబోర్డు హైస్కూలు ప్రతిభవిద్యార్థిక వార్షికోత్సవము ఆంధ్రయువజనసమితి వుపన్యాసములు విద్వాన్ శ్రీ గంటి జోగిసోమయాజులు యమ్. ఏ. యల్. టి. గారి అధ్యక్షతను జరుపబడెను. కార్యదర్శి నివేదిక, పత్రి నృత్య ప్రదర్శనము, అనంతరము బహుమతులు పంచిపెట్టబడెను.

ఇచ్చటనున్న కిళ్లీకొట్టు వర్తకులు అనవసర ఖర్చులలో పంచకోచించుచు, పనిపాటలు లేకుండుచున్న పెద్దపులి నొకదానిని కొట్టి కాపట్నిగ్రామమునకు తరలించిరని పోలీసుకానిచిన్నంగాయుడు గారు మొన్న దినపత్రికలో వ్రాసిరి. (స్వ. వి.)

అద్దేపల్లి సత్యనారాయణమూర్తి గారు

భారతఅసెంబ్లీకి యెన్నుకోబడుట

ఏలూరు, ఫిబ్రవరి 11:— భారతఅసెంబ్లీలో కాంగ్రెసుప్రత్యర్థులైన ముసలింగంటి తిరుమలరావు పంతులుగారు సత్యాగ్రహంచేసి జయిలుకు వెళ్లినందున ఖాళీఅయినస్థానానికి ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘంవారు అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారిని అభ్యర్థిగా నిలిపారు. వీరు యెన్నుకోబడ్డారని యీనాళ పశ్చిమకృష్ణా జిల్లాకలక్టరున్న కిటర్నింగు ఆఫీసరున్న అయిన ఐ. ఎం. ఫ్రేజరుగారు ప్రకటించారు. (స్వ. వి.)

భీమునిపట్టణము

ఫిబ్రవరి 8:—పోస్టుమాస్టరు శ్రీ పి. వెంకయ్యనాయుడుగారు రిటైరుఅగుచున్న సందర్భమునను, డిప్యూటీ తహసీలుదారు జనాబ్ యస్. యమ్. జక్రియాసాహెబ్ గారు తలవులోన ఇక్కడినుండి వెళ్లిపోవుచున్న సందర్భమున వీరలను, వీరిస్థానానికచ్చిన వారిని ఆహ్వానించుటకును, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చిలకా రాజగోపాలరావు నాయుడుగారు, పురపాలక సంఘ సభ్యులు శ్రీ తోట అప్పారావు నాయుడుగారు, జి. ఆచార్యులు నాయుడుగారు, కె. వెంకటేశ్వరరావునాయుడుగారు, యల్. జగన్నాథంనాయుడుగారలు Kలసి 6 తేదీని హైస్కూలు హాలులో అల్పాహారవిందొసంగిరి. (స్వ. వి.)

భీమవరం

ఫిబ్రవరి 10.—జెనుకటి తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులయిన శ్రీ వేగేళ్ల సత్యనారాయణరాజు కోరికపై ఇచ్చట ఒకయువజనసంఘం యీ క్రింది వారితో స్థాపించబడింది. శ్రీ గోకరాజు రంగరాజుగారు(అధ్యక్షులు)జంపన రంగరాజుగారు (కార్యదర్శి) గోకరాజు సూర్యనారాయణరాజు, రుద్రరాజు, రామకృష్ణంరాజు. వేగేళ్ల రాయపరాజుగారలు కార్యనిర్వాహకసభ్యులు.

భీమవరం పంచాయితీబోర్డు స్పెషల్ ఆఫీసరుగా వుంటూవున్న శ్రీ సత్యానందం వెళియున్నుగారు, యీ నెల 13 వ తేదీలోగా జిల్లాపంచాయితీ ఆఫీసుగారికి యిక్కడి చార్జి ఒప్పగించి, యితేవల రద్దు కాబడిన పర్చాపురం పంచాయితీబోర్డు స్పెషల్ ఆఫీసరుగా 13 వ తేదీన చార్జి పుచ్చుకుంటారని రూఢిగా తెలుస్తోంది. (స్వ. వి.)

విశాఖపట్టణము

ఫిబ్రవరి 9:—నిన్న సాయంత్రం మిసెస్ ఎ.వి. యన్ కాలేజీ ఆంధ్రవిశ్వకళాపరిషత్ విద్యార్థి సంఘముయొక్క తొమ్మిదవ వార్షికోత్సవము శ్రీ విస్సా అప్పారావుపంతులుగారి అధ్యక్షతక్రింద కళాశాల ఆవరణలో అతిసైభవముగా జరిగెను. శ్రీయుత విశ్వనాథసత్యనారాయణగారు "నన్నయభట్టుగారి కవిత్వమును గూర్చి గంధీగారోపన్యాసము గావించిరి. 1940-41 సంవత్సరంలో కళాశాలలో జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సభాధ్యక్షులిచే బహుమతులు సంతరింపబడెను.

వాల్తేరుసంచిలి ఎర్స్కిన్ సేచురల్ హైస్కూలు కాలేజీయందు 1941 వ సంవత్సరము జూలైనెలనుండి జి. యు. లజీ లో ఆనర్స్, పాస్ కోర్సులను ప్రారంభించుటకు ఆంధ్ర విశ్వకళాపరిషత్ సిండికేటువారు తీర్మానించినట్లు ఆపరిషత్తు రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు.

సుప్రసిద్ధభారతీయ కళాచిమర్శకులైన శ్రీ జి. ఎన్. గంగూలీగారు విశాఖపట్టణమున నిశ్రాంతిని కొనుటకు వచ్చి ఉన్నారు. (స్వ. వి.)

నరసాపురం

ఫిబ్రవరి 9:—నిన్నటిదినమున అంతర్వేదిలో శ్రీనరసింహస్వామివారి కళ్యాణము పైభవముగా జరిగిపోయినది. పోలీసు బందోబస్తు మెచదలనునది. మిక్కిలి తృప్తికరముగా నున్నది. ఈమధ్యని గోదావరిలో దొరకవలసి మునిపోయిన దాసే కారణముచేత కాబోలు విస్తారము జనము పడవలమీద పోవుటకు భయపడి లాంచీలమీదనే పోవుచున్నారు. రేపులయొద్దను స్వచ్ఛందసత్ర ప్రదర్శనము యొద్దను, యింకను కొన్నిమంచి స్థలముల యందును పోలీసు బారు న్నను, స్వచ్ఛందబాగా బందోబస్తులున్న యుద్ధనిధి వసూళ్లలో ప్రోగుచేయుచుండికి.

పెన్నగుంటి నరసాపురము బితంపు భరణాలయములో ప్రాథమికులు ఏలూరు తాలూకా కాపవరస్థులు శ్రీరాంనిరాజు సత్యనారాయణమూర్తిగారికిన్ని శ్రీమతి మంగమ్మగారి సత్యవతికిన్ని వివాహము తాలూకా వారి పునర్వివాహము యథాలిఖితముగా జరిగియుండెను. పరుచు వివాహదుయమున భరణాలయమునకు ఒక పీఠమానాన (టేబిల్) కానుకగా నిచ్చి యుండెను. (స్వ. వి)

హోసపేట చక్కెరఫ్యాక్టరీ

యజమానుల వైఖరివల్ల రైతులకు అనర్థము

ధరల నిర్ణయం నిరుపయోగమైన విధము

ప్రభుత్వ జోక్య మవసరము

(స్వకీయ విలేఖరి)

హోసపేట, ఫిబ్రవరి 10:— ఈ ప్రాంతపు రైతులూహించిన ఆందోళనా ఫలితముగా చెన్నపురి రాష్ట్రీయ ప్రభుత్వమువారు, వారవారమునకు వుండు చక్కెరధరపై చెఱుకుధరను నిర్ణయించి బహిరంగముగా ప్రకటించుచుండుటయును, అదిరైతులకు ఆమోదకరముగానుండి ఫ్యాక్టరీకి మాత్రము అసమ్మతిగానుండి ఫ్యాక్టరీవారికి రాష్ట్రీయప్రభుత్వమువారి ఉత్తరువుపైభారత ప్రభుత్వమువారికి అప్పీలుచేసికొని యుండుదురనియు. ఈపత్రికా పాఠకులకు తెలిసియే. నేడు పరిస్థితు లిట్లుమారినవి. ప్రభుత్వపువారి ధరనిర్ణయపు మేరకు తాము సమ్మతిచేసిన చెఱుకు వెలను ఫ్యాక్టరీవారు రమకు పూర్తిగా యివ్వక కొంత కొంత అడ్వాన్సు మొత్తములనుమాత్రము యిచ్చుచున్నారనియును, వారమునందు తాము సమ్మతిచేసిన చెఱుకు పూర్తివెలను, ఆవారము నందున ప్రభుత్వమువారు ప్రకటించిన చెఱుకుధర మేరకు వారాంశ్యయున తమకు పూరా మొత్తమును ముట్టులాగున చేయవలసునని మఱల ఆందోళనసలుపగా, అందుపై మద్రాసురాష్ట్రీయ వ్యవసాయ అసిస్టెంటు డైరెక్టరుగారు యీవిషయముపై విచారించవలసియిచ్చుటకై వచ్చిరి. వారివద్ద రైతులు తమకుగల కష్టములనన్నిటిని ఏకరువుపెట్టిరి. వారును సావధానముగా విని వ్రాసికొని పోయిరి.

పిడుగువంటి ప్రకటన

వారు యిచ్చటినుండి వెళ్లిన మరుదినమునే ఫ్యాక్టరీవారు తమకు వ్రాసిచ్చిన రైతులు సమ్మతిచేయు చెఱుకు అక్కరలేదనియును, సంబెరివారివద్దను, షుగర్ కేన్ గ్రోయర్సు సొసయిటీ యందునను అప్పులను తీసికొనియుండు రైతులుమాత్రము చెఱుకును సమ్మతి చేయవలసినదిగా ప్రకటించిరి. ఈ ప్రకటన చేరైతులనెత్తిపై పిడుగుపడినట్లయినది..

రైతుల దుస్థితి

ఫ్యాక్టరీవారు గత 6 సంవత్సరములుగా పలిపిన ప్రచారఫలితముగా తాము యీ తూరి పైరు చేసియుంటు చెఱుకు, వరైటీ చెఱుకు, మచ్చునకైనను వారి చెఱుకును పైరుచేయలేదు. ఈ చెఱుకు బహు కఠినమైనది. సామాన్యమయిన గానుములకు నలుగదు. ఇందుకు ప్రత్యేకమయిన గానములే కావలయును. ప్రతి రైతును గానము వేయుటకు ముందుగా ఒక సెలరోజులు కృషిచేసినచే గాని. గానము, కొప్పరికలు, గానము ఆడుమనుష్యులు, ఎడ్లను అందుకు తగిన పరికరములు సిద్ధముకావు. ఇప్పటన్నదో తన చెఱుకు నంతయును ఫ్యాక్టరికి తోలెదనన్న ధైర్యముతో రైతు గానపు ప్రయత్నము ఏమాత్రమును చేయక ఫ్యాక్టరికి తోలేసాని తన పంటయందున కొంత కొంత సాగించియున్నాడు. మిగిలియుండు పంట యిక కొంత కొంతయే. ఈ స్థితియందున గానము చేయుటకు గాని లేక దాని భద్రము ధరించుటకుగాని శక్తిగా పిలులేకయున్నది. నేటి పైకుస్థితి మనల చింతాజనకముగా నున్నది.

బెల్లపు ధర - చెరుకు ధర

గత వత్సరమున బెల్లపుధర 10 మణుగులకు 15 రూపాయలకు పైబడివుండినందునను, ప్రభుత్వమువారు చెఱుకుధర టన్ 1-8 12-0-0 వంతున నిర్ణయించియుండినందునను గూడాస్వాములు తమ భూముల సాగుపరులను ఎకరమునకు ఏ 60, 70 రూపాయలు వుండిన సత్తా మొత్తములను నూరు రూపాయలకు పైబడికేమీ సత్తాలను యిచ్చుటకు అంగీకరించి సాగుపరులను వ్రాసియిచ్చిరి. నేడు తక్కెడ తలక్రిందైనది. బెల్లపుధర 8, 9 రూపాయలకు తగ్గిపోయినది. చెఱుకుధరను ప్రభుత్వమువారు వారవారమునను 9-8-0 లకు మించియే ప్రకటించుటవలన, రైతు కొంత మేరకు చెడి తన కాయకష్టమునకు ఫలితము లేకపోయినను, భూస్వామికి చెల్లించవలసిన సత్తా మొత్తమునైనను పొందగలమా గజా యనెడి ధైర్యముపోంది ఫ్యాక్టరీకి తన పంటను తోలేసాగెను.

ఇప్పుడు ఫ్యాక్టరీవారు తమకు పైబడిన రైతులు లెద్దుచెఱుకు అక్కరలేదనుచున్నారు. ఇంతవరకు తాము తోలిన చెఱుకు పనికిరాకుండయినదు యిన్నవలసినదిగా ప్రార్థించగా తాము రాష్ట్రీయ ప్రభుత్వమువారి ఉత్తరువుపై భారతప్రభుత్వమువారికి అప్పీలు చేసి యున్నామనియును, ఆకారణమునలన యిప్పుడు పైకము యిచ్చుటకు వీలులేదని తెలియజేయుదు ఇసివరలో యిచ్చుచుండిన కొంతకొంత అడ్వాన్సులను సహకారము నిలిపియున్నారు. ఈ తూరి ఫ్యాక్టరి నవంబరు మాసమున ప్రారంభింపబడినది. సర్కారువారు నిర్ణయించెడి ధర మేరకు తమకు చెఱుకు ధర యివ్వబడునని రైతులు ఫ్యాక్టరికి పాలంధమునుండియును చెఱకును సప్లైయిచేసిరి. ప్రభుత్వమువారు చెఱుకుధరను జనవరి మాసమున ప్రకటించిరి. నవంబరు, డిశంబరు, మాసములయందున చెఱుకుధరను ప్రభుత్వమువారు ప్రకటించియుండలేదు కాన ఆకాలముయందున సప్లైయి అయిన చెఱుకునకు టన్ 1 కి 7-4-0 వంతునను, ధర ప్రకటించిన తరువాత సప్లైయి అయిన చెఱుకునకు అప్పీలుయందున ఏర్పడు నిర్ణయము చొప్పునను యివ్వబడునని కొందరనుకొనుచున్నారు. దీని యథార్థమేమిటో తెలియకయున్నది.

ఈపరిస్థితుల నన్నిటిని రాష్ట్రీయ ప్రభుత్వమువారికి తెలియజేసి కొనుచు రక్షణను ప్రార్థించుచు మొన్నటిదినము అనేక పెద్దిగ్రామములు యివ్వబడినవి. నేటివరకు ఫలితము కానరాలేదు. రైతులు పడుబాధలకు ఫలపుచున్నారు. ప్రభుత్వమువారు తమయందే దోర్యమును కటుగజేసికొని పరిస్థితులను చక్కబెట్టని యెడల బీద రైతుకుటుంబములు కూలిపోవుట నిక్కము.

మూబరంపురం లేఖ

భార్యను గురించి వ్యంగ్యంగ మాట్లాడినందులకుహత్య

నిందితునకు ద్వీపాంతరవాస శిక్ష

(స్వకీయవిలేఖరి)

బరంపురం, ఫిబ్రవరి 9:— ఖాందుమల్సు అను జాతికి చెందిన లాబాడిగ్రామవాసియైన టూబాఖోరా అనువాని భార్య పిచ్చిపిచ్చి చేష్టలు చేయుచుండెను. దానికి ఏవో జబ్బులు, భూతాలు ఆవహించాయని, భూతవైద్యుని పిలిపించి వచ్చి వాడు దానుచేయగలడని టూబాఖోరా స్నేహితులు చెప్పిరి. మర్ల ఖోఖరా అనేవాడు యీ విద్యలో ప్రవీణుడని తెలియగా వానిని కలుసుకొని, అతని సహాయము కోరెను. అతడు ఒక పర్యాయము మంత్రించి వెళ్లిపోయెను.

మరికొన్నాళ్లు పోయినపిమ్మట టూబాఖోరా తిరిగివచ్చి మర్ల ఖోఖరాను సమీపించి విశాదములు పడలేదని మరోదఫా వచ్చి మంత్రించవలసిందని, తాను రానిపక్షానికి భార్యను అన్నటికి తీసుకొనివచ్చి తనవిడను యిక్కడే వదిలేస్తానని చెప్పెను.

నా భార్యనే నేను పోషించుకోలేనప్పుడు ఏ భార్య కూడా నాకెందుకని తిరస్కారంగాను వ్యంగ్యంగాను జవాబిచ్చినట్లు గ్రహించుకొని సగ్గెరలోనున్న కత్తితీసి టూబాఖోరా పినిలెను. ఆ దెబ్బతో మాంత్రికుడు మరణించెను. 304 I. P. C. క్రింద నంపే ఉద్దేశము కాదని, ఆ దెబ్బ ఆతని మరణమునకు కారణమైనదని టూబాఖోరా వాదించెను. కాని పిమ్మట సెషన్సు కోర్టువారు 302 క్రింద హత్య యని తీర్పు చెపుతూ ద్వీపాంతరవాసశిక్ష విధించిరి. మిస్టరు ఎన్. యస్. అరుణాచలం డిప్యూటీ కమిషనరుగారు (ఖాందుమల్సు) విచారించి తీర్పు చెప్పిరి.

వైశ్యరాజ సోదరులు

గత దినము సాయంత్రము స్థానిక సిటీ హైస్కూలు భవనములో కీ॥ శే॥ శ్రీ గాదె రాఘవరావు, మరియు శ్రీయుతులు వైశ్యరాజు సోదరులయొక్క నూనెరంగుల ఛాయాచిత్రములు బహిరంగపరుపబడెను. పథకు రాయిబహదూర్ ఆర్. సి. మిత్ర (జిల్లా, సెషన్సుజడ్జి, గంజాం-పూరి)గారు అధ్యక్షతవహించిరి. గాదె రాఘవరావు, వైశ్యరాజు సోదరుల సుగుణములను ప్రశంసించుచు పలువురుపన్యసించిరి.

అల్పాహారవిందుతో, సమావేశముముగిసెను.

ఇంపీరియల్ బ్యాంకి

పుయ్యూరులో శాఖ ఏర్పరుపవలెనను కోరిక

పుయ్యూరు, ఫిబ్రవరి 10:— పుయ్యూరులో గొప్ప షుగరు మిల్లు, 2 సుమిల్లు గలవు. అనేకమంది వర్తకులు గలరు. సర్కారు ఆఫీసులు అనేకములు గలవు. భూములు లక్షా బ్యాంకు పరపతి సంఘము మొదలునవి వున్నను నిత్యము యిచ్చి పుచ్చుకొనుటకు తగిన బ్యాంకువుండిన బాగుండుననియు, ఇంపీరియల్ బ్యాంకు శాఖను స్థాపించ ప్రయత్నించవలె ననియు యిచ్చటవారు తలంచుచున్నారు. ఈవిషయమై కలపసర్తక ప్రముఖులు మైనేని వెంకటపరపయ్యగారి అధ్యక్షతను పుయ్యూరు రాధారి బంగాళాలో 15-2-41 సాయంత్రము సమావేశము జరుగనున్నది. (స్వ. వి.)

తత్తుపుపై భారతప్రభుత్వమువారికి అప్పీలు చేసి యున్నామనియును, ఆకారణమునలన యిప్పుడు పైకము యిచ్చుటకు వీలులేదని తెలియజేయుదు ఇసివరలో యిచ్చుచుండిన కొంతకొంత అడ్వాన్సులను సహకారము నిలిపియున్నారు. ఈ తూరి ఫ్యాక్టరి నవంబరు మాసమున ప్రారంభింపబడినది. సర్కారువారు నిర్ణయించెడి ధర మేరకు తమకు చెఱుకు ధర యివ్వబడునని రైతులు ఫ్యాక్టరికి పాలంధమునుండియును చెఱకును సప్లైయిచేసిరి. ప్రభుత్వమువారు చెఱుకుధరను జనవరి మాసమున ప్రకటించిరి. నవంబరు, డిశంబరు, మాసములయందున చెఱుకుధరను ప్రభుత్వమువారు ప్రకటించియుండలేదు కాన ఆకాలముయందున సప్లైయి అయిన చెఱుకునకు టన్ 1 కి 7-4-0 వంతునను, ధర ప్రకటించిన తరువాత సప్లైయి అయిన చెఱుకునకు అప్పీలుయందున ఏర్పడు నిర్ణయము చొప్పునను యివ్వబడునని కొందరనుకొనుచున్నారు. దీని యథార్థమేమిటో తెలియకయున్నది.

ఈపరిస్థితుల నన్నిటిని రాష్ట్రీయ ప్రభుత్వమువారికి తెలియజేసి కొనుచు రక్షణను ప్రార్థించుచు మొన్నటిదినము అనేక పెద్దిగ్రామములు యివ్వబడినవి. నేటివరకు ఫలితము కానరాలేదు. రైతులు పడుబాధలకు ఫలపుచున్నారు. ప్రభుత్వమువారు తమయందే దోర్యమును కటుగజేసికొని పరిస్థితులను చక్కబెట్టని యెడల బీద రైతుకుటుంబములు కూలిపోవుట నిక్కము.

నిర్మాణ కార్యక్రమం

రాజమహేంద్రవర సంఘ నిర్మాణం

సభలో సుమారు 600 రూ. విరాళములు ప్రోగుచేయుట

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 9:— ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు నిర్మాణ కార్యక్రమశాఖ గౌరవ డైరక్టరుగారను శ్రీ తంగిరాల రాఘవరావుగారు 7, 8 తేదీలలో రాజమహేంద్ర వరములో నుండిరి. నిన్న సాయంకాలము 4 గంటలకు డా॥ పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగారింటివద్ద రాజమహేంద్రవర పట్టణ నిర్మాణ కార్యక్రమ సేవకుల సమావేశము జరిగెను. ఈ సభకు డాక్టరు పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగా రధ్యక్షత వహించిరి. ఈ పట్టణములో ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసుసంఘమువారి యాజమాన్యమున వక నిర్మాణకార్యక్రమసంఘము నొకదానిని ఏర్పాటుచేయుటకు తీర్మానించిరి. ఈ సంఘమునకు ఆర్గనైజింగు శెక్రటరీగా శ్రీయుత ఉండవల్లి శంకరకోటీశ్వరరావుగారిని, శ్రీలపక్షమున పనిచేయుటకు శ్రీమతి కాపిఠట్ల వెంకట రమణమ్మగారిని (డాక్టరు కె. యల్. నరసింహారావుగారి భార్య) సహాయ కార్యదర్శిగా ఎన్నుకొనిరి. రాజమహేంద్రవర పట్టణములో ఆరు నూలు వడుకు కేంద్రాలను పెట్టుటకున్న ఈ ఆరు కేంద్రములకు కావలసిన ధనమును సుమారు 1500 రూపాయలను యీ పట్టణములో వసూలు చేయుటకును వక ఆర్థిక ఉపసంఘమును యేర్పాటుచేసిరి. ఈ సంఘములో చైర్మన్ డెలిగేటు శ్రీ పలుమూరి పోతరాజు, దేవత శ్రీరామమూర్తి ఎం. ఎల్. సి. వాడిపేమాజుల వెంకటేశ్వర్లు, జి. వరదారావు, దూడా వీరాస్వామిరెడ్డి, డాక్టరు యమ్. వి. రామారావు, డాక్టరు పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తి మద్దూరి రవరామకృష్ణయ్య ఇన్నీసుపేట నిర్మాణ కార్యక్రమ సంఘ ప్రతినిధిగార్లును, శియుత అరవ ఆదినారాయణమూర్తిగారును సభ్యులు. ఆర్గనైజింగు కార్యదర్శియగు శ్రీ ఉండవల్లి శంకర కోటేశ్వరరావుగారిని యీ సంఘమునకు కోశాధిపతిగాను, సమావేశకర్తగాను ఏర్పరిచిరి. కావలసిన ధనమును వసూలుచేసి, కేంద్రాలను ప్రారంభించుటకు తగిన పరికరాలతో సహాయీ సంఘమువారు రి 28-2-41 ఆదివారము సాయంకాలము 4 గంటలకు శ్రీ డాక్టరు పాలకోడేటి సుబ్రహ్మణ్యమూర్తిగారింటివద్ద తిరిగి సమావేశ మగుటకు తీర్మానించిరి.

విరాళములు

సభలో శ్రీ ఉండవల్లి శంకర కోటేశ్వరరావుగారు 150 రూపాయలును, శ్రీ పలుమూరి పోతరాజుగారు 100 రూపాయలును, శ్రీ జి. వరదారావుగారు 100 రూపాయలును, శ్రీ వాడిపేమాజుల వెంకటేశ్వర్లుగారు 100 రూపాయలును, ఇన్నీసుపేట నర్కా- సంఘమువారు 50 రూపాయలును, డాక్టరు శివరాజు వెంకట రామారావుగారు 15 చరఖాలును, 15 రూపాయలు ఏకులు కొనుటకును యిచ్చెదమని వాగ్దానముచేసిరి.

సభా ప్రారంభమున నిర్మాణ కార్యక్రమమును గురించి శ్రీ తంగిరాల రాఘవరావు వకగంట ఉపన్యసించిరి.

వ. గో. జిల్లా కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమసంఘం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 9:— పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు అధ్యక్షుడు తటవర్తి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను నేడిచటి విశ్రాంతిభవనంలో నిర్మాణ కార్యక్రమాభివృద్ధిమార్గ సమావేశం జరిగినది.

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు నిర్మాణకార్యక్రమసంఘ గౌరవ దర్శకుడు తంగిరాల వేంకటరాఘవరావుగారు వి॥ గో॥ జిల్లా సారి జనసేవాసంఘ కార్యదర్శి తాడిమేటి కుటుంబశాస్త్రిగారు ఆలమూరి రాజగోపాలరావుగారుమాట్లాడిరి.

సిమ్మిట పశ్చిమగోదావరిజిల్లాబోర్డు అధ్యక్షుడు తటవర్తి కృష్ణమూర్తిగారు భీమవరం, పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమసంఘానికి (ఎక్స్ అఫిషియో అధ్యక్షులు) కోశాధికారిగను పశ్చిమగోదావరిజిల్లా ఇరిగేషను అడ్వయిజరీబోర్డు అధ్యక్షుడు కలిదిండి గంగరాజుగారు, కేశవరం (తాడేపల్లిగూడెంతాలూకా) పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమసంఘానికి ఆర్గనైజింగు కార్యదర్శిగను యెన్నుకోబడిరి.

తాలూకాకొకరు చొప్పున ఈ క్రిందివారు తాలూకా ఆర్గనైజింగు కార్యదర్శులు వీరే ఆయా తాలూకాలలోసంఘాల నేర్పర్చి ఆర్థిక ఉపసంఘాల నేర్పర్తురు. నర్సాపురంతాలూకాకు జిల్లా సంఘమువారు ఆర్గనైజింగు కార్యదర్శి నేర్పర్తురు.

కోరిన సంగీతాన్ని ★ కోరినప్పు డంతా వినండి

"HIS MASTER'S VOICE"

"హిజ్ మాస్టర్స్ వాయిస్"

★ క్రొత్త రికార్డు

మాస్టర్ విఠల్ (శ్రీధర్)

N. 18597 { రాధా నిదుర మేలుకొనవే / జీవా నీలో కనలేవా

"మహాత్మా గాంధీ" టాకీ గీతాలను మీరు విన్నారా?

శ్రీమతి రాజరత్నం N. 18566 వరగాంధీ

రాజరత్నం & నాగయ్య N. 18596 { ఎందుచూడ నీవే / సంజేమారెరం

సహజంగా ప్రతిఫలించేటందుకు మీ రికార్డులను హెచ్. ఎం. వి. గ్రామఫోనులోనే పాడించి వినండి.

ఈ పోర్టబిల్ మాడల్ నెం. 94 (బ్రౌన్) వెల రూ. 90/- మాత్రమే.



"హెచ్. ఎం. వి." వ్యాపారు లందరియొద్ద దొరుకును.

హిజ్ మాస్టర్స్ వాయిస్

సంతోషపడ తల్లి. యింకొక డు

ఈమె శిశువు పొడిదగ్గు త్వరలో పోయినది.

అనేకమైన వ్యాధులకు మూలకారణమైన పొడిదగ్గు బాధనుండి, మీ పిల్లలను రక్షించుడు. ఛేంబర్లేన్సు దగ్గు నివారిణిని యిచ్చిన దగ్గు తగ్గిపోవును. ఛేంబర్లేన్సు బుడ్డిని వాడిన తక్షణమే, శ్వాసకోశము హాయపడి, ఊపిరి దారాళముగా ఆడును. కఫము తెగి పోవును.

యీ తక్షణమే ఛేంబర్లేన్సు బుడ్డిని వాడుడు.

Z37

ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి

1. ఏలూరుతాలూకా:— మాగంటి సీతారామదాసుగారు, జిల్లాబోర్డు సభ్యుడు, ఏలూరు 2. చింతలపూడితాలూకా:- మల్లారెడ్డిశేషయ్యగారు, జిల్లాబోర్డు సభ్యుడు, ఏలూరు 3. కొవ్వూరుతాలూకా:- తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు, నిడదవోలు 4. తాడేపల్లిగూడెంతాలూకా:- తల్లాప్రగడ నరసింహశర్మగారు ఉంగుటూరు 5. తణుకుతాలూకా:-బడేటి వేంకటస్వామినాయుడుగారు తాలూకా కాంగ్రెసుసంఘాధ్యక్షుడు. గుమ్మంపాడు; 6. భీమవరంతాలూకా;- డా॥ పాలకోడేటి సత్యనారాయణశర్మగారు. (స్వ.వి.)

శరీరమును బలపరచుటకు

రే మాల్టు

శ్రేష్ఠమైన విటమిన్ ఆహారము

ఎ. బి. సి. & డి. విటమిన్‌లు

దీనిలో చాలా యున్నవి.



మనము నిత్యము భుజించు ఆహారములలో అనేకపరిస్థితులవల్ల విటమినులు చాలా తక్కువగా నుండును. అందుచేత యీ కొరతను పోగొట్టుటకు ఎక్కువ విటమిన్‌ను వుండు పదార్థములను సేవింపుడు.

C. P. W.

RAYMALT

పదరుప్రయోజనమునకు ఆదర్శప్రాయమైనది. మరియు పొందు, నీరసమునకు అవశ్యకము.

BENGAL CHEMICAL

CALCUTTA :: BOMBAY.

మద్రాసు యేజంట్లు:—

యన్. దేశాయ

ఆంధ్రమహాసభ

స్థాయిసంఘ సమావేశం

కార్యవర్గ మందు ఖాళీలు భర్తీ చేయబడుట

ఆంధ్ర జిల్లాలను నైజామున కివ్వనలెనని ప్రచారము ఖండింపబడుట

బెజవాడ సభ తీర్మానములు

బెజవాడ, ఫిబ్రవరి 10:—

ఆంధ్రమహాసభ అర్గనైజింగ కార్యదర్శి ప్రమల్లెల శ్రీరామమూర్తిగారి పిట్లు వ్రాయుచున్నారు.—

నిన్న మధ్యాహ్నం దినయజ్ఞాన సమాజభవనమున ఆంధ్రమహాసభా స్థాయిసంఘసభ్యుల సమావేశము జరిగినది. సభకు ప్రముఖులు నడింపల్లి వేంకటలక్ష్మీనరసింహారావు, తెల్లాకుల జాలయ్య, గండవరపు హనుమాన్‌రెడ్డి, అయ్యంకి వేంకటరమణయ్య, నంద్రంగి కేశవరావు, మల్లెల శ్రీరామమూర్తి, పేరుమళ్ల రామచంద్రరావు, కుమ్మిడిదల వేంకటసుబ్బారావు, ఈడ్పుగంటి వేంకటరత్నమంబగారు మున్నగువారు వచ్చిరి. సభకు శ్రీ నడింపల్లి వేంకట లక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి. దిగువ తీర్మానములంగీకరింపబడినవి.

సానుభూతి ప్రకటన

శ్రీ న్యాపతి సుబ్బారావు, వరసూరి వెంకటజోగయ్య, పుల్లెల శ్యామసుందరరావు, కొమ్మూరెడ్డి సత్యనారాయణమూర్తి, రా॥ సా॥ గిడుగు రామమూర్తిపంతులు, పిల్లలమర్రి అంజనేయులు, నడింపల్లి సుబ్బరాజు, పానుగంటి లక్ష్మీనరసింహారావు, పానుమంతరావుల జోగయ్యశర్మగార్ల మరణములకు సభవారు సంతాపించుచు తీర్మానములు గావింపబడెను.

తాత్కాలిక అధ్యక్షుని ఎన్నిక

ఆంధ్రమహాసభాధ్యక్షులు అగు శ్రీమాన్ ఆనంతశయనంఅయ్యంగారు సత్యాగ్రహ సమరమున జైలులో నున్నందున ఆధ్యక్ష స్థానపనులు జరుగుటకు ఉపాధ్యాక్షులగు శ్రీ చల్లపల్లి రాజావారిని తాత్కాలికాధ్యక్షులుగ ఎన్నుకోవడమైనది.

ఆంధ్రమహాసభ ఉపాధ్యాక్షులగు శ్రీ కె. కోటిరెడ్డిగారు జైలులో నున్నందున వారి స్థానే వారి తమ్ముని శ్రీమతి కె. రామసుబ్బమ్మగారినిన్ని, శ్రీ చల్లపల్లి రాజావారి ఉపాధ్యక్షస్థానమున శ్రీ తెల్లాకుల జాలయ్యశెట్టిగారినిన్ని తాత్కాలికముగ ఉపాధ్యక్షులుగ ఎన్నుకోవడమైనది.

జైలులో ఉన్న ప్రధాన కార్యదర్శి కె. పట్టాభారామారావుగారి స్థానే తాత్కాలికముగ శ్రీ కుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారిని ప్రధాన కార్యదర్శిగను, కార్యవర్గ సభ్యులైనలోనున్న దండు నారాయణరాజు, పసుమర్తి వీరభద్రస్వామి, పల్లపూడి పల్లంరాజుగార్ల స్థానే శ్రీయుత గండవరపు హనుమాన్‌రెడ్డి, కొప్పరపు సుబ్బయ్యశెట్టి, అయ్యంకి వేంకటరమణయ్యగార్లను, తాత్కాలిక కార్యవర్గ సభ్యులుగను, శ్రీయుత మల్లెల శ్రీరామమూర్తిగారిని ఆర్గనైజింగ సెక్రటరీగను ఎన్నుకోవడమైనది.

ఉపాధ్యక్షపదవికి రాజీనామా నిచ్చిన శ్రీ నాని వేంకటాచలంశెట్టిగారిని, సంయుక్త కార్యదర్శి పదవికి రాజీనామా యిచ్చిన తుంబాటి భగవంతరావుగారిని వారల రాజీనామాలను ఉపసంహరించుకోవలయు నని కోరుచూ తీర్మానించడమైనది.

ఏప్రిలులో సభ జరుగుటకు నిర్ణయం

గుంటూరు సభా తీర్మానము ప్రకారం 22-వ ఆంధ్రమహాసభను 15-4-41 లోగా జరుపుటకు నిశ్చయించుచూ ఈ జిల్లవారిని ఉపసంఘముగ నియమించడమైనది:—

శ్రీయుతులు కొప్పరపు సుబ్బయ్యశెట్టిగారు, అయ్యంకి వేంకటరమణయ్యగారు, గండవరపు హనుమాన్‌రెడ్డి (కన్వీనరు)గారు, గు. వెంకటసుబ్బారావుగారు, తెల్లాకుల జాలయ్యగారు, మల్లెల శ్రీరామమూర్తిగారు, శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు.

జనాభాలెక్కలు

ఇప్పుడు తీసుకొనబోవు జనాభాలెక్కల సందర్భమున అన్నిప్రాంతములందును (ముఖ్యముగా ద్విభాషా ప్రాంతములందును, దక్షిణాదిని తెలంగాణమునందును) గల ఆంధ్రులెల్లరు తాము ఆంధ్రులమని యు, మమ భాష తెలుగు భాష గాను, నమోదు చేయించుకోవలయునని యీ సభవారు హెచ్చరించుచున్నారు. ఎ. ఇందువై చేయవలసిన ప్రచారమునకు సలయు కరపత్రములు ప్రకటించుట మొదలను పనులను కార్యవర్గమువారి ఆధీనాన నిచ్చుచున్నారు.

శ్రీ సుబ్బన్న శ్రీరాము నృసింహంగారిని అఖిలభారతీయ ఆంధ్రమహాసభా స్థాయిసంఘ సభ్యులుగా ఎన్నుకోవడమైనది.

బంగారపు పీరును కుదువపెట్టుట

హైదరాబాదు ప్రాంతమున చిత్రసంఘటనము

హైదరాబాదు, ఫిబ్రవరి 8:—

ఇచ్చటికి సమీపమునవుండు కొంగరగ్రామమందలి పీర్ల దేవాలయములందు ఒక ప్రసిద్ధ బంగారు పీర్ల దేవుడు కానరాకపోవుటచే ఆ దేవాలయపు పూజారి నిలదీసినారంచు, తాను దానిని యిచ్చట ఒకచోట పుదువ కుదువవుంచినానని తెలుపగా దానిని విడిపించుకొని పోయి ప్రతిష్ఠించుటకుగాను ప్రయత్నసడికి. కాని సదరి మరాఠీ సదరీపూజారి, నిజమాయము నందునానే సదరీపూజారి, నిజపించుకొని పోయి యున్నాడని తెలియచున్నది. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో కోతులబాధ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 9:—

ఇచట చాలాకాలము నుండి కొంచెముచ్చలు నివసిస్తూన్నాయి. కొన్ని నెలల నుండి పండుకోతుల బాధ హెచ్చుగా ఉన్నది. పసిపాప్లు, స్త్రీలు బెదరిస్తున్నారు. అనుదినం కోతిపీకినది అనే వార్తలు చేరుచున్నాయి. పంచాయతీబోర్డువారు చాలకాలము క్రిందటే కోతులను పట్టించి మరోచోటికి పంపివేయుటకు రు. 100 లు ఖర్చు చేయ తీర్మానించిరి. గ్రామమునకు బుగారి పసిబాలుడిని ఒకకోతి పీకినదని నేటివార్త. పండుకోతుల్లో పెద్దది. మింగ దొరకుటన్నది ఈ కోతిబాధ నాలుగు మంది కనుధవమే. పంచాయతీబోర్డువారు పట్టించుకున్న వీటిని తుపాకితో కాల్చుటకు కొందరు ఆలోచించుచున్నారు. (స్వ. వి.)

ఉపాధ్యాయపండితసదస్సు

కాకినాడ, ఫిబ్రవరి 9:—

ది 9 ఫిబ్రవరి 1941 ఆదివారం మధ్యాహ్నం యీ ఉపసంఘసభ్యుల సమావేశము జరిగినది. అంబేద్కరిదినా రీ సంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గముగా నెన్నుకొనబడిరి.

1. శ్రీ వెల్కెత్తల రాజగోపాలరాజుగారు అధ్యక్షుడు (అమలాపురం) 2. శ్రీ దులపల్లి లక్ష్మీనారాయణశాస్త్రిగారు కార్యదర్శి. (కాకినాడ) 3. శ్రీ కుప్పూరి సూర్యనారాయణమూర్తిగారు సహాయకార్యదర్శి, (కాకినాడ) 4. శ్రీ భట్లపూడి రామమూర్తిశాస్త్రిగారు కార్యనిర్వాహకసభ్యులు, (పెద్దాపురం) 5. శ్రీ లింగాల సూర్యనారాయణశాస్త్రిగార్లు (దొడ్డంపేట) 6. శ్రీ వేగుల వెంకట్రావుగారు (పుల్లేటికుర్రు) 7. శ్రీ కుప్పూరి సూర్యనారాయణ శాస్త్రులవారు (కాకినాడ).

కొప్పూరు

ఫిబ్రవరి 10:— నిన్నటిదినమున కొప్పూరుబోర్డు హైస్కూలుయొక్క సారస్వతి సంఘ వార్షికోత్సవము బోర్డు పాఠశాలలో శ్రీ రా॥ ఎమ్. కరమచంద్‌షేన్ ఎమ్. ఎ. పి. హెచ్. డి. (రాజమహేంద్రవర గవర్నమెంటు ఆర్ట్సు కళాశాల ప్రొఫెసరు) గారి అధ్యక్షత క్రింద వైభవముగా జరుపబడెను.

సుప్రసిద్ధ వైద్య నిపుణులగు శ్రీ వి. జెళ్ల శ్రీరాములుపంతులుగారు సుమారు 2 మాసములనుండి యీ ప్రాంతములలో సంచారము చేయుచున్నారు. కొప్పూరు తాలూకాలో చాల గ్రామములయందు పశువులకు కంటు అను నొక వ్యాధి తగిలి చాల నష్టము గల్గుచున్నది. ఈ సందర్భమున శ్రీ పంతులుగారు గ్రామస్థులకు సలహాలు నిచ్చుచున్నారు. (స్వ. వి.)

సర్కారులు రాయలు సీమలను నైజాము కిచ్చుట

ఈ యుద్ధానంతరం సర్కారు రాయలసీమ ఆంధ్రజిల్లాలు నైజాం సంస్థానములో కలుపవలెనను ఇదివరకు ముస్లింలను వారు గావించుచున్న ప్రచారమును యీ సభవారు తీవ్రముగా ఖండించుచు ఇందుకు గాను బ్రిటిషు ప్రభుత్వమువారు తమనిరాకరణము విచ్ఛిన్నముగా చెప్పవలెననియు ఆట్టి ఆందోళనను సర్వసభల ప్రతిఘటించుటకు ఆంధ్రమహాజనులు సంసిద్ధులుగా నుండవలెననియు ఈ సభవారు హెచ్చరించుచున్నారు.

కార్యస్థానము మార్పు

ఆంధ్రమహాసభ కార్యస్థానము బెజవాడలో (తాత్కాలికముగా) నుండుటకు తీర్మానించడమైనది.

సభకు రాజాలక సభ జయప్రదముగా జరుగవలెనని శ్రీ నాన్నారు పట్టాభి సీతారామయ్య, గంగిశెట్టి సత్యనారాయణమూర్తి రాజాపెట్ట సుబ్బారాయుడుగార్లు సందేశములు పంపిరి.

గ్రామోద్యోగుల చట్టసవరణ కాక్షేపణ

బందరు తాలూకా గ్రామోద్యోగుల సంఘసభ

శ్రీ జే. సూర్యనారాయణరావుగారి ప్రసంగం

(స్వకీయవిలేఖరి)

బందరు, ఫిబ్రవరి 9:—

బందరు తాలూకా గ్రామోద్యోగీయుల అవసర మహాసభ బందరులో శ్రీ రామాహైస్కూలులో, జయప్రదముగా జరిగినది. తాలూకా నివిధ ప్రాంతముల నుండి గ్రామోద్యోగీయులు విరివిగా విచ్చేసిరి. ఉదయం 9 గంటలకు ప్రవిశయనిర్ణయసభ సమావేశమై మహాసభలో పెట్టబోవు తీర్మానములను చర్చించి ఆమోదించిరి. మహాసభకు ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగీయ సంఘ ప్రధాన కార్యదర్శిగారు అయిన శ్రీ జేవళ్లరాజు సూర్యనారాయణరావు పంతులుగారు, మొదలగు ప్రముఖులు విచ్చేసిరి. సాయంత్రం 5 గంటలకు మహాసభ సమావేశమయ్యెను. మహాసభకు భట్ట కుమారస్వామిగారు అధ్యక్షత వహించిరి. జేవళ్లరాజు సూర్యనారాయణరావుగారు మహాసభను ప్రారంభించుమనగా, యిట్లు వుపన్యసించిరి.

ప్రారంభోపన్యాసము

గ్రామ నిర్మాణకాలమున గ్రామ ప్రజలలో నుండి గ్రామోద్యోగీయులు ఏర్పడిరి. అనాదినుండి గ్రామోద్యోగీయులు ప్రభుత్వమునకు ప్రజలకు సేవచేయుచూ వున్నత స్థానము నలంకరించిరి. చంద్రగుప్తుడు, అశోకుడు హర్షవర్ధనుడు మొదలయిన హిందూ రాజులకాలము నాటి సేమి, జెబరు, అగ్బరు, జహాంగీరు, షాజహాన్ మొదలగు సుల్తానులపరిపాలనలో నేమి గ్రామోద్యోగీయులు సర్వస్వాతంత్ర్యములతో మిరాశీ యీ నామములు కలిగివుండి గొప్పపలుకుబడికలిగి పేరుప్రఖ్యాతులుసంపాదించియున్నారు. బుక్కరాయలు, కృష్ణదేవరాయలు, గణపతిచక్రవర్తి, పురుషోత్తమగజపతి మొదలయినవారు ఆంధ్ర సామ్రాజ్యమును ఏకచ్ఛత్రాధిపత్యముగా పరిపాలించే రోజులలో గ్రామోద్యోగీయులకు యిచ్చిన దానశాసనములు, గ్రామోద్యోగీయులయొక్క ఔన్నత్యమును వేనోళ్ల చాటుచున్నది. రామరాజు మనవేశమును ఆంధ్రులు స్వాధీనపరచుకొని పరిపాలనా విధానమును శాసించునప్పుడు ప్రభుత్వమూ చట్టబద్ధులను గావింపని గ్రామోద్యోగులను మొట్టమొదట 1802 వ సంవత్సరములో పర్మనెంట్ సెటిల్‌మెంటుకాలమున జమీందారులతో శేషకన్ నిర్ధారణ చేసుకొనవచ్చు 29 వ రెగ్యులేషనుద్వారా గ్రామోద్యోగీయులను చట్టబద్ధుల గావించిరి.

మిరాసీలకు పన్ను విధించుట

మిమ్మట 1831 సంవత్సరము 6 వ రెగ్యులేషనుద్వారాయున్నూ 1875 ఆ ప్రాంతములలో రిసిజన్ అమలుజరిపి అనాది సిద్ధమైన మిరాసీ యీనామములకు పన్నుకట్టి జీతములు ఏర్పాటుచేసి 1894-2, 1895-3, చట్టములను న్యాయపరిచేసి, అమలుజరుపుటతో గ్రామోద్యోగుల వంశపరంపరా హక్కుపత్రం కొన్ని నియమములు ఏర్పడి గ్రామోద్యోగుల ప్రస్తుత పరాధీనస్థితికి కారణమయ్యెను. నేడు యీ అమలులోవున్న చట్టములకు ప్రభుత్వమువారు సవరణచట్టము నొకదానిని ప్రవేశపెట్టి ఫిబ్రవరి నెలాఖరులోగా ఆక్షేపణలు తెలుపుకొనుటకు గడువుయిచ్చియుండిరి. యీ చట్టములయొక్క ఫలితము గ్రామోద్యోగులయొక్క వంశ పారంపర్యపు హక్కు నశింపచేయునని ఎంచవచ్చును.

సాల్వెంటు-రిమూవు

యీ చట్టములో "సాల్వెంటు" "రిమూవ్" "నీ అప్పాయింటుమెంటు" అనునవి ఆరూఢశబ్దములలో యిమిడ్చిరి. ఒక గ్రామోద్యోగి "సాల్వెంటు" కాకపోతే, రిమూవ్ చేసి "నీ అప్పాయింటుమెంటు" యిచ్చుటకు కిర్యాటి కలెక్టరుగారికి సర్వాధికారములు యీ బిల్లు కలుగచేయుచున్నది. యీ "సాల్వెంటు" అనేపదమునకు ఏమి అర్థమును ప్రభుత్వమువారు పుద్దేశించినారో తెలుపలేదు. రినిన్యూ డిపార్టుమెంటులో ఒక గ్రామోద్యోగమునకే యీ సాల్వెంటు అర్థము ఏర్పడుటవలన తరతరాలనుండి వచ్చే గ్రామోద్యోగీయుల హక్కు అంతరించిపోయినది. యీ బిల్లును చట్టముచేయకుండా వుపసంహరింపవలయునని రాష్ట్రసంఘము తరఫునుండి రాయబారపత్రము వారు ప్రభుత్వమువారి పట్టణ మెమోరాండమును సమర్పించిరి. ముందు జరుగవలసిన కార్యవిధానమునకు మీరు చూచవన్నారంది సంఘములో సభ్యులుగా చేరి సంఘమునకు విరాళములిచ్చి సంఘాభివృద్ధికి పాటుపడుచు యీబిల్లును తీవ్రముగా ప్రతిఘటించి, ప్రభుత్వమువారు బిల్లును వుపసంహరించుకొనునట్లు తగినకృషి చేయుదురని ప్రార్థించుచున్నాను.

అధ్యక్షు లుపన్యసించినపిదప విన్నకోట సత్యనారాయణరావుగారు రాష్ట్రసంఘము తరఫున నిచ్చిన సందేశము చదివి వినిపించిరి. ఆ సందేశము నందు గ్రామోద్యోగులు ఆర్థికపరిస్థితిని మరచి సమాజసేవ చేయుచున్నారనియు, వారి సేవ మరువరాదనియు, వారి సేవ మరువరాదనియు, వారి సేవ మరువరాద

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ మాఘ బ॥ ద్వితీయ 1941 సం॥ ఫిబ్రవరి 13 గురువారం
సూ॥ ద్వి తె 3-28 ఉ॥ తె 4-54 వర్జ్యం ప 1-39 మొ 3-11 వ.
బ॥ తృతీయ ఫిబ్రవరి 14 శుక్రవారం
సూ॥ తృ తె 1-23 ఉ॥ తె 3-30 వర్జ్యం ప 11-40 మొ 1-10 వ.

ఆంధ్రపత్రిక
1941 సం॥ ఫిబ్రవరి 12-వ తేది
బుధవారము

భారత - సింహళ వివాదములు

భారత - సింహళదేశ అన్యోన్య సంబంధముల గురించి గత నవంబరు మాసమున జరిగిన సంప్రదింపులు విఫలములైనందులకు గల కారణములను వివరించును ఉభయప్రభుత్వములును తమ తమ నివేదికలను ప్రకటించినవి. ఈ యుభయదేశములకును చిరకాలముగ గల అన్యోన్యతను నేడు భంగపరచుచున్న వివాదసమస్యలా నివేదికము లందు వివరముగ దెలుపబడెను.

సింహళ మంత్రివర్గ మిపుడాదేశమున గల భారతీయుల సంఖ్యను తగ్గించుటకు కారణము, ప్రస్తుత మా దేశముననున్న సింహళీయులకును, భారతీయులకును తగిన వృత్తులు లేకపోవుటగాదు. ముందుముందు జనాభాయెక్కువగునో, సింహళజాతీయులకు తగినంత వసతి యుండదని వారి వాదము. అందుచే వారు, భారతీయుల కిపుడు ఆర్థికమగు ఒత్తిడులను కల్పించియు, వృత్తులను హరణత్వాధికారములను తొలగించియు, ఇతరవిధములుగ నిర్బంధించియు దేశమునుండి పంపివేయుటకు ప్రయత్నించుచున్నారు.

తమ దేశమునందలి జనాభాను గురించి తమ కుచితమని దోచు విధానము నవలంబించుటకు సింహళ ప్రభుత్వమునకు గల అధికారమును, భారతప్రభుత్వమువారు కాదనుట లేదు. ఇకమీద భారత దేశమునుండి వలసరాకుండ జేసికొనుటకు సింహళ ప్రభుత్వమువారు తమ కుచితమని దోచు చర్యల నవలంబింపవచ్చును. ఇదివరకచట నున్నవారు గూడ తమంత దాముగ నీదేశమునకు తిరిగి వచ్చుచో, దానికి భారతప్రభుత్వమువా రాక్షేపించుటలేదు. కాని ఇదివరకే సింహళము నందుండి, అచట స్థిరనివాసులై యుండగోరు వారికి మాత్రము సింహళీయులతో సరిసమానమగు పౌరస్వత్వము లుండవలెననియు, వారి యెడల నెట్టి విచక్షణయుగన్పరుపరాదనియు మాత్రమే భారత ప్రభుత్వమువారు గోరిరి. సింహళ ప్రభుత్వప్రతినిధులిందుకు అంగీకరింపకపోవుటచేసంప్రదింపుల విరమించుకొనవలసివచ్చెను. ఉభయపక్షముల నిచేడకలను జూచినపిదప, భారత ప్రతినిధులు న్యాయమైనదిగాదనియెనదును ఆక్షేపింపజాలరు.

ప్రాచీనకాలము నుండి ఇంతవరకునుగూడ, ఈయుభయదేశీయులును యేవిధమగు విచక్షణయు లేకుండ ఒక దేశమునం దుంకొకరు నివసించుచు, సమస్తపౌరసత్వములననుభవించుచుండిరి. ప్రస్తుతము అమలులోనున్న సింహళ రాజ్యాంగము నందుగూడ ఆ విషయము గుర్తింపబడెను. సింహళమున 5 వత్సరముల కాలము నివాసముగ నున్నట్టియు, ఆ దేశమున స్థిరనివాసులగుదుమని ప్రకటించినట్టియు భారతీయులు కందరకును, శాసనసభకు ప్రతినిధుల నెన్నుకొను అధికారము సూచరాజ్యాంగ చట్టమునం దొసగబడెను. ఇంతకాలముగ భారతీయులనుభవించుచున్న పౌరస్వత్వములను సింహళవాసులకు లిపుడు తొలగింప ప్రయత్నించుట ఉభయజాతులకును అన్యోన్యభావమును కాపాడుట కేమాత్రమును తోడ్పడజాలదు.

ఈ సమస్యను ఉభయప్రభుత్వప్రతినిధులును తమంతబాముగ పరిష్కరించుకొనగల్గియున్నచో నెంతయు గౌరవప్రదముగ నుండెడిది. భారతీయులనాదేశమునుండి వెడలగొట్టుపట్టుదలను సింహళమంత్రివర్గము ఏమాత్రం నడలకుండుటచే నది యసాధ్యమయ్యెను. అట్టి సందర్భములో భారతప్రభుత్వమువారి వాదము ధర్మసమ్మతమైనదగుటచే బ్రిటిషుప్రభుత్వమువారు జోక్యము గల్గించుకొని సింహళమున భారతీయుల ప్రతిపత్తినిగాని, పౌరస్వత్వములగాని, భారత ప్రభుత్వమువారి అనుమతిని పొందకుండ మార్పు చేయరాదని సింహళ గవర్నరును కోరవలసివచ్చెను. అతడు గూడ అందుకంగీకరించెను, ఈ విషయమున సింహళ గవర్నరు చర్యను శాసనసభవారు నిరసించియుండుటవలన నెట్టిప్రయోజనమును గలుగజాలదు. నాల్గు వత్సరములుగా నీ వివాదముసాగుచున్నను, న్యాయమగు పరిష్కారమార్గముల వేనిని అంగీకరింపక సింహళ మంత్రివర్గమువా రవలంబించుచున్న పిడివాదమునవలన నిష్పాక్షికులగు వారి సానుభూతినిగోల్పోయిరి. అందుచేసింహళశాసనసభ వారి నిరసన తీర్మానమున కెట్టి విలువయు నుండజాలదు. ఇకనైనను, సింహళ మంత్రివర్గమువారు తమనైఖరిని మార్చుకొని, న్యాయమగు పరిష్కారము నంగీకరించుటకు సంసిద్ధతను గన్పరచెదరని ఆశింపవలసియున్నది.

మొహరం అల్లరులు

ఆ నేతు హిమాచలము మొహరంపండుగను మహమ్మదీయులెందుకు జరుపుచున్నారో దాని మతచారిత్రక ప్రాముఖ్యము నొక్కసారి పరిశీలించి గ్రహించినయెడల యీ పండుగల సందర్భమున జరుగుచున్న అల్లరులును, హిందూ మహమ్మదీయ కలహములును కేవలము అనాలోచితములును, మతాచార ధర్మవిరుద్ధములును, మతావేశక్రోధ పూరితములును అని తెలియగలదు. మహమ్మదు ప్రవక్త చనిపోయిన కొలది సంవత్సరములకే ఆయన బోధించిన ధర్మములన్నియును నశించిపోవుచుండగా ఇస్లాం మతమునకే భంగము గలుగుచుండగా హుసేను మహామహుడు ఆ ధర్మములను పునఃప్రతిష్ఠింపజేసెను. ఆయన కుటుంబమును, మిత్రులు గొందరును అనుయాయులుగ నుండి ఆయన విజయమునకు దోడ్పడిరి. కర్బలాలో ఆయనను యాజీదు ఘోరహత్య గావించినను హుసేను ధర్మవిజయమును గాంచెననియే విజ్ఞులు చెప్పెదరు. యాజీదును ఖాలీఫుగా అంగీకరించినయెడల ఇస్లామునకు అపఖ్యాతి గల్గునని ప్రాణములు సర్వించిన ఇమాం హుసేను మొహరమహమ్మదీయులు తమ ప్రేమను వెల్లడించుటకే యీ మొహరంపండుగను ఆచారముగా జరుపుచుండిరి. ఆయన చనిపోయినాడే అని విచారమును సూచించుచు నుపవాసములు చేసెదరు. ఆయనను ప్రతిమారూపమున నారాధించెదరు. ఇటువంటి పండుగ సందర్భమున కొట్లాటలును అల్లరులును జరుగుట ఇస్లాము మత ధర్మములను స్థాపించుటకై ప్రాణముల నర్పించిన హుసేనుపట్ల అపచార సూచకములుగ నున్నవని చెప్పకతప్పదు.

ఆంధ్రదేశమున హిందువులును, మహమ్మదీయులును సమరసముగ నుండుటయే గాక యీ పండుగలో హిందూ మహమ్మదీయ భేదము లేకుండ ఇమాం హుసేను త్యాగమును గొనియాడుచుందురు. పులివేషముల వేసి డబ్బునార్జించు పద్ధతిలోని కిది దిగినను వైషమ్యములు లేకుండెడివి. ఏలకో కొలది సంవత్సరములనుండియు యీ పండుగలలో వివాదములు ప్రారంభమైనవి. కొన్నిచోట్ల హిందువులును మహమ్మదీయులునుగూడ యీ రోజులలో దమయుత్సవములను మానుకొనిరి. లేదా ప్రభుత్వాధికారులవద్ద లైసెన్సులను బొంది యుత్సవముల జరుపుకొనుచుండిరి. అప్పటికిని కొన్నిచోట్ల శాంతికి భంగము గల్గినది. నెల్లూరులో సోడాబుడ్లదెబ్బలాటలు జరిగెను. సంధ్యాలదగ్గర వెలిగోడు గ్రామములో క్రిందటి శుక్రవారం మొహరం ఉత్సవ సమయములో హిందూమహమ్మదీయ కలహము జరుగగా పోలీసులు తుపాకులకాల్చవలసివచ్చెను. ఒకరు చనిపోయిరి. ముగ్గురకు గాయములు తగిలెను. ఉత్తరదేశమునుండియు నిట్టివార్తలు వచ్చినవి. కలకత్తాలో పీర్ల ఊరేగింపుకు ట్రాంవే కంపెనీవారు వైతీగెలను తీయలేదని పెద్ద అల్లరిజరుగగా పోలీసువారు తుపాకులను కాల్చి లాఠీచార్జిచేయవలసివచ్చెను. ఇక్కడ హిందూ మహమ్మదీయ తగాదా యేమియునులేదు. మహమ్మదీయులు అనవసరముగ దౌర్జన్యమునకు పాల్పడిరి. ఇట్టిసంఘటనలు యీ పండుగయొక్క ప్రాముఖ్యమును చెడగొట్టుచున్నవను భావము యేమాత్రము మహమ్మదీయులకున్నను అందుకు దిగరు. ఇట్టివి జరుగకుండ అధికారులెన్ని కట్టుదిట్టముల జేసినను నాయకులైనవారు జనసామాన్యమున పలుకుబడిగలవారు వారికి యీ పండుగ ప్రాముఖ్యమును దెలిపి శాంతముగ మతవైషమ్యములతో సంబంధము లేకుండ వీనిని నడుపుకొనునటుల జేయుటవసరము. వారేమాత్రమును శ్రద్ధపుచ్చుకొనక పోవుటచేతనే యిట్టివి సంప్రాప్తమగుచున్నవి. అదివరలో అనుభవము మీద దెలిసినచోట్లనైనను ఉభయమతములవారును ఒకచోజేరి అధికారులతో నవసరము లేకుండ ఒకడంబడికకు వచ్చియుండవచ్చును. ఈ అనుభవము ముందు జాగ్రత్తగ నుండుటకైనను అక్కరకువచ్చునను కొనుట కిట్టి వెన్నో కలిగినవి. ఇక ముందైనను జాగ్రత్తగా నాయకులు శ్రద్ధవహింపవలసి యుండును. అధికారులును, యితోధికముగ నెక్కువ కట్టుదిట్టముల జేసి ఆ యుత్సవములు శాంతముగ జరుగునటుల జేయదగును.

ఈ అల్లరులకు రాజకీయ ప్రాముఖ్యమేమియును లేకపోయినను కేవలము మతధర్మశూన్యమైన ఆవేశమే కారణమైనను రాజకీయముగ భారతదేశ మభివృద్ధియగుటకు నివి ప్రతిబంధకములుగ దెల్పుటనుజూచుచున్నాము. అందుచేతను యిట్టివాని కవకాశములేకుండ చూచుట నాయకుల ధర్మమైయున్నది. ముఖ్యముగ నాంధ్రదేశమున నిట్టిసంఘటనలు గల్గుట మాకు చాలవి చారముగ నున్నది. గ్రామములందు హిందూమహమ్మదీయ భేదము లేకుండ అన్నదమ్ములుగను అక్కచెల్లెండ్రుగ నుండుట పోయి యీతగాబాలు చెరుగుట చాల విషాదకరము. గ్రామములోని పెద్దలు ఇట్టి విషమందు జరుగకుండ కట్టుబాటుతో నుందురని ఆశించుచున్నాము.

సింహళ భారతీయుల హక్కుల సంరక్షణ

సింహళం గవర్నరు అభయ హస్తము

స్టేటుకౌన్సిలులో జరూరు తీర్మాన ప్రతిపాదన

కొలంబో, ఫిబ్రవరి 11:— సింహళములోని భారతీయుల హక్కు స్వాతంత్ర్యములను భంగపరచునట్టి చట్టములను వేసినను సింహళం శాసనసభవారు ఆమోదించినప్పటికిని అట్టి చట్టములను ఇండియా గవర్నమెంటువారు ఆమోదించనియెడల, సదరుచట్టములను సింహళంగవర్నరు నయిన నేనుకూడా ఆమోదించి ఖాయపరచజాలను. అనులుపరచుటకు అనుమతినొసంగజాలను. ఈవిధంగా లేపక వ్యవహరింపగలము అని సింహళంప్రభుత్వయుతరపున నేను ఇండియా గవర్నమెంటుకు వాగ్దానము చేసితిని. ఆ ప్రకారంగా జరుగునట్లు జాగ్రత్తవహించగలమని బ్రిటిష్ గవర్నమెంటువారు కూడ ఇండియాగవర్నమెంటుకు వాగ్దానంచేసిరి. ఈ వాగ్దానములకు సంబంధించిన వ్యవహారవిషయములజాబితా సింహళప్రభుత్వమువారు అందరికి తెలియుటకు వీలుగా రికార్డుచేసియున్నారు."

పైకితిగా సింహళం గవర్నరుచేసిన ప్రకటన నేడు సింహళం స్టేటుకౌన్సిలులో సభాధ్యక్షుడు చదివెను.

పైకితిగా గవర్నరుచేసిన ప్రకటనను నిరసించుటకై సింహళం స్వదేశాంగ మంత్రియగు సర్ బారన్ జయతిలకగారు ఒక జరూరు తీర్మానమును నేడు సింహళం స్టేటుకౌన్సిలులో ప్రతిపాదించిరి.

జయతిలకగారి రిట్టుపన్యాసించిరి.— గవర్నరు యీరీతిగా యిట్టి ప్రకటనను యీ సమయంలో చేయడంవల్ల భారతీయుల గూర్చిన సమస్యను పరిష్కరించుటకు యీ సింహళ శాసన సభవారు పూనుకొనజాలరు. చాలా కష్టపాధ్యము. నేటియుదయం మంత్రి వర్గసమావేశం జరిగినది. గవర్నరు యొక్క ప్రకటన విమర్శింపబడెను. దానిని నిరసించుటకై యీ జరూరు తీర్మానమును ప్రతిపాదింపవలెనని నిశ్చయింపబడెను. భారతీయుల గూర్చిన సమస్య చిరకాలం నుండి పరిష్కారం కాకుండా నిలచియున్నది. కాని అది చాలా ముఖ్యమైన జరూరువిషయము. గవర్నరుయొక్క ప్రకటనను బట్టి చూడగా ఇండియా గవర్నమెంటుయొక్క అనుమతిలేకుండా యీ సింహళ ప్రభుత్వం ఏ చట్టమును రూపొందజాలదని అర్థము. ఇది చాలా దారుణముగా నున్నది.

సింహళమునకు వలసవచ్చెడి వారినిగూర్చి ఒకచట్టమును తయారుచేయు నిమిత్తమై ఒక కమిటీ సింహళమంత్రివర్గం నియమించినది. ఈసమయంలోనే సింహళం గవర్నరు ఈ రీతిగా బెదరించుచున్నాడు. ఈ వలస జనుల చట్టము నూర్చి 4 వ తేది నాటికి తయారు కాగలదు గనుక అంతవరకును యీ స్టేటు కవున్సిలు సమావేశమును నిలిపియుంచవలెను.

జరూరు తీర్మానమునుగూర్చి చర్చ యింకను జరుగుచున్నది. 4 గంటలు చర్చ జరిగినది. తీర్మానమునకు అనుకూలురు 30, ప్రతికూలురు 13.

ఆలు విహారీగారిట్లు చెప్పిరి:—

బ్రిటిషువారికిన్ని, భారతీయులకున్ను ఇది వరలో జరిగిన ఒప్పందికలను సింహళీయులు గౌరవింపజాలరు.

జి. ఏ. విల్లీగారు:—గవర్నరు తనకుగల అధికారమును పురస్కరించు కొనిటీ ఆ ప్రకటన చెప్పెను.

జి. సి. పొన్నంబలంగారు:—భారతీయుల విషయమై చర్చించుటకునీలు లేకుండా నిరోధించు నిమిత్తమై యీ జరూరు తీర్మానం ప్రతిపాదింప బడినది.

కలకత్తానించి కొత్తగా వెలువడుతూన్న 'లిబర్టీగాఫ్' పత్రిక ఆశ్చర్యకరమైన వార్తలు కొన్నిటిని బయటపెట్టినది. రాష్ట్రస్వపరిపాలనం అమల్లోవుండే రాష్ట్రశాసనసభలకాంగ్రెసు సభ్యులంతా సభ్యత్వం వదలిపెట్టారని ఈపత్రిక చెప్పిన జోస్యం కొంతవరకు నిజమైంది. ఇప్పుడు మరో కొత్తసూచన, అంతకంటె ముఖ్యమైన సూచన చేస్తూంది. అది ఎంతవరకు నిజమో కాలమే నిర్ణయించాలి.

ఏరానకీయకతుకురగాని సంబంధించనికొందరు పెద్దలతో భారత ప్రభుత్వ మంత్రివర్గాన్ని నిర్మించటానికి రాజప్రతినిధిగారి కొక సూచన చేయబడిందనీ, మంత్రిపదవికి గాను ఈ కింది పెద్దమనుషులనేర్లు సూచింపబడినవనీ పైపత్రికయొక్క రాచకీయ విలేఖరి రాస్తున్నాడు.—బెరారుమంత్రి సర్ సికందర్ హయత్ ఖాన్, విద్యాశాఖకు సర్ యస్. రాధాకృష్ణన్, పరిశ్రమలకు సర్ యం. విశ్వేశ్వరయ్య, తక్కినశాఖలకు సర్ సుల్తాన్ అహమ్మద్, సర్ పురుషోత్తందాసు ఠాకుర్‌దాసు, సర్ మిర్జా ఇస్మాయిల్.

* * *

మరో చక్రవర్తులుగా ఆర్గురు మహామంత్రులను పేర్కొన్నారీ విలేఖరి. ఈ మంత్రివర్గాన్ని ప్రకటించి, యుద్ధం ముగిసినతర్వాత పంచవత్సరంలోపల సంపూర్ణ ఆధిపత్యస్వాతంత్ర్యం యిస్తామని వాగ్దానంచేస్తే కాంగ్రెసు, ముస్లీంలీగులు కూడా తమ పైఖరి మార్చుకోవచ్చునంటాడీ విలేఖరి. ఈ విలేఖరి చెప్పే జోస్యంగాని, కాంగ్రెసు, లీగు సంస్థలను గురించి అతని పూనికలు గాని ఎంతవరకు నిజమో నమ్మటానికి ఆధారాలేమీ లేవు.

* * *

అయితే ఒక్కటుకునూత్రం విచారం. ఈ ఆర్గురు అమాత్యుల్లో ఘనిపోత్తమ సర్ సి. పి. రామస్వామికి స్థానం లేకపోయిందే అని. ఈ మధ్యనే సర్ సి. పి. కె. కె. సి. యస్. ఐ. పదవిని త్యజించారు. సర్ టి. విజయరాఘవాచారి కీర్తంత్రాత మరే సంస్థానపు దివానుకుగాని ఇంతటి పమ్మానం జరగలేదన్నారు.(1893 లో సర్ కె. శేషాద్రి అయ్యరుగారికికూడా ఈ విధ దంయిచ్చినట్లు దినిమిలా బయటపడ్డ నమకోండి, అది వేరే విషయం.)

* * *

గాంధిమహాత్ముడు పురుషోత్తము నంటూ అంతటి వాణ్ణి సేవదురొక్కన్నాసగదా అని నిరాశం పెలిసేసి (అంతగా పెరగకపోతేనేం) తొడ ఆస్థాలిని మరీ ప్రకటించాడు పురుషోత్తముడు. అందుకనే ఇండియాకు చక్రవర్తి అంటే వాడవో అని ప్రశంసించాడు కూడా తిరువాంకూరు సభలో ఒక దివ్యపురుషుడు.

అంతటి మహాపర్వతాన్ని మరిచిపోవటం సత్రికావిలేఖరి లోపమో, అట్టణ్ణి సృష్టించిన ఆ బ్రహ్మదేవుడి లోపమో!

* * *

ఇండియా కార్యదర్శి అమెరీగారి రీమధ్య పార్లమెంటులో ప్రసంగిస్తూ జనవరి 15 వ తేదికి 957 మంది సత్యాగ్రహులు ఇండియా మొత్తం మీద నిర్బంధంలో వున్నారని ప్రకటించారు. ఒక్క ఆంధ్రదేశంలోనే 680 మంది సత్యాగ్రహులు జైలుశిక్ష అనుభవిస్తున్నారని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి కళావెంకట్రావుగారు నిన్న ప్రకటించారు. ఒక్క ఆంధ్రరాష్ట్రపు సంఖ్యే 680 వినప్పుడు భారతదేశం మొత్తంమీద కనీసం కొన్నివేలైనా వుండకతప్పదు. లక్షసవార్తలు తెలిసినట్టు సత్యాగ్రహుల సంఖ్యలు మాత్రం చిల్లరగా చేరవేమోలెండి అమెరీగారికి!

* * *

యస్. శ్రీ. రంగాగారు రమశిక్షపూర్తి చేసుకుని విడుదల కాగానే, భారత రక్షణ చట్టంకింద వెంటనే వారినిర్బంధించటంలో ప్రభుత్వం వారి వుద్దేశ మేమో సామాన్యులకు బోధపడటంలేదు. ఏ వ్యక్తినైనా నిర్బంధంలో వుంచాలంటే ప్రభుత్వంవారికి సాకులు దొరకకపోవు. రంగాగారిని భారతశాసనసభకు హాజరుకానీకుండా ఈవిధంగా ఆటంకపరచటంలో ప్రభుత్వంవారి వుద్దేశం వారి చర్యలన్నిటిని కోల్పోజేయటమే ఐతే ప్రభుత్వచర్యలా గన్పట్టక మని చెప్పక తప్పదు.

* * *

ప్రజలెంతో ఆందోళనచేసినా మిత్రగతరాచకీయ ఖైదీల ఆదరణ విషయంలో సర్కారువారు పనిమీదా అంటున్నారు. రాచకీయఖైదీలందర్నీ ఒకేవిధంగా చూడవల్సిందని చెప్పినమాట అధికారులచేతనే వచ్చినట్టు కన్పించటం లేదు.

* * *

తిరునెల్వేలి జైల్లో వుండే ఏ. వి. తరగతుల ఖైదీలందరూ చేరి వి. తరగతి వారి కూడా ఏ. బి. తరగతులవారితోపాటు సమాన సౌకర్యాలివ్వవలెనని, అలాచెయ్యని పక్షాన ఏ. బి. తరగతుల ఖైదీలను వ్యయసరచే మొత్తం మూడు తరగతులవారికి పంచి పెట్టవల్సిందనే ప్రభుత్వం వారికితెలియచేశారట.

* * *

ప్రజాభిప్రాయాన్ని, ఖయిదీల అభిమతాన్నికూడా రద్దుచేసికొని ప్రభుత్వంవారీమొండిపట్టు పట్టడం ఆశ్చర్యాన్నిస్తుంది. సత్యాగ్రహుల్లోనే విభేదాలు కల్పించాలనే వుద్దేశం తప్పితే ప్రభుత్వంవారి నిర్బంధం మార్చించటానికి వేరేమార్గం లేదా అని చాలా మందికి సందేహం కలక్కపోదు.

కీ॥ శే॥ జయంతి రామయ్యపంతులుగారు

85 ఏట కాలధర్మము నొందిరి

అమలాపురం, ఫిబ్రవరి 12:— శ్రీయుత జయంతి రామయ్యపంతులుగారు, ఆదివారం రాత్రి 9-30 గం. కు, తమ స్వగృహమందు కాలధర్మము నొందిరి. వీరికి 85 సం॥ల వయస్సు. డిప్టీకలక్టరుగ పింఛనుపొందికొని, ఆంధ్రనిఘంటువు తయారుచేసి, భాషా సేవచేసి కీర్తిగడించిరి. వెంపరాల కుమారుడు, సోదరి, మనుమరాలు, అనేకమంది బంధుమిత్రులు వీరికై విలపించుచున్నారు. వీరి మరణమువలన ఆంధ్రదేశమునకు తీరని నష్టం కలిగింది. (స్వ. వి.)

బంధ్ర వాయ్ కేగారు:—సింహళ ప్రతినిధి వర్గమునకు భారతీయ ప్రతినిధి వర్గమునకు జరిగిన రాయబారముల పర్యవసానని వేదిక యీ సభలో ప్రతిపాదింపబడిన యీ సమయంలోనే సింహళం గవర్నరు యీ సందేశమును యీ సభలో ప్రకటించుట అప్రశస్తము. కేవలము బెదరింపువలె నున్నది.

ఇండియా గవర్నమెంటువారి కొసంగబడిన వాగ్దానములను జ్ఞప్తియందుంచుకొనియే ఇండియా ప్రతినిధివర్గంతో రాయబారములు సాగింపబడెను. కాబట్టి మంత్రులు చేయుచున్న ప్రయత్నములను సాగనీయకుండా ఆటంకపరచుటకు, గవర్నరు యీ సందేశమును వెల్లడించినట్లుగా నున్నది.

ముస్కందారు సింహళమునకు వలసవచ్చెడి వారి విషయములో సింహళప్రభుత్వం ఇండియా గవర్నమెంటుతో సంప్రతించకుండా శాసింపవచ్చును. గవర్నరుగారి వాగ్దానముల కిది అడ్డమురాదు.

టి. బి. జయాగారు యస్. సదేశనుగారు:—

భారతీయుల విషయమై సింహళము గవర్నరు తాను ఏవిధంగా దోక్యం కలుగజేసికొని వ్యవహరింపగలడో తనకు న్యాయశాస్త్రరీత్యాగల హక్కు అధికారములను నిర్వచింపవలెను.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

"కోప్పడకండి. మీ రంతా తెలుగువారైయుండి, సభలో తెలుగుభాషలో మాట్లాడకుండా, ఆంగ్లభాషలో ఉపన్యాసాలు చేయటం చాలా విచారంగావుంది. పరభాషను నేర్చి, స్వభాషను అడుగంటజేస్తున్నారు" అన్నారు శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు మొన్న వైశ్యహాస్టల్ వార్షికోత్సవ సందర్భంలో.

* * *

ఆడమనిషి అమ్ముస్వామినాథన్ గారికి తెలిసినంతమాత్రం ఆంధ్రవిశ్వకళాపరిషద్వ్యక్తు మహాశయులు గాక్టరు. కట్టమంచి రామలింగారెడ్డిగారికి తెలియకపాయనే అని మా విచారం. కాబామరి, తాము ఆచార్యపదవియందేవుండి ఈమధ్యన న్యాయకళాశాల ఆంధ్ర విద్యార్థి సంఘ సభలో ఆంగ్లోపన్యాసంతో ఆంధ్రవారోత్సవం వుపక్రమించటాన్ని ఏమనాలి?

* * *

ఈ విజాతీయవ్యామోహం పెద్దలనుంచి చిన్నలకు కూడా సంక్రమించటం మరింత విచారచిహ్నం వు. ఆర్యవైశ్యుల సభలో ఆంగ్లభాషను ఆశ్రయించవలసినంత ధర్మమేం పట్టింది? మాతృభాషపైన విద్యార్థులకి విరోధం ఎందుకూ? 'దేశభాషలందు తెలుగులెస్స' అనీ, ప్రాచ్యదేశభాష లన్నింటిలోను తెలుగు భాషలాంటి మృదుమధురమైందనీ, విదేశీయులల్లుకూడా మన్నలందిన ఆంధ్రభాష విద్యార్థి లోకానికి చేటగుట అవటం కాలప్రభావమేమో!

* * *

మొత్తానికి సంగంది మాసైవంకుటుంబా? మంచిగాని చెడుగాని ఏదైనా బాల్యంలోనే పట్టుపడుతుంది. చిన్నతనంలో అలవడిన గుణాలే శాశ్వతంగా వుండిపోతై. నేటి గుమపకుపే రేపటి పౌరులై, ప్రజానాయకులై, పరిపాలకులుకూడా కావచ్చినవారు. స్వజాతీయాభిమానం, స్వభాషానురాగం విద్యార్థిదశలోనే ప్రదర్శించాలి. పరభాషా సాంకర్యం నిరాక్షేపణ మైనప్పటికీ మాతృభాషలనుని రాదరణ చేయటం ఆత్మవంచనం కాక మరేమిటి?

* * *

శ్రీ అమ్ముస్వామినాథన్ గారు విద్యార్థులకు మరొక చక్కని హితోపదేశం చేశారు. ప్రతీసంఘానికీ, ప్రతీశాఖకూ దేశేదేశే హాస్టల్లు నిర్మించుకుని విద్యార్థులు దొరవరికి వారు గాని పొరరానిగదులు కట్టుకుని నివసించటం జాత్యైక్యతకు భంగకర మనిహెచ్చరించారు. తమకులకన్నా, ఆంధ్రవిద్యార్థుల్లో ఈ విధేదాలు చాలా తక్కువని ఆంధ్రాజైనుధాన్యలరుగారన్నారు. మద్రాసువంటి ఆధునిక నగరంలోనైతం నిర్బాగ్యులేమాత్రం సంస్కరణను సాధించలేకపోటం ఇందుకు ఎవరిని అభినందించాలో ఎరక్కుండావున్నాం.

కాబిలేఖరి లోపమో, అట్టణ్ణి సృష్టించిన ఆ బ్రహ్మదేవుడి లోపమో!

* * *

ఇండియా కార్యదర్శి అమెరీగారి రీమధ్య పార్లమెంటులో ప్రసంగిస్తూ జనవరి 15 వ తేదికి 957 మంది సత్యాగ్రహులు ఇండియా మొత్తం మీద నిర్బంధంలో వున్నారని ప్రకటించారు. ఒక్క ఆంధ్రదేశంలోనే 680 మంది సత్యాగ్రహులు జైలుశిక్ష అనుభవిస్తున్నారని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి కళావెంకట్రావుగారు నిన్న ప్రకటించారు. ఒక్క ఆంధ్రరాష్ట్రపు సంఖ్యే 680 వినప్పుడు భారతదేశం మొత్తంమీద కనీసం కొన్నివేలైనా వుండకతప్పదు. లక్షసవార్తలు తెలిసినట్టు సత్యాగ్రహుల సంఖ్యలు మాత్రం చిల్లరగాచేరవేమోలెండి అమెరీగారికి!

* * *

యస్. శ్రీ. రంగాగారు రమశిక్షపూర్తి చేసుకుని విడుదల కాగానే, భారత రక్షణ చట్టంకింద వెంటనే వారినిర్బంధించటంలో ప్రభుత్వంవారి వుద్దేశ మేమో సామాన్యులకు బోధపడటంలేదు. ఏ వ్యక్తినైనా నిర్బంధంలో వుంచాలంటే ప్రభుత్వంవారికి సాకులు దొరకకపోవు. రంగాగారిని భారతశాసనసభకు హాజరుకానీకుండా ఈవిధంగా ఆటంకపరచటంలో ప్రభుత్వంవారి వుద్దేశం వారి చర్యలన్నిటిని కోల్పోజేయటమే ఐతే ప్రభుత్వచర్యలా గన్పట్టక మని చెప్పక తప్పదు.

* * *

ప్రజలెంతో ఆందోళనచేసినా మిత్రగతరాచకీయ ఖైదీల ఆదరణ విషయంలో సర్కారువారు పనిమీదా అంటున్నారు. రాచకీయఖైదీలందర్నీ ఒకేవిధంగా చూడవల్సిందని చెప్పినమాట అధికారులచేతనే వచ్చినట్టు కన్పించటం లేదు.

* * *

తిరునెల్వేలి జైల్లో వుండే ఏ. వి. తరగతుల ఖైదీలందరూ చేరి వి. తరగతి వారి కూడా ఏ. బి. తరగతులవారితోపాటు సమాన సౌకర్యాలివ్వవలెనని, అలాచెయ్యని పక్షాన ఏ. బి. తరగతుల ఖైదీలను వ్యయసరచే మొత్తం మూడు తరగతులవారికి పంచి పెట్టవల్సిందనే ప్రభుత్వం వారికితెలియచేశారట.

* * *

ప్రజాభిప్రాయాన్ని, ఖయిదీల అభిమతాన్నికూడా రద్దుచేసికొని ప్రభుత్వంవారీమొండిపట్టు పట్టడం ఆశ్చర్యాన్నిస్తుంది. సత్యాగ్రహుల్లోనే విభేదాలు కల్పించాలనే వుద్దేశం తప్పితే ప్రభుత్వంవారి నిర్బంధం మార్చించటానికి వేరేమార్గం లేదా అని చాలా మందికి సందేహం కలక్కపోదు.

నవ్వులు ★ పువ్వులు

మనం బజారుకువెళ్లి (1) (ఏ) ఒక బూట్సులజోడు, (బి) ఒక విభూతిపండు, (2) (ఏ) ఒక మంగళసూత్రి, కత్తెర, (బి) కొంచెం పసుపు - కొంచెం కుంకుమ ఇవన్నీ కొంటాము అనుకోండి. ఎవరైనా చక్కగా వీనినన్నింటిని ఒక్కచేట్టగా ప్యాకెట్టుగా కట్టియిస్తే ఇంటికి వెళ్ళి ఇంటి ఆడచేతికి యివ్వడానికి, వీలుగాఉంటుంది. అట్లాకాకుండా విభూతిపండుకు బూట్సులజతకు పొత్తు కలియదని చెప్పి, మంగళసూత్రితోను కత్తెరతోను కుంకంపొట్లాల పప్పులకు పొత్తు కలియదని చెప్పి, కలిపికట్టుకూడదంటారు, పొతకాలపు వాస్తు. చెప్పితే వినరు.

ఎవరైనా చనిపోయినప్పుడు మైలదినాలలో చదువవలసింది గరుడపురాణం. దాని నిండా నరకలోక బాధలు వర్ణింపబడి ఉన్నాయి. శుభ దినాలలో దానిని చదువకూడదు. అమంగళం. అశుభం. కాని, గరుడపురాణాన్ని తెలిగించిన కవీశ్వరుడు, ఆ గ్రంథాన్ని శుభకరమైన "శ్రీ" కారముతో ప్రారంభిస్తు అని ప్రారంభించాడు. అది చాలా తప్పపని అని ఆధునిక కవులు ఆక్షేపించారు.

ఈమధ్య నొకపెద్దమనిషి ఉత్తరంవ్రాస్తూ ఒక్కకాగ్జుతోనే యీ క్రింది విషయాలు "చావా" ఉత్తరంగా వ్రాశాడు:—"క్రిందటి మంగళవారం సాయంకాలం 6 గంటలకు సూర్యయ్యబాబు స్వర్గస్థుడైనాడు. ఆనాడే నాపెద్దకోడలు ఇక్కడనేసుఖంగా ప్రసవించింది. పిల్లవాడుతల్లీఖుజాగానేఉన్నారు. ఇక్కడంతా క్షేమం అక్కడి క్షేమ సమాచారాలు వ్రాయించవలెను. నీప్రోనోటు తాటూఖుమైకం నాకు జరూరుగా పంపవలెను. నాకు మైకం చాలాఅవసరంగా ఉన్నది. నేను ఎన్నివార్లు అడిగినా నీవు మైకం యివ్వనంలేదు. నీవు యీసారి పంపనియెడల నేను వ్యవహారచర్య జరుపుట నిశ్చయం. కనుక సుందుగానే తెలియజేసినాను. ఇంతే సంగతులు.అత్తయ్యను అడిగినానని చెప్పవలెను."

ఈవిధంగా మైలవార్తా, పురిటివార్తా, ప్రోనోటు బాకీమాట, అన్ని కలిపి ఒక్కకాగ్జులోనే దండనుచ్చినట్లు వ్రాశాడు. లోకాచార ప్రకారంగా మరణింటికి మూడు కాగ్జులు వ్రాయవలసింది. తీర్థానికి తీర్థం. ప్రసాదానికి ప్రసాదం.

జననం మరణం రెంటికీ ఒక్కటే కారణం. ఒక్కడేరికిస్ట్రారు. ఇవి సర్కారుకర్మపద్ధతి పత్రికల్లో చావుబుద్ధా పురిటివార్తలు లోకవార్తలు అన్నీకలిపి ఒక్కటే సంపుటంగా ఉంటాయి. దానిని శుభపత్రిక అంటారా? అశుభపత్రిక అంటారా? అందుకనే ఏదీ అనకుండా ఊరికే 'పత్రిక' అంటున్నారు. పురిటి ఆస్పత్రిలో ఒక యిల్లాలు అవస్థపడి ప్

బ్రిటనుతో జపాను యుద్ధమునకు దిగునా?

జర్మనీ ప్రోద్బలము

డచ్ ఈస్టిండీస్ మలయాలపై జపాను దండెత్తవచ్చును

అమెరికా అధ్యక్షుని ప్రకటన

"అమెరికాకు జపానుకు యుద్ధము తటస్థించినను బ్రిటనుకు చేయు ఆయుధసహాయము తగ్గదు"

జర్మనీకి సహాయావశ్యకత

అన్నిచోట్లను ఓడిపోవుచున్న ఇటలీనుండి జర్మనీ ఎట్టి సహాయమును ఆశించుటకు వీలులేదు. కాబట్టి జపానును మంచిమాట చేసికొనుచున్నది. తాను మార్చి ఏప్రిలు నెలలలో బ్రిటనుపై దండయాత్ర సాగించుసమయమున, జపాను, డచ్ ఈస్టిండీస్ మలయాలపై దండెత్తవలెనని జర్మనీ ప్రోద్బలపరచుచున్నది. జపాను అట్లు చేసినచో బ్రిటను ఆప్రాంతముల రక్షణకు తన యుద్ధనావలను పంపుననియు, బ్రిటనుకు కాపుగా నున్న యుద్ధనావలు తగ్గుననియు తాను బ్రిటనుపై దండయాత్ర సాగించుట సుళువగుననియు జర్మనీ ఊహ.

జపాను యుద్ధములో దిగునా?

జర్మనీ కోరికను జపాను మన్నించునా? యుద్ధములో బ్రిటను మరికొన్ని విజయములు పొందుచో బ్రిటను అజేయమగుననియు అప్పుడు తూర్పు ఆసియా దేశములమీద తన యిచ్ఛవచ్చినట్లు విజృంభింప వీలుండవనియు జపానుకు భయముగలదు. కాబట్టి అంతకుముందే ఈపని చక్కబెట్టుకొనవలెనని దాని అభిప్రాయము కావచ్చును. ఇట్టి విజృంభణకు రష్యా అడ్డు చెప్పకుండునట్లు చేయుటే, రష్యాతో జపాను ఒడంబడిక కుదుర్చుకొనుటకు చేయుచున్న ప్రయత్నముల పరమార్థమయినట్లు కనబడుచున్నది. వైనానాటారు కూల్చిన జపానుసేనాని విమానములో దొరికిన రహస్యపత్రములలోను జపాను ఇట్టి విజృంభణ సన్నాహము లొనరించుచున్నట్లు రుజువుకలదు. జపానులో మితవాదు లిట్టి చర్యవల్ల జపానుకు లాభముకన్న నష్ట మెక్కువగా నుండునని భావించుచున్నారు. కాని వారి ప్రాబల్యము చాలాతక్కువ.

బ్రిటను అమెరికాల సంసిద్ధత

యుద్ధమునకు దిగుచో జపానుకు జవాబు చెప్పుటకు బ్రిటను సర్వసిద్ధముగానున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రములు జపానుతో యుద్ధము చేయవలసి వచ్చినను, అందువల్ల అమెరికా సంయుక్త రాష్ట్రములు బ్రిటనుకు యుద్ధసామగ్రి పంపి చేయుచున్న సహాయము ఏమాత్రము తగ్గదని రూజ్వెల్టుగారు పత్రికాప్రతినిధుల సమావేశములో స్పష్టముగా చెప్పిరి. జపానుతో జరుగు యుద్ధములో బ్రిటనుతోపాటు అమెరికా సంయుక్త రాష్ట్రములు తోడు చూకుచో, యుద్ధములో మునిగిన ఆ దేశము, ఇప్పటివలె బ్రిటనుకు యుద్ధసామగ్రి పంపజాలదనియు ఆయుధ సహాయము కోల్పోయిన బ్రిటను తాను సులభముగా ఓడించవచ్చుననియు జర్మనీ ఆశపడి యుండవచ్చును కాని ఆ ఆశ వ్యర్థమని రూజ్వెల్టుగారు చెప్పినమాటని బట్టి స్పష్టమగుచున్నది.

జపాను విజృంభణకు సూచనలు

లండను, ఫిబ్రవరి 11:—

జర్మనీ ఇటలీలతో జపానుసైనిక సహాయపు టొడంబడిక గానించికొనినప్పటినుండి ఒక గొప్పసూచన యత్నమునకు సన్నాహములు చేయుచుండినట్లు తెలియుచున్నది. డచ్ ఈస్టిండీస్‌మలయాలపై దండయాత్ర జరుపుటే ఆప్రయత్నము కావచ్చును. యిప్పుడు సయామునకు ఫ్రెంచి ఇండోచైనాకు మధ్యసంధి కుదుర్చుటలో జపానుకు స్వలాభాపేక్ష లేకపోలేదు. ఈఘనకార్యము నిర్వహించినందుకు ప్రతిఫలముగా ఇండోచైనా నాకాశ్రయములను కొన్నిటిని ఆక్రమించును. అక్కడనుండి డచ్ ఈస్టిండీస్‌మీద దండెత్తుట సులభము. ఆ తరువాత మలయాపై దండెత్తవచ్చును. యుద్ధములో మరికొన్ని విజయములుపొందు బ్రిటను అజేయమైన తర్వాత ఇట్టి ఆటలు సాగవు గనుక అంతకుముందే జపాను ఈపనికి పూనుకొనవచ్చును. లేక విజయముపొంది శక్తివంతమనుచున్న దేశముతో (బ్రిటనుతో) తగాదాపెట్టుకొనుట ఎందుకని దానుకాకి యూరకొనును వచ్చును. కాని ఈ రెంటిలో మొదటి విధముగానే జపాను చర్యతీసికొనునటుల కొన్ని సూచనలు కనబడుచున్నవి.

చైనీయులకు దొరకిన రహస్యపత్రములు

జపాను యుద్ధనిర్వహణసంఘములో సభ్యుడై, దక్షిణసముద్రములోని జపాను నౌకాదళమునకు అధిపతిగా పనిచేయుటకు పోవుచున్న ఓసూమీగారితో సహా కూలిన జపానువిమానములో దొరికిన రహస్యపత్రములలో జపాను మొదటివిధముగానే ప్రవర్తించుటకు సన్నాహములు చేయుచున్నట్లు బుజువు గలదని చైనీయులపత్రికలు ప్రకటించినవి. చైనాప్రభుత్వం వారిపత్రములను చంగకింగుకు తీసికొనిపోయి నిపుణులచే పరిశోధన చేయించుచున్నారు.

జపానులో క్రొత్త చట్టము

టోకియో, ఫిబ్రవరి 11:—

ఇతరదేశములు తమలోతాము చేయుచున్న యుద్ధమువల్లగాని జపానుపలక్షించు యుద్ధమువల్లగాని అసాధారణపరిస్థితి ఏర్పడుచో జపానుపక్షనావల రాకపోకలకు అవసరమైన నిబంధనలు విధించుటకు నౌకాదళశాఖవారి కధికారముచ్చుబిల్లు జపాను పార్లమెంటులో ప్రవేశపెట్టబడినది. వర్తకనావల రాకపోకల కాటంక మేర్పడు నని జాగ్రత్తపడుట చూచినగా జపాను నౌకాబలము గల దేశములో కయ్యము పెట్టుకొను సూచన కనబడుచున్నది.

జపాను క్రొత్త యుద్ధములలోనికి దిగి చేయి కాల్చుకొనుటఅప్రశస్తమనియు, జపాను ఈ నిధముగా జర్మనీకి చేయు సహాయమునకు ప్రతిగా జర్మని జపానుకు ఎట్టి సహాయము చేయజాలదనియు, జపాను బ్రిటనుతోగాని అమెరికా సంయుక్తరాష్ట్రములతోగాని యుద్ధమునకు దిగుచో, స్వలాభసంపాదనకు రష్యాకు దివ్యమగు నవకాశము లభించుననియు, స్వలాభముకొరకు జపానును బెదిరించి రష్యామాటి మాటికి ఏడాది పుచ్చుకొనుచుండినను జపాను అప్పుడు నివారించుశక్తి కలిగియుండదనియు జపానులో మితవాదులు భావించుచున్నారుగాని వారికి గల ప్రాబల్యము చాలా తక్కువ.

రష్యాతోఒడంబడికకొరకు యత్నం

రష్యాతో జపాను ఒడంబడికచేసికొనుటగూడ తూర్పు ఆసియా దేశములలో తన విజృంభణకు రష్యాఅడ్డుచెప్పకుండ రష్యాను సంతృప్తిపరచుటకే యైయుండవచ్చును. ఇట్టి ఒడంబడిక గానించుకొనవలెనని జర్మనీ జపానును ప్రతినిధిమము బలవంతము చేయుచున్నది.

జపాను సైన్యసన్నాహములు

జపాను సైన్యముల రాకపోకలుగూడ శీఘ్రవిజృంభణముసే సూచించుచున్నవి. జపాను విదేశాంగమంత్రి మట్సుకాగారు చేయు ఉపన్యాసము లాకపటాలు కొంత సామ్యముగానున్నను ఒకమాటు అతిథిమణముగా నున్నవి.

జర్మనీ ప్రోద్బలము

డచ్ ఈస్టిండీస్ మలయాలమీద జపాను దండెత్తునెడల ఆప్రాంతముల రక్షణకుగాను బ్రిటను యుద్ధనావలు సైన్యము పంపవలసి వచ్చును. విశేషమగు వ్యయము చేయవలసి వచ్చును. బ్రిటను రక్షణకుగల యుద్ధనావల సంఖ్య తగ్గును. ఇదియే జర్మనీ ఆశ.

బ్రిటను జపానుల సంసిద్ధత

కాని జపాను సెదురొక్కనుట కీపరకాశ బ్రిటను సన్నాహములు చేసియున్నది.

వాషింగ్టను, ఫిబ్రవరి 11:—

అమెరికా సంయుక్త రాష్ట్రములు జపానుతో యుద్ధమునకు దిగవలసి వచ్చినను, బ్రిటనుకు ఆయుధములు పంపివేయుచున్న సహాయము ఏమాత్రము తగ్గదని రూజ్వెల్టుగారు పత్రికా ప్రతినిధుల సమావేశములో తెలిపిరి.

బ్రిటిష్ పార్లమెంటులో ప్రశ్నలు

లండను, ఫిబ్రవరి 11.—

జపాను నిబృంభణాపకాశమును గురించి పార్లమెంటు ప్రభువుల సభలో సభ్యులు ప్రశ్నలడిగిరి. బ్రిటిషు కంపెనీలు అమెరికను కంపెనీలు జపానుకు పెట్రోలుఎగుమతిచేయుచున్నవా? డచ్ ఈస్టిండీస్ జపానుకుపెట్రోలు పంపకుండ తగ్గచర్య తీసికొనెదరా? బ్రిటిషు సామ్రాజ్యములోని అధినివేశ దేశములు జపానుకు ముడిసరుకులు పంపుచున్నవా? సభ్యులడిగిన ఈ ప్రశ్నలకు అధినివేశ ముల మంత్రి కాస్‌బోస్ గారిట్లు జవాబు చెప్పిరి.

"డచ్ ఈస్టిండీస్ కంపెనీల వాటాదారులలో బ్రిటిషువారు చాలా కొద్దిమంది. జపానుకు 6 నెలలకు పెట్రోలు సప్లయి చేయుటకు ఆకంపెనీలు కాంట్రాక్టు పరుచుకొనెను. బ్రిటిషువారు సర్వధాను దేశీయులు కలిపినడుపుచున్న కంపెనీగూడ పరితముగా పెట్రోలు సప్లయిచేయుటకు కాంట్రాక్టు చేసికొన్నది.

అమెరికా సంయుక్తరాష్ట్రముల చట్టం ప్రకారం విమానములకు ఉపయోగపడు పెట్రోలు హైఆక్టేను స్పిరిట్ తప్ప మిగతరకముల పెట్రోలు జపానుకు పంపుట కెట్టిని మేగదమునులేదు. కాబట్టి అమెరికా సంయుక్త రాష్ట్రముల కంపెనీలకు మిగతరకముల పెట్రోలు జపానుకు పంపుటకు అడ్డేమియులేదు.

జపానుకు డచ్ ఈస్టిండీస్ పెట్రోలు పంపవచ్చు నాపంపకూడదా అని నిర్ణయించుకొనవలసినది లండనులోనున్న డచ్ ప్రభుత్వము. ప్రస్తుత పరిస్థితులను ఆ ప్రభుత్వం వారు జాగరూకతతో పరిశీలించుచున్నారని చెప్పగలను.

జపానుకు ముడిసరుకులు పంపుటకుగాని నిషేధించుటకుగాని అధినివేశ దేశములు తమకు తామే స్వతంత్రముగా నిర్ణయించుకొనుటకు అధికారము కలదు. నిన్నటి మొదలను కొన్ని ముడిసరుకుల విషయము ఆ ప్రభుత్వములు నిషేధములు విధించెను. వాటిని బ్రిటిషు సామ్రాజ్యదేశములకు అమెరికా సంయుక్త రాష్ట్రములకు తప్ప వేరెచ్చటికి ఎగుమతి చేయుటలేదు. అధినివేశదేశములు బ్రిటనుతో సంప్రతించియే ఇట్టి విషయములలో నిర్ణయము లొనరించుకొనుచున్నవని మీరు నమ్మియుండవచ్చును."

గ్రీకులచే ఖైదీలుగ పట్టువడిన ఇటలీసైనికులు



గ్రీకుసైనికుల కాపలాను ఇటలీఖైదీలు తమ ఆహారమును తీసుకొనుచున్నారు

బాల్కను దేశములపై జర్మనీ దండయాత్ర ప్రారంభం

బల్గేరియాలో వెయ్యి జర్మనువిమానములు, సైన్యము దిగెను

బాల్కనుదేశము లైకమత్యముతో జర్మనీని ప్రతిఘటించునట్లు కనపడదు

కాని రష్యా జర్మనీతో తలపడవచ్చును

దండయాత్రా ప్రారంభము

బాల్కను దేశములమీద జర్మనుల దండయాత్ర ప్రారంభమయినట్లే. బాల్కను దేశములలో బహుటియగు బల్గేరియామీద జర్మనీ మొదట దృష్టిసారించినది. వెయ్యి జర్మనువిమానములా దేశమునకు చేర్చబడినవి. చాలామంది జర్మను సైనికులు యాత్రికుల వేషమున యీవరకే ఆదేశములో ప్రవేశించిరి. బాల్కను దేశములన్నియు ఏకమయి జర్మనీని ప్రతిఘటించు సూచన లేనియు కనబడుటలేదు.

రష్యా జర్మనీతో తలపడవచ్చును:

బల్గేరియా ప్రభుత్వం బల్గేరియాలో జర్మను సైనికులను కాలుపెట్టనిచ్చినచో, రష్యా ఊరుకొనదని ఆదేశపు రాజున బోరిస్‌గారికి రష్యా నిరేశాంగ కార్యాలయంలో ప్రముఖాధికారియగు సోబొలెఫ్‌గారు నెలరోజుల క్రింటట తెలియజేసినట్లును, రష్యా ప్రధాని మాలటాఫ్‌గారు బ్లగ్గనుపోయినపుడు, బాల్కను దేశములలో యుద్ధమునకు దారితీయుటో జర్మనీతో రష్యాకు సఖ్య సంబంధము తెగిపోవునని తెలిపినట్లును యుగోస్లేవియా ప్రభుత్వాధికారులు తెలుపుచున్నారు.

యుగోస్లేవియాలోని రష్యను రాయబారి సామాక్లిస్‌గారు బల్గేరియా ముఖ్యపట్టణమగు సోఫియాకు ఇప్పుడు ప్రయాణమైనట్లు హవాస్ వార్తా సంఘము ద్వారా తెలియుచున్నది.

బాల్కను దండయాత్రకు రుమేనియా కేంద్రము

లండను, జనవరి 11:—

తన ప్రతాపముచూపి బాల్కను దేశములనుంగో బరుచుకొనుటకు హిట్లరు ఉద్యుక్తుడైనట్లు స్పష్టమగుచున్నది. బాల్కను దేశముల దండయాత్రకు కేంద్రము రుమేనియా. యుద్ధములో గాయపడు జర్మనులకు పరిచర్యలు చేయుటకు చాలామంది నర్సులు జర్మనీనుండి రుమేనియాపచ్చిరి. బ్రిటను రుమేనియాతో సంబంధము త్రెంచుకొన్నది మొదలు ముఖ్యగల ప్రదేశములో సాయుధ మోటారు శకటములు టాంకులు జర్మనులు విశేషముగా చేర్చుచున్నారని ఫ్రెంచి వార్తాసంఘమునకటర్కీనుండి తెలిసినది.

కొన్ని జర్మనువిమాన విధ్వంసకఫిరంగులు గూడ చేరినవట.

విమానములపై సేననుచేర్చుట

హంగేరీ ముఖ్యపట్టణమగు బుడాపెస్టు మీదుగా పెద్ద జర్మనువిమానములు సుమారు 20, నిండుగా సైనికులనెక్కించుకొని రుమేనియా సరిహద్దునంకకు పోయెను.

గ్రీకులు వెడలిపోనుండుట

బల్గేరియానుండి గ్రీకు స్త్రీలు బాలురు వెడలిపోవలసినదని గ్రీకు రాయబారి సలహాయిచ్చెను. బల్గేరియాలో యుద్ధము జరుగుననుట కిదొక ముఖ్యమైన సూచన. బల్గేరియాకు వాటిల్లనున్న విపత్తును గురించి చర్చిలుగారు మొన్న రేడియో ఉపన్యాసంలో స్పష్టముచేసిరి. ఆ ఉపన్యాసము సరిగా బల్గేరియా యుగోస్లేవియా పత్రికలలో ప్రకటింపబడలేదు. కాని రేడియోద్వారా ఉపన్యాసము విన్న ప్రజలు తమతమలాడుచు వివరములు తెలుపవలెనని కోరుచున్నారు.

రష్యా ఏమి చేయును?

బెర్లిన్, ఫిబ్రవరి 12:—

రష్యా విదేశాంగ కార్యాలయములో ప్రముఖాధికారియగు సాబొలెఫ్‌గారును, మాలటాఫ్‌గారును జర్మనీకి చేసిన హెచ్చరికలనుబట్టి రష్యా జర్మనీతో ఈ సమయమున కయ్యమునకు దిగవలెను. బాల్కన్ గ్రీసులో తప్ప ఇతర బాల్కనురాజ్యములకు యుద్ధము వ్యాపింపజేయు నా రష్యా జర్మనీపై త్రెంచెదునని మాటటాఫ్‌గారు బ్లగ్గనుపోయినపుడు హిట్లరును గట్టిగా హెచ్చరించినది. ఈ హెచ్చరికలను వేటిని లక్ష్యపెట్టక హిట్లరు బల్గేరియాపై దండెత్తనుంకించుచున్నాడు.

గ్రీసులో రుమేనియా రాయబారి ఉండడు

రోమ్, ఫిబ్రవరి 11:—

గ్రీసులో రుమేనియా రాయబారిని రుమేనియా ప్రభుత్వము లేచిరావలసినదని ఉత్తరవిచ్చెననియు, ఇక అక్కడ రుమేనియా రాయబారి ఉండవనియు ఇటాలియనువార్తా సంఘము తెలుపుచున్నది.

బాల్కనులలో ఐకమత్యము లేదు

అంకారా, ఫిబ్రవరి 11:—

యుగోస్లేవియాకు 30 డివిజన్ల సైన్యము గలదు. టర్కీకి 50 డివిజన్ల సైన్యము కలదు. బల్గేరియాకు పెద్దసైన్యమున్నది. ఈ మూడు దేశముల సైన్యము బ్రిటిషు నౌకాదళ సహాయముతో జర్మనీసేనాక అవసరమైనచో రష్యాను గూడ ప్రతిఘటించగలవు. కాని బాల్కనుదేశములలో ఐకమత్యములేదు.

ఫ్రాంకో-ముస్సోలినిసమావేశం

అనంతరము ఫ్రాంకో పెటెయినును కలిసికొనును

హిట్లరు ముస్సోలినీలు విచీ పోవుటలేదు

ఉత్తరాఫ్రికాను ఇటాలియను సైనికులు ఖాళీచేసెదరా?

బర్లిను, ఫిబ్రవరి 11:—

స్పెయిను నియంతయగు ఫ్రాంకోగారు ఇటలీ నియంతయగు ముస్సోలినీని కలిసికొనుటకు బయలుదేరిరి. జపాను జనరాలాలో వీరు కలసికొందురు. ఫ్రాంకోగారితో పాటు స్పెయిను విదేశాంగమంత్రి సూనరుగారు గూడ పోవుచున్నారు. వీరు ఫ్రెంచి సరిహద్దు దాటిరి.

లండను, ఫిబ్రవరి 11:—

పెటెయిను డాక్టరుగార్లు విశ్రాంతికై అంటిబిస్ రివియాకు పోయినట్లు తెలియుచున్నది. ముస్సోలినీని కలసికొన్న తర్వాత ఫ్రాంకోగారు పెటెయినుగారిని కలసికొందురని తెలియుచున్నది.

న్యూయార్కు, ఫిబ్రవరి 11:—

ఉత్తరాఫ్రికా ఖాళీచేసి స్పెయిను చేరుకొను విషయమై ఫ్రాంకో ముస్సోలినీలకు సంభాషణలు జరుగునని కొలంబియా రేడియోద్వారా తెలియుచున్నది.

లండను, ఫిబ్రవరి 11:—

హిట్లరు ముస్సోలినీలు విచీపోవుటలేదని స్పష్టముగా తెలియుచున్నది.

బ్రిటనుకు నెలకు 5-10 డిస్ట్రాయర్లు పంపవలెను

వేసవివరకు నిలబడితే యుద్ధగతి మారగలదు

అమెరికా సహాయంలేకున్న ఏమవునో చెప్పలేము

సెనెటుకమిటీ సమక్షమున వెండెలుబిల్కీ సాక్ష్యము

వాషింగటన్, ఫిబ్రవరి 11:—

బ్రిటనుకు తక్షణ సహాయము కావాలి, దీర్ఘకాలికమైన సహాయం కూడా కావాలి, కొద్ది సవరణలతో బ్రిటనుకు సహాయబిల్లును త్వరగా శాసనమొనర్చుట ఒక్కటే యుద్ధపెడుస్టేట్సు బ్రిటనుకు సహాయముచేయగల మార్గము, అని సెనెటు విదేశవ్యవహారకమిటీ సమక్షమున సాక్ష్యమిస్తూ, వెండెలుబిల్కీ చెప్పెను.

తక్షణ సహాయమునకు ఉదాహరణగా, నెలకు 5-10 డిస్ట్రాయర్లను బ్రిటనుకు యుద్ధపెడుస్టేట్సు ఇవ్వవలెనని విల్కీ చెప్పెను.

ద్వంద్వార్థముగల శాసనవ్యాఖ్యానముల కతిబిడికంటే ఇది మనం సులభంగా, త్వరగా చేయగల సంగతి. మనము ఎక్కువ డిస్ట్రాయర్లను పంపున్నట్లయితే, వాటిని మన శాలలోనే పనికి సిద్ధముచేసి పంపవలెను. యుద్ధపెడ్ స్టేట్సుచేసే సహాయము బ్రిటిషు కామన్వెల్తు వైనా గ్రీసుకు మాత్రమే ఇవ్వవలెను. యుద్ధపెడుస్టేట్సు ఏకాకి విభానమును అనరిస్తే అమెరికాలో పారస్వాతంత్ర్యములు క్రమేణనాశనమై ఆర్థికవిప్లవము కలుగును. అమెరికా విమానములుచేరినా, బ్రిటను ఆకాశాధిపత్యమును సంపాదించుటకు మరికొంత కాలము పట్టునని విల్కీ చెప్పెను.

అమెరికనులు ఏకంగా నుండవలెను

యుద్ధపెడుస్టేట్సు సహాయము తగినంతలేక్లకపోతే బ్రిటనుకూలిపోవచ్చును, అనివిల్కీ అనెను. అధ్యక్షుని అధికారాలకు కాలపరిమితి నియమించిన ప్రతినిధుల సభ సవరణను అతడు ఆమోదించెను. అనవసరమైన అధికారాలు ఇవ్వకుండునట్లే అన్ని సవరణలు చేయవలెనెను.

"ప్రపంచం ఎదుట, ప్రజాస్వామ్యమునకు పోరాడేవారికి అందరికీ స్నేహితులనిన్నీ, సురాగ్రమణదారులందరిని, ప్రజాస్వామ్య పద్ధతిని నాశనము చేయువారిని తొలగించు పక్షిగలవారనిన్నీ, అమెరికనులు పరమత్యాగం గా నిలబడగా చూడవలెనని నా కోరిక," అని విల్కీ గంభీరంగా చెప్పెను.

ఐకమత్యమునకుగాను, బిల్లుకు వ్యతిరేకులయినవారిని కూడ దానిని ఆమోదించవలసినదని విల్కీ కోరెను. ఇదిన్నీ, వారు ప్రతిపక్షులుగా నున్న లక్షలాది అమెరికనుల అభిప్రాయమునూ కలసి, దేశానికి ఆయుధములు, యుద్ధనావలకంటె ఎక్కువబలమైన ఏకమైన ప్రజాబలమును సమకూర్చునని విల్కీ చెప్పెను.

బ్రిటనుకు నౌకావసరము

ఇప్పటికి 50 డిస్ట్రాయర్లను ఇచ్చినా, బ్రిటనుకు ఇంకా చాలా అవసరమని విల్కీ చెప్పెను. "తగినంత రక్షణలేక, వర్తకనావలు నశించుచున్నవి. ఒక్కొకప్పుడు, 30, 40 నావలను రెండు డిస్ట్రాయర్లే రక్షించవలసివచ్చును" విమానములు, మందుగుండు సామగ్రిలాంటి దీర్ఘవాయిదా అవసరములు చాలమటుకు ఈవరకే యుద్ధపెడుస్టేట్సులో తయారుచేయుటకు ఆర్డరు లుంచబడినవి "మనకు సాధ్యమైనంత వేగంగా మనం నిర్మిస్తున్నాము కాని, గమనింపదగిన ఫలితములను చూపడానికి అనేకమాసాలు పట్టును. ఉదాహరణకు మనవిమాన నిర్మాణ కార్యక్రమము 1942 కు గాని బ్రిటను ఆధిపత్యము వివ్వజాలదు.

బ్రిటనులో తానుచూచిన సంగతులు తెలుపుకూ, ఉత్తరమునందున్న పారిశ్రామికపట్టణ విధ్వంసనము దారుణంగా జరిగింది. అయినా, ఉత్పత్తి సౌకర్యాలకు నష్టం అల్పమని విల్కీ చెప్పెను.

యుద్ధపెడుస్టేట్సులోను వొంటరిగా నిలవలిపోతే, బ్రిటను బ్రదికి బయట పడడం చాలా కష్టము కావచ్చును. సామగ్రి, నావలు, ఆయుధములను మనం సహాయం చేయకపోతే, బ్రిటను యుద్ధంలో గెలుస్తుందా లేదా అనే సంగతిని ఎవ్వరును యిప్పుడు చెప్పజాలరు. కాని, ఇంగ్లాండు ఓడిపోతే నియంతృరాజ్యాలు ప్రపంచాన్నంతా తమ అధికారక్రిందికి తెచ్చుకొంటాయని మాత్రము మనకు తెలుసును.

ప్రశ్నకు జవాబిస్తూ ఇంగ్లాండు తప్పు పతనమై బ్రిటిషువారు జర్మనువశమైతే యుద్ధపెడుస్టేట్సులో రెండు నెలలలోగా యుద్ధంలోకి దిగునని తన అభిప్రాయమైనట్లు విల్కీ చెప్పెను.

బ్రిటనుకు అత్యవసరంగా డిస్ట్రాయర్లు పెద్దలాంబర్లు వర్తకనావలు కావలసియున్నదని చర్చిలుగారు తెలిసినట్లు అతడుచెప్పెను.

తర్వాత విల్కీ ఇట్లనెను.

బ్రిటను పతనమైతే నియంతృ రాజ్యములు యూరపునే కాక ఆఫ్రికా చాలా భాగంపై అధికారం చలాయించును. అట్లాంటికు మహాసముద్రము పైకూడ చలాయించవచ్చును. అప్పుడు

ఇటలీ సంధిప్రయత్నములు

జనవరిమాసంలోనే సంకల్పించిరి

లండను, ఫిబ్రవరి 11:—

జనవరి 15 తేదీని ఇటలీలో ఫాసిస్టులు కొందరు ఇంగ్లాండుకు కవుంటుగ్రాండీగారిని పంపవలెననియు ఇంగ్లాండుతో సంధి రాయబారములను జరుపవలెననియు కోరుచు సభ చేసిరి. అని గ్రీసు రేడియోలో నేటిరాత్రి చెప్పబడెను. కాని, ఇటలీ పోలీసులు ఈ మీటింగు జరుగకూ ఉంటే చెదరగొట్టిరి. చాలామందిని అరెస్టుచేసిరి. చాలామందికి దారుణమైన శిక్షలు వేయబడెను.

ఆల్బేనియాలో, ఆఫ్రికాలో ఇటలీ సేనలు ఓడిపోవుటనుగూర్చి యీ రహస్య సభలో చర్చింపబడెను. సీనియరు అన్సాల్డోగారికి యీ సభజరిగిన సంగతి తెలియును.

కవుంటుగ్రాండీగారు ఇదివరలో ఇటలీ రాయబారిగా ఇంగ్లాండులో నుండెను. ఇతను ఇటలీలో ఫాసిస్టుగ్రాండు కవున్సిలు సభలో మెంబరు.

రుమేనియా రాయబారి

బ్రిటను నుండి వెడలిపోవును

రుమేనియాలోని బ్రిటిషురాయబారి ప్రయాణం శనివారం

లండను, ఫిబ్రవరి 11:—

రుమేనియాలోని బ్రిటిషు రాయబారి యూవత్తుబ్బందితో శనివారం ప్రయాణమై బ్రిటనుకు పోవుచున్నాడు. వీరినికొనిపోవుటకు క్రాన్‌స్టన్‌జాను బ్రిటిషువావపోవుచున్నది. బ్రిటనులోని రుమేనియారాయబారి లండనునుండి లేచిరావలసినదని రుమేనియా ప్రభుత్వము ఆజ్ఞాపించినది. అతడు ప్రయాణమునకు అనుమతిపత్రములు కోరెను.

ఆంధ్ర సత్యాగ్రహం

శ్రీ ఉమాచరన్ పట్నాయిక్ గారికి శిక్ష

రాజీనామా యిచ్చిన గంజాము పబ్లికు ప్రాసిక్యూటరు

బరంపూరు, ఫిబ్రవరి 12:— దేశంలోని రాజకీయ పరిస్థితివల్ల గంజాము పబ్లికు ప్రాసిక్యూటరు పదవికి రాజీనామా నిచ్చిన శ్రీ ఉమాచరన్ పట్నాయిక్ గారు పౌరాణికుల సత్యాగ్రహం చేసినందుకు నిన్న ఆస్కాలో 6 నెలల విడి శైదు రూ 100 జరిమానా విధింపబడిరి. పబ్లికు ప్రాసిక్యూటరుగా నున్నప్పుడు తనకు రాకలసిన బిల్లులైనేగం నుండి తన జరిమానా మొత్తమును తీసుకోవచ్చునని శ్రీ పట్నాయక్ గారు కోర్టువారికి తెలిపిరి.

హరిజనులు శ్రీ ఈశ్వరనాయక్, శ్రీ కృష్ణనాయక్ గార్లపు నిన్న నెరీ 3 నెలల కఠినశిక్ష మొదటివారికి రూ 25 రెండవవారికి రూ 10 జరిమానాలు విధింపబడెను. (స్వ. వి)

జ॥ కైపా సుబ్రహ్మణ్యశర్మగారికి 6 నెలల కఠినశిక్ష

నంద్యాల, ఫిబ్రవరి 11:— ఆంధ్రకాంగ్రెసు వర్జింపకమిటీ సభ్యుడును, పల్లాసత్యాగ్రహకమిటీ అధ్యక్షుడైన జనుడు, పత్రికా రచయితల సంఘాధ్యక్షుడునగు డా॥ కైపా సుబ్రహ్మణ్యశర్మగారు నిన్న గాంధిచౌకులో సత్యాగ్రహం చేసినందుకు 6 నెలలు కఠినశిక్ష రు 150 జరిమానా దానిని చెల్లించని యెడల మరి 3 నెలలు శిక్ష విధించబడిరి. వారికి బి తరగతి ఇవ్వబడెను. శ్రీమతి కైపా లక్ష్మీదేవమ్మగారికి 3 నెలల కఠినశిక్ష బి తరగతి విధింపబడెను. (స్వ. వి.)

జబ్బు నయమైనతరువాత ప్రతిదినము "ఓవల్‌టిన్" పుచ్చుకొని తిరిగి మీ ఆరోగ్యమును బలమును సంపాదించుకొనుడు. దాని రుచికి మీ రానందింతురు. నీరసమైన మీ శరీరమును, దాని స్వతస్సిద్ధమగు బలప్రదమైన పోషణచే బలపర్చును, మీపరిశ్రమలను బలపర్చును, క్రొత్తబలమును చేకూర్చి మరియు సుఖముగా మంచి నిద్ర పట్టునట్లు చేయును.

"ఓవల్‌టిన్" శ్రేష్ఠమైన ప్రకృతిసిద్ధమగు ఆహారము. ఆరోగ్యమునకు దానిని ప్రతిదినము సేవించుడు. ఇతర పానీయములు చూచి మోసపోకుడు

ఓవల్‌టిన్
OVALTINE
ఆరోగ్యకరమైన పానీయము

డిస్ట్రిబ్యూటర్లు: గ్రహాన్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్., బొంబాయి, కలకత్తా, మద్రాసు, కరాచీ, రంగూన్.

"ఓవల్‌టిన్" బిస్కట్లు:—కొద్ది "ఓవల్‌టిన్" బిస్కట్లు వాడిచూడుడు. రుచిగా నుండును. త్వరలో జీర్ణమగును. బలము చేకూర్చు ఆ బిస్కట్లు శ్రేష్ఠమైనవి. పాల, 4 బ్రెడ్డులు మరియు 8 బ్రెడ్డుల స్యాండ్విచ్‌గాను ఒక పౌను టిన్నులుగాను అమ్మబడును.

OV/26/40

బిడ్డల తల్లులు సత్యాగ్రహము చేయరాదు

శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మగారికి గాంధీమహాత్ముని జవాబు

తెనాలి, ఫిబ్రవరి 11:— తెనాలిలో సుప్రసిద్ధ దేశసేవకురాలును, గత సత్యాగ్రహమునందు 1 సంవత్సరం జైలులోనుండి 500 రూపాయిల జరిమానా చెల్లించి తదాది గాంధీమహాత్ముని ఆదేశానుసారం అస్పృశ్యతా నివారణకై పాటుబడుచు తెనాలిలో హరిజనశాలనీ శ్రద్ధానంద హరిజనపాఠశాలను స్థాపించి అనుదినము తదభివృద్ధికై పాటుబడుచున్న శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మగారు సత్యాగ్రహము గావించుటకు అనుమతి నిమిత్తం గాంధీమహాత్మునికి వ్రాయగా, గాంధీమహాత్ముడు శ్రీమతి తాయారమ్మగారికి నంటిబిడ్డల తల్లులను జైలునకు బంపుట అసంభవమనియు, పూర్వపు సత్యాగ్రహమునకును యిప్పటి సత్యాగ్రహమునకును భేదము కలదనియు, ప్రస్తుతము నిర్మాణ కార్యక్రమమును జేయవలెననియు జవాబొసంగిరి. (స్వ. వి.)

అనంతపురం

అడ్వకేటు టి. చంద్రశేఖరరెడ్డిగారి అరెస్టు

అనంతపురం, ఫిబ్రవరి 11:— అనంతపురములో అడ్వకేటుగానుండిన శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి బి. ఎ. బి. యల్. గారు 10 వ తేదీన ఈ తాలూకా తరిమెల గ్రామములో సాయంకాలం నాలుగు గంటల సమయమున సత్యాగ్రహమొనర్చి యుద్ధవ్యతిరేక వాక్యము లుచ్చరించిరి. సింగనమల స్పెషల్ పోలీసువారు అరెస్టుచేసుకొని అనంతపురమునకు తీసుకొనివచ్చిరి. సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారు ధర్మపరం క్యాంపులో నుండుటచే ఈదినం 10 గంటలకు సత్యాగ్రహిని అచటికి తీసికొనిపోయిరి. డిస్ట్రిక్ట్ కలెక్టరుగారు విచారణచేయక 16 వ తేదీవరకు రిమాండులో నుంచవలసినదిగా ఉత్తరువు చేసిరి. వారిని మరల మధ్యాహ్నం జైలుకు ఇచటికి తీసికొనివచ్చి సబ్ జైలులో నుంచియున్నారు.

ఎ. క్లాసు ప్రిజనర్ శ్రీ రాఘవాచార్యుల గారును, బి. క్లాసువారగు కె. వి. రామకృష్ణారెడ్డిగారును, టి. ఆదినారాయణరెడ్డిగారును ఇంకా సబ్ జైలులోనేయున్నారు. రామకృష్ణారెడ్డిగారు గడచిన నెల 18 వ తేదీ శిక్షింపబడిరి. (స్వ. వి.)

మన్నవగ్రామ సత్యాగ్రహులు

పుష్పగిరిపాలెం, ఫిబ్రవరి 11:— మన్నవగ్రామములో 10-2-41 వ తేదిన సత్యాగ్రహముచేసిన శ్రీపెద్దరాజు నరసింహారావుగారిని పోలీసువారు అరెస్టుచేయనందున, వారు వరుసగా దొడ్డపులూరి, కొత్తపాలెంలో సత్యాగ్రహ సంబంధమైన యుద్ధవ్యతిరేక కేకలు నిడుచు, మాగ్రామమునకు నిచ్చేసిరి. మాగ్రామములోకూడా యుద్ధవ్యతిరేక కేకలు వేసిరి. యింటికి పోలీసువారు ఎవరును రాలేదు. అరెస్టుచేయలేదు. తరువాత వారు దొడ్డవారిపాలెమువైపుగా వెళ్లిరి. అచట గూడా యుద్ధవ్యతిరేక కేకలువేసి, తరువాత పొందూరుగ్రామము చేరుచు రని తెలియుచున్నది. (ఒ. వి.)

చల్లాడు

శ్రీయుతులు చలవాది పుల్లయ్య, సోమిశెట్టి వెంకట గురువులుగార్లు అరెసు కాలేదు.

గుంటూరు, ఫిబ్రవరి 11:— శ్రీ చలవాది పుల్లయ్యగారు ఇచ్చటనుండి ఒక మైలుదూరములోని జంగమేశ్వరపురంలోను, సోమిశెట్టి వెంకట గురువులుగారు రెండు మైళ్లదూరములోని రెంటచింతలలోను సత్యాగ్రహము గావించిరి. పోలీసువారు వారిరువురిని ఇంతవఱకు అరెస్టుచేయలేదు. పుల్లయ్యగారు గురజాల వెంటనే వచ్చి ముఖ్యస్థానములలో యుద్ధవ్యతిరేక వాక్యములు పల్కి సత్యాగ్రహము గావించిరి. కాని అరెస్టు పోలీసువారు చెయ్యలేదు. వీరు చుట్టుప్రక్కల గ్రామములలో సత్యాగ్రహము చేయుదురని తెలియుచున్నది. (స్వ. వి.)

తిమ్మనచర్ల

తిమ్మనచర్ల, ఫిబ్రవరి 11:— అనంతపురం జిల్లా పురభరొండ గ్రామములో సత్యాగ్రహముచేయగా అరెస్టు చేయనందున సత్యాగ్రహులు శ్రీ బాలన్న (హరిజన్) డి. కుమారస్వామి, జె. రామలింగయ్య శ్రేష్ఠిగార్లు శ్రీ మహాత్మా గాంధిగారి ఆజ్ఞప్రకారం కాలి నడకచేత ఢిల్లి ప్రయాణమై పోవుచూ పల్లెలు మీదుగా తిరిగి నిన్నటి దినం మా గ్రామము నిచ్చేసిరి. నిన్నటిదినం సాయంత్రం 5 గంటలకు మా గ్రామమునందు వ్యుదు సత్యాగ్రహులును మూడు వేళ్లేరు ప్రాంతములలో అనగా బైల్వేకాలనీలలోనూ, సత్యనారాయణపేట, మెయిన్ బజారులోనూ యుద్ధ ప్రతికూలకేకలు వేయుచు సత్యాగ్రహ మొనర్చిరి. ఈ గ్రామమున సత్తి డిప్యూటీ కలెక్టరుగారు క్యాంపువేసి వున్న ట్రావెలర్స్ బంగళా యెదుట కూడ సత్యాగ్రహ మొనర్పబడెను. ఎవరిని అరెస్టు చేయలేదు. ఒ. వి.

శ్రీ అనవల్లి సుబ్బరామరెడ్డిగారు

మరల అరెస్టు చేయబడుట

గూడూరు, ఫిబ్రవరి 11:— ఈ దినము ఉదయము 8-30 గంటలకు గూడూరు చిన్న రామస్వామి మందిరం మీద శ్రీ సుబ్బరామరెడ్డిగారు మరల సత్యాగ్రహము చేసిరి. తక్షణం పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరువారు శ్రీ రెడ్డిగారిని అరెస్టుచేసిరి. శ్రీ రెడ్డిగారు పోయిన నెల తే 22 దిన సత్యాగ్రహ మొనర్చినపుడు తే 29 దిన గెలిటీగారు 1000 వేయిరూపాయలు జుల్మానా విధించి యుండిరి. జుల్మానా ఇంకను వసూలు కాలేదు. సుబ్రహ్మణ్యంగారు శ్రీరంగాచారిగారు సత్యాగ్రహ పరామర్శ చేసిరి. గెలిటీగారు గూడూరుపేట మకాంలో నున్నందున శ్రీ రెడ్డిగారిని గూడూరు సబ్‌జైలులో రిమాండుచేయనున్నారు. (స్వ. వి.)

మండపేట

మండపేట, ఫిబ్ర 9:— నిన్న ఉదయం 9 గంటలకు మండపేట పడులైటు సత్యాగ్రహంచేసిన శ్రీ నంగూరి సత్యనారాయణమూర్తి (మేకహాడు) గారిని పోలీసువారు అరెస్టుచేయలేదు. సత్యాగ్రహి పూరువిడచి 5 లేక 6 ఫర్లాంగులు మారుమువెళ్ళిన తర్వాత మండపేట పోలీసు స్టేషను పోలీసుహెడ్ కనిస్టేబులున్ను, సైకిళ్లపై జేడ్రెస్ మీద సత్యాగ్రహిని కలుసుకొని పూరు, పేరు కనుక్కొని వ్రాసుకొని పోయిరి. సత్యాగ్రహి తాపేశ్వరము మొదలగు గ్రామాలవెంబడి యుద్ధప్రతికూల నినాదములచేయుచు వెళ్లుచున్నటుల తెలియుచున్నది. ఒ. వి.

నరసాపురం

ఫిబ్రవరి 11:— జాయింటు మేజస్ట్రేటు గారికి నోటీసు యిచ్చి నిన్న సాయంత్రం 5 చుపాలెంలో శ్రీయుత కొప్పాడి సూర్యనారాయణగారున్ను, యీరోజు ఉదయము 9-30 గంటలకు పోస్టాఫీసు ఎదుట మెయిన్ రోడ్డుమీద శ్రీయుత లింగంశెట్టి సుబ్బారావుగారున్ను యుద్ధవ్యతిరేక ప్రచారము జేసిరి. ఇంతవరకున్ను యిద్దరుకూడా అరెస్టు కాబడలేదు. ఇద్దరును ఆ స్థలములయందు మాత్రమేగాక ఊరంతయు సుబ్బయ్యగారోడ్లనుండా యుద్ధవ్యతిరేక ప్రచారము గావించి యుండిరి. ఇద్దరిని పోలీసువారు అరెస్టు చేయలేదు. (స్వ. వి)

పల్నాడు

శ్రీవుల్లి వెంకట్రామయ్యగారి అరెస్టు

నరజాల, ఫిబ్రవరి 11:— పల్నాడు తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంటు, శ్రీ వుల్లి వెంకట్రామయ్యగారు నిన్న ఉదయం మాచెర్లలో సత్యాగ్రహము గావించిరి. మా చెర్ల పోలీసు ఇన్‌స్పెక్టరుగారు వారిని వెంటనే అరెస్టుచేసి నర్సారావుపేట సబ్ విచారణకు గాను రాత్రి తీసుకొనివెళ్లిరి. శ్రీ కాశీవర్ధుల శేషయ్యగారి అరెస్టు

పల్నాటి తాలూకాలో సుప్రసిద్ధ కాంగ్రెస్ వాదులైన శ్రీకాశీవర్ధుల శేషయ్యగారు ఈరోజు ఉదయం స్థానిక శ్రీనాథ గ్రంథాలయము ముందు యుద్ధవ్యతిరేక వాచకములు పఠించుచు సత్యాగ్రహము గావించిరి. నరజాల సబు ఇన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసి సబు జైలులో నుంచిరి. విచారణకు రేపుదయం నర్సారావుపేట తీసుకొనిపోవుదురని తెలియుచున్నది.

పల్నాడుతాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులైన శ్రీ వుల్లి వెంకట్రామయ్యగారు నిన్న మాచర్ల గ్రామంలో ఉదయం 10 గం॥ సత్యాగ్రహ మొనరించినందున యీరోజు యిచ్చటి డిప్యూటీ కలెక్టరుగారు విచారించి వారికి 1 నెల కఠిన శిక్ష విధించి పి. క్లాసులో నుంచిరి. ఆకారణమున వారిని మాచర్ల సబు జెయిలులో యీమాసము రోజులు ఉంచుదురు. (స్వ. వి.)

ఏలూరు

శ్రీ కోటరాములుగారి అరెస్టు

ఫిబ్రవరి 11:— పశ్చిమ గోదావరిజిల్లా 3 వ సత్యాగ్రహుల జాబితాబాపట్లు సత్యాగ్రహులలో ప్రప్రథమమున నేటి మధ్యాహ్నం శ్రీకోట రాములుగారు పెద్దబజారునందు సత్యాగ్రహము చేయగా అరెస్టుచేయబడిరి. సబుడివిజనలు మేజస్ట్రేటుగా దూరియందు లేని కారణమున వీరినికూడ రిమాండునందుంచిరి. (స్వ. వి)

భీమవరం

భీమవరం, ఫిబ్రవరి 11:— నిన్నటి రోజున, భృంగవృక్షం గ్రామంలో శ్రీ కలిదిండి సత్యనారాయణరాజుగారు సత్యాగ్రహం చేసినందుచేత వారితోపాటు వీరవాసరం పోలీసువారిచే అరెస్టుకాబడిన శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు (తాలూకా కాంగ్రెసు సంఘ కార్యదర్శి)గారు మరి కొందరిని నిన్న సాయంకాలం 6 గంటలవరకు పోలీసువారి ఆధీనంలో వుంచుకొని, సత్యాగ్రహిని రప్పమిగతావారిని హెచ్చరించి వదలివేసి. సత్యాగ్రహిని భీమవరం సబ్ డివిజనలో మాజిస్ట్రేటుగారి ఎదుట యీనాడు హాజరుపెట్టరని అధికారిత్యా యిప్పుడే వార్త వచ్చినది. (స్వ. వి.)

ఆచార్య రంగా అరెస్టు

—(*)—

అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన

అధ్యక్షులు త్రోసివేయుట

భారత అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానం

ఢిల్లీ, ఫిబ్రవరి 12:— "భారత అసెంబ్లీ సభ్యుడైన ఆచార్య రంగా లేక గోగినేని రంగనాయకులు గారు తిరుచినాపల్లినుంచి భారత అసెంబ్లీ సభ నిమిత్తం నిన్న ఢిల్లికి వస్తూవుండగా తిరుచునాపల్లి రైలుస్టేషనులో రంగాగారిని పోలీసువారు నిలిపివేశారు. గనుక దీనిని గురించి చర్చించడానికి యీ సభను అడ్జర్నము చెయ్యవలెను అనే తీర్మానమును యీనాటి ప్రాద్దున్న భారతఅసెంబ్లీసభలో గోవింద దేశముఖుగారు ఉపపాదించారు.

"మదరాసుగవర్నమెంటువారి ఉత్తరువు ప్రకారం పోలీసువారు తన్ను తిరుచునాపల్లి జంక్షనులో నిలిపివేశారని రంగాగారే నాకక్కడనుంచి రంతివార్త నుపంపారు. నిజమేనా?" అని అధ్యక్షు డడిగాడు.

"ఇది నిజమే" అని దేశముఖుగారన్నారు.

"దేశరక్షణశాసనము యుద్ధం నిమిత్తం భారత అసెంబ్లీసభలోనే మొదట ఆమోదించబడెను. యిది రాష్ట్రీయ దొరతనం వారికి సంబంధించిన మామూలు క్రిమినలు లాంటిదికాదు. ఈ చట్టం క్రింద రాష్ట్రీయ దొరతనంవారు చర్య జరిపినా దాని బాధ్యత సెంట్రలు గవర్నమెంటుదే అని ఎన్. ఎం. జోషీగారన్నారు.

"జోషీగారి వాదమును నే నంగీకరించజాలను; గనుక యీఅడ్జర్నమెంటు తీర్మానమును వుపపాదించగూడదు." అని అధ్యక్షుడు చెప్పాడు. (అ. ప్రె.)

దేశరక్షణ నిబంధనలక్రింద తిరిగి నిర్బంధము

తిరుచినాపల్లి, ఫిబ్రవరి 11:— కేంద్ర అసెంబ్లీసభ్యుడు శ్రీ యన్. జి. రంగాగారిని శిక్షాకాలం పూర్తిఅయినందున యీవాళ మధ్యాహ్నం సెంట్రలు జెయిలు నుంచి విడుదల చేయబడిరి.

తాను ఢిల్లీ అసెంబ్లీసభలో హాజరగుటకు వెళ్లుచున్నట్లు శ్రీ రంగాగారు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి.

తరువాత పోలీసులు శ్రీరంగాగారివద్దకు వచ్చి వారిని వేలూరులోనే నిర్బంధించి యుంచవలసినట్లు ఉత్తరవుల దని తెలిపిరి. ఇట్లు తన్ను తిరిగి నిర్బంధించుట అసెంబ్లీ సభ్యుని హక్కులకు భంగం కలిగించినట్లగుచున్నదనియు, ఢిల్లీ అసెంబ్లీకి వెళ్లుచున్నప్పుడు సభ్యుని అరెస్టుచేయుటకు నిబంధనల ప్రకారం హక్కు లేదనియు శ్రీ రంగాగారు నుడివి తన్ను అసెంబ్లీకి హాజరు కాకుండా ఆటంకపరుస్తూ నిర్బంధ ఉత్తరువు గావింపబడినందుకు ఆక్షేపణదెలుపుచూ తంతివార్తలను మదరాసుప్రభుత్వ ప్రధానకార్యదర్శికి, ఢిల్లీ అసెంబ్లీ అధ్యక్షునికి, గవర్నరు జనరలుకు పంపిరి. (అ. ప్రె.)

గంటూరు

శ్రీ డాక్టరు తాడేపల్లి చిదానందంగారి అరెస్టు

గుంటూరు, ఫిబ్రవరి 11:— గుంటూరు పట్టణములో సుప్రసిద్ధ డాక్టరును, కాంగ్రెసు వాదులును అయిన శ్రీ డాక్టరు తాడేపల్లి చిదానందంగారు ఈ ఉదయం 9-35 నిమిషములకు కొత్తపేటలోని రత్న సినీమాహాలువద్ద సత్యాగ్రహ మొనర్చిరి. వారిని పోలీసువారు అరెస్టుచేసి సబ్ జైలులో నుంచిరి. వీరి విచారణ 15 వ తేదీన జరుగునని అనుకొనుచున్నారు.

సత్యాగ్రహులను రిమాండులో నుంచి విడుదల చేయుట

ఈ నెల 4 వ తేదీన నేమూరు గ్రామంలో సత్యాగ్రహ మొనర్చిన గుంటూరు తాలూకా కాంగ్రెసు సంఘ సహాయకార్యదర్శి గుంటుపల్లి బ్రహ్మం నరసింహము గారిని పోలీసువారు అనాడే అరెస్టుచేసి ఈ వారంరోజులు రిమాండులో నుంచి నేడు విడుదల చేసిరి.

శ్రీ పువ్వాడ మృత్యుంజయరావుగారి అరెస్టు

గుంటూరులో గొప్ప పొగాకు వ్యాపారస్థులైన శ్రీ పువ్వాడ మృత్యుంజయరావుగారు ఈ ఉదయం 9-25 గంటలకు శ్రీ సన్యకాపరమేశ్వరీ దేవాలయం కెదురుగా సత్యాగ్రహ మొనర్చిరి. వారిని వెంటనే పోలీసువారు అరెస్టుచేసి సబ్ జైలులో నుంచిరి.

వీరిని అరెస్టుచేసిన వెంటనే సుంకర బలరామమూర్తి అనువతరు అదే ప్రదేశములో సత్యాగ్రహ మొనర్చెను కాని ఆతనిని అరెస్టు చేయలేదు.

తూ॥ గో॥ జిల్లాలో సత్యాగ్రహము

అరెస్టులు—శిక్షలు వివరాలు

జిల్లా కాంగ్రెసు నివేదిక

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, ఫిబ్రవరి 10:— తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ మండపాక రంగయ్యనాయుడుగారు జిల్లావారికి హెచ్చరికను యీవిధముగా పత్రికాముఖమున తెలుపుచున్నారు:—

గాంధిమహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభించిన దాది 29-11-40 తేదీనుండి 8-2-41 తేదీకి తూర్పుగోదావరిజిల్లాలో వివిధతాలూకాలందును ఏజన్సీయందును 105 గురు కాంగ్రెసు సభ్యులు సత్యాగ్రహము చేసిరి. వారిలో 95 గురకు శిక్షలు వేయబడెను. రెండువారములనుండి 18 నెలలవరకు కారాగారవాసశిక్షలు విధించబడెను. జుల్మానాలు రూ 10 నుండి రూ 1,000 వరకు విధించబడెను. 8 గురు సత్యాగ్రహులు విచారణలేకుండ సబ్ జైళ్లలో నుంచబడిరి. ఒక సత్యాగ్రహి పోలీసువారిచే అరెస్టు చేయబడి మేజిస్ట్రేటు చే విడుదల చేయబడెను. ఒక సత్యాగ్రహి గ్రామగ్రామములు దిరుగుచు ప్రచారము చేయుచు ఢిల్లీముఖముగా నడచుచున్నాడు.

జిల్లాలోని సబ్ జైళ్లసూపరింటెండెంట్లు జైలుకోడ్లుప్రకారముగా రిమాండులోనున్న సత్యాగ్రహులైదీలకు పోకర్యములు చేయుట లేదనియు, బయటనుండి భోజనము గాని, కట్టు బట్టలుగాని ఆ ఖైదీల బంధుమిత్రులు యివ్వబోయినపుడు యివ్వనీయలేదనియు, జైళ్లలోని కొందరికి రూల్సు ప్రకారము భోజన మిచ్చుట లేదనియు, బంధుమిత్రులతో మాట్లాడనిచ్చుట లేదనియు, పంగనూకక ఒక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు యివ్వనిచ్చుటలేదనియు, నాకు రిపోర్టులు వచ్చుచున్నవి. సత్యాగ్రహులు స్వయంపాకము చేసికొనలేనివారగుటచేత భోజనము లేకుండ నుంచబడుచున్నట్లు అర్థమగుచున్నది కాబట్టి వారికి జైలులో భోజనము ఏర్పాటు చేయకపోవుటయు, బయటనుండి భోజనము యివ్వనివ్వకపోవుటయు తటస్థించుచున్నది. అంతేకాక మేజిస్ట్రేట్లు యీ సత్యాగ్రహులను యిట్టి శిక్షలకు పాలుచేసి పెక్కురోజులు రిమాండుచేయుచున్నారు.

తాడిపర్తి

శ్రీ పోలా వెంకటరత్నంగారికి శిక్ష

తాడిపర్తి, ఫిబ్రవరి 11:— శ్రీ పోలా వెంకటరత్నము ఈవూరిలో ఇరువరలో కొంతకాలము మ్యునిసిపల్ పేరు మీదుగా పని చేసియుండిరి. వీరు నిన్నటిదినం సాయంత్రం 5 గంటలకు జంగారెడ్డిగూడెం వద్ద యుద్ధప్రతికూలవాక్యములను 3 మార్లు పుచ్చరించిరి. సబు ఇన్స్పెక్టరుగారు రత్నంగారిని అరెస్టు చేయలేదు. రరువాత రాత్రి 11 గంటలకు పోలీసువారు రత్నముగారిని అరెస్టుచేసి డెప్యుటి మాజిస్ట్రేటు యెదుట హాజరుపెట్ట నుద్దేశించి తీసుకొని పోయినారు.

ఈ దినం డిప్యుటి మాజిస్ట్రేటుగారు శ్రీ పోలా రత్నముగారిని విచారించి, 6 నెలలు శిక్ష 500 రూపాయలు జుల్మానా, ఎక్లాసు యిచ్చిరి. (స్వ. వి)

8 అణాలు అపరాధము

చిత్తూరు, ఫిబ్రవరి 11:— 30-1-41 తేదీన సత్యాగ్రహము చేసినందున అరెస్టుకాబడి రిమాండులో నుంచబడిన కే. ఆర్. గంగాధరమను యువకుడు నిన్నటి రోజున డిప్టీ మాజిస్ట్రేటు సయ్యద్ అహమ్మద్ గారియెదుట హాజరు పెట్టబడెను.

మాజిస్ట్రేటుగా రితనిని కొన్నిప్రశ్నలడిగి 8 అణాలు అపరాధమును విధించిరి. కోర్టులో హాజరైనవారిలో నొకరు అపరాధమును చెల్లించినందున ముద్దాయి నింటికి పొమ్మని యుత్తరువుచేసిరి. (స్వ. వి.)

అత్యుత్తమమైన
వజ్రములకు
నవనాగరక ఆభరణములకు
నమ్మకమైన స్థలము.
'బాపలాల్'
"రామకోటి" బిల్డింగ్
రత్తన్ బజారు
సార్కు టౌన్, మదరాసు.
మా షాపు ఆదివారములలో
మధ్యాహ్నము 1 గంటవరకు
తెరచియుండును.

మద్రాసు, ఫిబ్రవరి 11:— శ్రీ. శ్రీనివాసను ఐ. సి. యస్. గారు, రాజమండ్రి సబుకలక్టరు గారు జిల్లాకలక్టరుగా మార్చబడిరి.



కొడక్ ఫిల్ము
అనిచేకనేత్రమైన ఫిల్ము
ఫిల్ము
కోడక్ లిమిటెడ్ (ఇంగ్లాండునందుస్థాపితం)
బొంబాయి—కలకత్తా—లాహోరు—మద్రాసు

శ్రీ సుబ్బరామయ్యగారికి 3 నెలలు శిక్ష

హాంటురోడ్డులో సత్యాగ్రహం అరెస్టు

చెన్నపురి, ఫిబ్రవరి 12:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యాలయ మేనేజరు అయిన శ్రీభాగవతుల సుబ్బరామయ్యగారు నేడుదయం హాంటురోడ్డులో మహాజనసభా భవనము ఎదుట 9-30 గంటలకు సత్యాగ్రహముచేసి యుద్ధవ్యతిరేక కేకలు వేసినందులకు అరెస్టు చేయబడిరి. చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు అబ్బాస్ అలీ గారిచే 38 (5), 34 (6) భారత రక్షణ నిబంధనల క్రింద మూడుమాసములు కఠినశిక్ష విధింపబడిరి. సి. క్లాసునిచ్చిరి.

ఉదయం సత్యాగ్రహంచేసిన శ్రీ న్యాయపతి నారాయణమూర్తి బి. జగన్నాథదాసు, శ్రీ బొమ్మశేషారెడ్డి, కీగం. హనుమారెడ్డి గారలు, కార్యాలయోద్యోగులు జె. బి. కర్మ, శ్రీ జే. సదానందం, ఆర్. ఆర్. దళవాయి గారలకేడిరి. సుబ్బరామయ్యగారికి పుష్పగుచ్ఛములు సమర్పింపబడెను. పోలీసు అధికారులచే జెంటనే అరెస్టు చేయబడి కోర్టునకు గొంపోబడిరి. తాము నేరము చేసినట్లు ఒప్పుకొనిరి. మేజస్ట్రేటు పయిశిక్షను విధించిరి.

శ్రీ సత్యాగ్రహి అరెస్టు

శ్రీ మణి బి. కె. నేనులక్ష్మమ్మ గారు తిరువణ్ణియారు హైరోడ్డులో సత్యాగ్రహమొనర్చినందులకు అరెస్టుగావింపబడి చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే కోర్టు వారు లేచువరకు శిక్షను రూ 250 జరిమానాను విధించిరి. 'ఎ' క్లాసునిచ్చిరి.

మరి ఇద్దరకు శిక్షలు

బి. పి. రాజగోపాల నాయుడుగారు మైలాపూరులోను, శ్రీ కృష్ణమూర్తిగారు పరవాకంలోను సత్యాగ్రహము చేసినందులకు అరెస్టుగావింపబడి మూడేసిమాసములు కఠిన శిక్షయు, సి. క్లాసును ఒసంగబడిరి.

విజయనగరం వర్తకసంఘం

విజయనగరం వర్తక సంఘమునకు భవనం నిర్మించుటకై సేటు మంగామలు నొసంగిన స్థలంలో సంఘ కార్యదర్శిగారు కృతజ్ఞతతో ప్రకటించుచున్నారు.

ఆధినివేశ ప్రతిపత్తి వాగ్దానం:

వైస్రాయి క్రొత్త మంత్రివర్గం

పార్టీ సంబంధంలేని ప్రముఖులు

వైస్రాయి మంత్రులుగా సూచింపబడుట

వైస్రాయికి కొందరు ప్రముఖుల పేర్లు సూచింపబడెను

కలకత్తా, ఫిబ్రవరి 11:— ఏర్పడనైన పార్టీలతోను సంబంధంలేని కొందరు భారతీయ ప్రముఖుల పేర్లు వైస్రాయి మంత్రివర్గములో చేర్చుకోబడు నిమిత్తమై వైస్రాయికి సూచింపబడెనని యు, వైస్రాయికి ఆ పేర్లు జాబితాలుచేయబడెననియు, కలకత్తాలోని "టెలిగ్రాఫ్" అను పత్రిక యొక్క విలేఖరి వ్రాయుచున్నాడు.

(1) సర్ సికందరు హయాతుఖాను (సైనికశాఖకు) (2) సర్ ఎస్. రాధాకృష్ణను (విద్యాశాఖకు) (3) సర్ ఎమ్. విశ్వేశ్వరయ్య (పారిశ్రామికశాఖకు) (4) సర్ సుల్తాను అహమ్మదు (5) సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు (6) సర్ మీర్జా ఇస్మాయిల్ యితర శాఖలకు నియమింపబడవలెను.

అయితే, యుద్ధానంతరం ఒక్క సంవత్సరంలో ఇంకిరూపు రాష్ట్ర అభిలాషే ప్రతిపత్తి యొసంగబడునని అభయహస్త నిచ్చినయెడల వైస్రాయి పదవులను స్వీకరింపగలరు. వారు మంత్రిపదవులను స్వీకరించినయెడల కాంగ్రెసు సభ్యులు, ముస్లిం సమితియున్ను మరి అభిప్రాయాన్తరమును సూచింపకుండుదురు. (యు ప్రె)

డిటిన్యూలచూచువిధము

మదరాసు, ఫిబ్రవరి 12:— ప్రభుత్వమువారు యిట్లు ప్రకటించుచున్నారు:—

జేలురు సెంట్రలు జెయిలులో నున్న డిటిన్యూలను చూడగోరువారు ఎవరికి దరఖాస్తుపెట్టవలెనను విషయమున కొన్ని అపోహలున్నట్లు తెలియవచ్చెను. ప్రభుత్వమువారి ప్రధాన కార్యదర్శి అనుమతి లేనిది ఎవ్వరు చూచుటకు వీలులేదు. దరఖాస్తుఫారములు వారికార్యాలయమునందే దొరకును.

లాము గోవిందదాసుగారు రేపు 13 వ తేదీ సాయంకాలం 5 గంటలకు రాయపేటలో స్వగృహమందు లాము సుందరకృష్ణదాసు దినము సందర్భమున విందుచేయుదురు. శ్రీయుత ధర్మసూర్చి పలువురు ఉపన్యసింతురు.

గవర్నరుగారు

మదరాసు, ఫిబ్రవరి 12.— మదరాసు గవర్నరుగారు సంచారము ముగించి నేడుదయం వచ్చిరి.

నేడు వారి అధ్యక్షతను అధ్యాపకులసభ జరిగెను. గవర్నరుగారు రేపు ఢిల్లీ బాయెదరు.

బోసుగారు 15 వ తేదీన ఢిల్లీ జైళ్లెదురని తెలియుచున్నది.

సవరణ

8-2-41 శనివారము మొదటిపుటలోని "ది లిబ్రేరియన్ కెమికల్ వర్క్స్" ప్రకటనయందు మద్రాసు సోల్ జెనరలు "R. S. రాజన్

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, ఫిబ్రవరి 11:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ఇండియన్ వాటాలు తప్ప తతిమవాటాల ధరలు సామాన్యముగా నుండెను. గిల్టు ఎడ్జ్‌లపైన నిలుకడతో నుండెను. పారిశ్రామిక వాటాలు పైకి పట్టాలు నూనెల పైలు మందంగా నుండెను. హాలోస్ట్రీస్ వ్యాపారం మందంగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

లండను, ఫిబ్రవరి 11:—

	కడపటి ధర	నేటిధర
వెండి మేజరు	23-5/16	23-5/16
నాయిదా	23-1/4	23-5/16
బౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, ఫిబ్రవరి 11:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పౌ 68½	68½
కాన్‌సోల్సు 2½%	పౌ 77¾	77¾
కన్వర్షనులోను 3½% 1961	104⅝	104⅝
యుద్ధపత్రములు 3¼ 1952	పౌ 103⅝	103⅝
ఫండింగులోను 4% 1960/90	113¾	113¾
విక్టరీ బాండ్లు 4%	పౌ 110¾	110⅞
చార్టర్డు బ్యాంకి ఐ.ఎ.అండ్.సి.	8-7/8	8-3/4
ఈస్టరను బ్యాంకు	పౌ 5⅛	5⅛
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	80/-	78/-
నేమనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	31¾	31¾

ex-div

లండను మారకము

లండను, ఫిబ్రవరి 11:—

	కడపటిధర	నేటిధర
తంతెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు 4.03½	టు 4.03½
లండను - ప్యారిసుకు	—	—
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, ఆమ్స్టర్‌డామ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బుడాపెస్టు	17 30/17.40	17.30/17.40
,, బొంబాయి(కొ)	1/5-31-32	1/5-31/32
,, బొంబాయికి (ది)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 11:—

	కడపటిధర	నేటిధర
మార్చి 1941	10.39	10.36
మే	10.37	10.33
జూలయి	10.25	10.21
అక్టోబరు	9.76	9.76
మధ్యరకము } 7/8 Staple		
హోజరు } 15/16 ,,	10.94	10.91

March(Highost) 10.40 at 10.42 A.M

,, (Lowost (10.34 at 2.56 P. M

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఫిబ్రవరి 11:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండను మీద	4.03	4.03

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు స్థిరంగా నుండెను. స్టీల్సు, టెక్సుటైల్సు ధరలు ఎక్కువగా నుండెను. 3½% జి. పి. బెల కూడా హెచ్చెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ (ఏప్రిల్-మే 1941)	190-8-0
,, (జూలై-ఆగస్టు)	194-0-0
ఉమ్రా మార్చి	152-8-0
,, మే	154-8-0
,, జూలై	157-8-0
బెంగాల్ మార్చి	124-8-0
,, మే	126-4-0
బ్రోచ్ (ఏప్రిల్-మే) అత్యధికధర	193-8-0
,, అత్యల్ప ధర	190-0-0

దూదిధర తెప్పకంగా ప్రారంభమై వ్యాపారమాంద్యంవల్ల మరింత తగ్గెను. తరువాత దేరం హెచ్చినందున ధర పెరిగి ముగింపువేళకు స్థిరంగా నుండెను.

చెన్నపురి ధరలు

మదరాసు, ఫిబ్రవరి 12:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 17-29/32
బి. సి. రేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు	17-31/32
డిటో డిటో	18-3/32
బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసముల నాయిదా 18¼ పెన్నీలు జనవరి	
స్టెర్లింగ్ డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు	
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు	
షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 21¼ లు 100 డాలరులకు	
జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి, రు 81¼ లు ఎన్నలకు (నాణెము) 100	
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55⅛ గిల్డర్సు 100 రూపాయలకు	
లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు	
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 3%	
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%	

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

	రు. అ. పై	
2¾% ఋణము	1948-52	97-4-0
3% ,,	1963-65	94-3-6 94-10-0
3% ,,	1941	101-0-0
3% ,,	1951-54	99-0-0
3% డిఫెన్సు ఋణము	1946	101-0-0
3½% జి. పి.		95-12-0 96-0-0
3½% ఋణము	1947-50	102-10-0
4% ,,	1943	104-10-0
4% ,,	1960-70	108-6-0 108-12-0
4½% ,,	1955-60	113-8-0
5% ,,	1945-55	112-7-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము	1952	97-8-0
3% ,,	1953	97-8-0
3% ,,	1959	95-4-0 95-6-0

మైసూరు ప్రభుత్వము

3% ఋణము	1955-61	103-8-0 103-12-0
3½% ,,	1951-58	107-8-0
4% ,,	1953-63	115-8-0
5% ,,	1955	126-8-0
5½% ,,	1941-51	103-0-0 104-0-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము	1956-61	103-4-0
5% ,,	1943-53	105-4-0
5¼% ,,	1956	103-8-0

వేరుసెనగలు

చెన్నపురి ఫిబ్రవరి 12:—

(351 పౌ॥ బాలీ 1-కి ఎక్సు కోస్తాగెడ్డింగులు)

మెషిక్‌పట్టు ఆఫీసురకం	20-12-0 20-15-0
స్థానిక రకం డూ	20-0-0 20-2-0

గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాంక్షి 500 పౌనులు గలది 1-కి) పొందుచ్చేరి అందు కడలూరు కడప, పార్దుటూరు రెడి 45-8-0 46-0-0

తెక్కురకం 48-8-0 49-0-0

పెంకాయనూనె కాంక్షి కొచ్చిరకము 500 పౌనులు గలది వల

కొలాంబో	59-8-0	60-0-0
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సు పెల్లరు		
ఫర్ ఇంగ్లీషు కాంక్షి 500 పౌనులు గలది		68-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 12:—

ప్యాక్టరీ		27-4-9
నూండియా	బస్తా 1-కి	స్టాకులేదు
ఈయ్యారు చక్కెర	9 మణుగుల	26-12-9
కొనూరు		27-0-9 27-8-9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 12:—

పవరను 1-కి (టోకుధర)		28-9-0
పవరను 1-కి (చిల్లరధర)		28-9-6
మింటుబార్ గోల్డు తులి 1-కి (రెడి)		41-15-6
,, ,, (నా)		42-1-0
గోల్డుయూసా తులము 1-కి		41-7-6
నీయరెంటి తులము 100-కి (రెడి)		64-4-0
వెండి ,, (వాయి)		63-3-0
వెండిరూపాయలు	1-కి	0-10-6

మద్రాసు రేడియో

(13-2-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు.) 7-35 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ ఇ. ఆర్. పద్మనాభ భాగవతరు (వీడేలు) 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 8-50గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నం : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలలకై ప్రసారం. 2-0 గం. శ్రీ ఇ. ఆర్. పద్మనాభ భాగవతరు (వీడేలు)) 2-30 గం. స్త్రీలకై ప్రసారం. (తమిళము) 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 తెలుగులో వార్తలు. 2-55 గం. వాద్యసంగీతము. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం : 4-0 గం. పిల్లల విద్యావిషయిక ప్రసారం. (తమిళము) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. గురళి, క్లారియనెట్, వీడేలు వాద్యాలసంగీతం. 5-45 గం. సిద్దన్ పాటలు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీ స్వాతి తిరునాళ్ కచేరీలో సౌభ్యానంయండి పాటలు (ఏ ఐ. ఆర్ గాయకులు) 6-30 గం. "తిరుమలై నాయక్" తమిళనాటిక 7-0 గం. తెలుగులో ప్రపంచ వార్తల విమర్శ - (శ్రీ జి. వి. కృష్ణారావు) 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. తిరుచినాపల్లి లోపలి 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. ఎ. బి. సి. వార్తలు. తెవసంవరం 87 34 మీటర్లలోపలె. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు.) సాయంకాలము: 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామీయులకయి ప్రసారము. 6-30 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. నుండి తాంబరము పాటలు (ఏ. ఐ. ఆర్. గాయకుడు) 10-0 గం. మధురమణి అయ్యరు సోలో రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం : 7-30 గం. సంగీతం. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ యస్. యస్. కృష్ణస్వామి అయ్యంగారు (గాత్రం) 8-50 గం. ఆంగ్లవార్తలు. 9-0 ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ వేణుగోపాలనాయుడు (క్లారియనెట్) 2-0 గం. విద్యానిమయిక ప్రసారం. 2-30 గం. గ్రామఫోను రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50గం. హిందూస్థానీ గానం. 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం. 5-0 గం వాద్యసంగీతం. 5-15 గం. శ్రీ యస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగారు (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. నాదస్వరం రికార్డులు. 6-15 గం. సంగీతపాఠము. 6-30 గ్రామీయులకై ప్రసారం 7-0 గం. వార్తావిమర్శ. 7-15 గం. తమిళ నాటిక. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతకచ్చేరి. శ్రీ కే. సాంబశివయ్యరు (గాత్రం) శ్రీ కే. సుబ్బు అయ్యరు (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

కలకత్తా షేర్ మార్కెటు

కలకత్తా, ఫిబ్రవరి 11:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో అన్నివిధాల వలలు చాలాదరపు నిలుకడతో నుండెను. జూట్టులు నాలుగరలు కొంతమందంగా నుండెను. తేయాకులు, ప్రత్తి ఇంజనీరింగు వాటాలు గవర్నమెంటు సెక్యూరిటీలు పూర్తిగా నిలుకడతో నుండెను.

బొంబాయిపంటలు

బొంబాయి, ఫిబ్రవరి 11:—

గోధుమలు	(మే)	రూ. 3-13-9
అవిసెగింజలు	(మే)	4-14-0
వేరుసెనలు	(ఫిబ్రవరి)	26-1-0

(అ. ప్రె.)

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, ఫిబ్రవరి 11:—

లివర్పూలుదూది ప్రారంభధర మార్చి 8.26

,, అక్టోబరుదల లెలుపబడినది.

(రూటరు)

మద్రాసు హైకోర్టు

హత్యానేరము : ముద్దాయిల విడుదల

[న్యా॥ బర్న్, న్యా॥ లక్ష్మణరావుగార్ల ఎదుట]

మదరాసు, ఫిబ్రవరి 11:—

కృష్ణస్వామినాయుడు, రాజు అను వారు లిరువురు మాయవన్ అనువానిని జనవరి నూపాంతమున హత్యచేసి నందులకు గాను ఉరిశిక్ష విధింపబడిన సందర్భమున అప్పీలు పై న్యాయమూర్తులు విడుదల చేయుచూ తీర్పునిచ్చిరి.

ప్రాసెక్యూషనుకథ యిట్లున్నది. మాయవన్ అనువాడు ఒక్కిచాలయంలో కీర్తిబడి పెట్టుకొని పాపాళ్ అనునామె యింటియందుండుచూ మెల్లిగా ఆమెతో సంబంధము కలుగజేసుకొనెను. అందుపై గ్రామవాసులకు కోపమువచ్చి గ్రామమునుండి వెళలిపొమ్మనిరి. అంతటి నుండి ఆతడు సింగసల్లూరుకు పోయి వుండెను. అచ్చటకు ముద్దాయి లిరువురు వచ్చి అతనిని కొలపట్టికి గొనిపోయి హత్యచేసిరి. విచారణానంతరము ముద్దాయిలకు శిక్షజ్ఞి ఉరిశిక్ష విధించెను.

న్యాయపూర్తిపరిధైన సాక్ష్యము లేదనియు, సందేహముగ నుండుటచే న్యాయమూర్తులు ముద్దాయిల విడిచిపెట్టుచూ తీర్పు నిచ్చిరి.

* * *

కోర్టును మోసపుచ్చిన నేరము

అప్పీలు పై తీర్పు

(న్యా॥ మాక్లెట్ గారి ఎదుట)

సి. ఎం. ఎ. 240 ఆఫ్ 1940.

ఫిబ్రవరి 11:—

కప్పుస్వామిశెట్టి అను నాతడు ఫోర్జరీ చేసి మోసపుచ్చిన నేరమునకు కంట్లెయింటు బాధలు చేయబడవలసినదిగ విచారింపబడవలసినదిగా ఇచ్చిన ఉత్తర్వుపై బాధలు చేయబడిన సివిల్ మిస్‌లేనియస్ అప్పీలుకు న్యాయమూర్తి తీర్పునిచ్చిరి.

ఒక ఇన్సాల్వెన్సీ పిటిషనులో మొదటి ఋణదాతగా కప్పుస్వామిశెట్టిపుండి 30-1-37 న తేదీన సెల్లూరు అఫీషియల్ వద్దన అతి నరకే ఇన్సాల్వెంటుపై తానుపొందిన డిక్రీ బాకీ వసూలుచేసుకొన్నదూ వసూలుచేయ లేదని దొంగ ఆఫీషియల్ జాబులుచేసి అఫీషియల్ రిసీవరరుండి ఆమొత్తమును వసూలు చేసుకొననుగాని తరువాత ఇన్సాల్వెంటు, కప్పుస్వామిశెట్టిని పార్టీకి, మోసనేరములకు ప్రాశిక్యూట్ చేయవలసినదిగ దాఖలుచేసుకున్న పిటిషనును సబార్డినేటు జడ్జికొట్టివేసెను. దానిపై అప్పీలు చేయగా జిల్లాజడ్జి దానిని క్రిందకోర్టుకు పంపెను. ఆవుత్తరువుపై రివిజనుపిటిషను దాఖలు చేయబడెను. హైకోర్టువారు రివిజను పిటిషనును కొట్టివేయుచూ ఒరిజినల్ పిటిషనును జిల్లాజడ్జికి పంపిరి. జిల్లాజడ్జి ప్రాశిక్యూషనుకు ఉత్తర్వుజేసెను, దానిపై ఈసివిల్ మిస్‌లేనియస్ పిటిషను దాఖలుచేయబడెను.

హైకోర్టువారి తీర్పు

న్యాయమూర్తి తమ తీర్పుయం డిట్లనిరి:— ఈకేసు స్థితిమానిన ఇంక ప్రాశిక్యూషను చేసిన ప్రజాక్షేమమునకు భంగము కలుగునట్లున్నది. న్యాయమైనతీర్పు ఇచ్చుటయే గాక, అది ఆచరింపబడునట్లు చూడవలయున్నదనుటకు ఈకేసు చక్కని ఉదాహరణ అయివున్నది.

జిల్లాజడ్జి నిందితుడు దోషమును పెప్పుకొనిన వాడుమాత్రమే గాక, కోర్టును మోసపుచ్చిన నేరస్థుడుగ నూడా అతనినిగూర్చి పరిశీలించుటగాక కేసును ఇంకనూ జరుగనిచ్చుట భావ్యము గాదు. పైన పేర్కొనిన తెంపర సూత్రమున ఇది అనుసరణీయము గాకపోవుటయే కారణము. పైని దలిపిన ధర్మసూత్రమున కనుగుణ్యముగా నుండకపోయి నప్పటికి ప్రాశిక్యూషను చేయకలసిన కేసు వుండవచ్చును. గాని ఇది అట్టిదిగాదు. నేరమును నేరస్థుడు ఒప్పుకొని, పశ్చాత్తాపమైనంత త్వరలో కోర్టువారి ఎదుట తాను చేసిన తప్పుకు పరిహరించుకొనెననుమాట నిర్వివాదాంశము. ఇది 1937 : oll లో జరిగిన విషయము. పైకిచూచిన జంటనే యిది పెద్ద నేరముగ కనిపించక పోవచ్చును. గాని ఎంతమాత్రము నమ్మరాని అతిశయోక్తుల వరకు యిది పెంచబడెను. విచారణకు పూర్వం జరిగిన యీ సందర్భములో ప్రాశిక్యూషను జరుగుట ప్రజాక్షేమమునకు అనుగుణ్యముగ నుండదు. అందువల్ల అప్పీలుకు అనుమతి నిచ్చుచూ, క్రింది కోర్టు కంట్లెయింటును ఉపసంహరించు కొనవలసినదిగ కోరుచున్నాను. ఖర్చుల విషయమై ఎట్టి ఉత్తరువు వుండదు.

ఇట్లాంటి అపీళ్ళలో నోరేసు పబ్లిక్ ప్రాసిక్యూటరుకు సంపదలెన్నా, గవర్నమెంటు ప్లీడరుకు సంపదలెన్నా అనుటలో 1940 సంవత్సరం 762 మద్రాసు ప్రకారము సివిల్ ప్రాసీజరుకోడు దీనికి సంబంధించిన ఆదృష్టితో చూచిన ఇదిసివిల్ వ్యవహారమే అయినను మధ్యవహారము బట్టి గవర్నమెంటు ప్లీడరన్నా పబ్లిక్ ప్రాసిక్యూటరన్నా సంబంధించిన నోటీసు పంపుట మంచిదని నా అభిప్రాయము" అనిరి.

శ్రీ. ఎస్. జయరామయ్యరు, శ్రీ. గోపాల స్వామిగారలు అప్పెలెంట్లతరపున, వి. రామచంద్ర అయ్యరుగారు రెస్పాండెంటు తరపునను, పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రభుత్వ పక్షమునను వాదించిరి.

* * *

ఎగ్మూరు కోర్టు

చెన్నపురి, ఫిబ్రవరి 11:—

కాంగ్రెసు పార్టీలో సభ్యుడును, గాంధీ సేవాసంఘ సభ్యుడైన ఎస్. నారాయణస్వామి అను నాతడు గ్రాత్త వాకలిచేటలో సేవాసంఘభవనము ఎదుట నిన్న ఉదయం యుద్ధవ్యతిరేక నినదముల ప్రారంభించి పిట అంతయు తిరిగి పోలీసుస్టేషను ప్రాంతములకు వచ్చిన తరువాత అరెస్టు చేయబడెను. ఈ సత్యాగ్రహము ఆంధ్రకాంగ్రెసు సంఘ రాజమాన్యమున జరిగెను. ఇతనికి జుబ్బావిధి ఆలీగారు వివారించి నూరుపలలు కఠినశిక్ష విధించిరి. ఏ క్లాసు నిచ్చిరి.

చిత్రాదేవి నాల్గవసర్కిల్ కాంగ్రెసు సంఘ సభ్యుడు బి. ఎస్. బాలకృష్ణన్ గారు నిన్న 10-30 గంటలప ఆదికేశవ పెరుమాళ్లుకోవిల ఎదుట సత్యాగ్రహము చేసి నందులకు అరెస్టు చేయబడి వీర్రెజిడెన్సీ మేజిస్ట్రేటుచే మూడునెలలు కఠినశిక్ష విధింపబడెను. సి. క్లాసు నిచ్చిరి.

కొలాంబో రబ్బరు

కొలాంబో, ఫిబ్రవరి 11:—

నేడు రబ్బరు వేలవాపు, క్రేప్ తెంపూ 50 సెంట్లు.

నిన్నటి ముగింపుధర అణా

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి)		రూ. 34/50
కొబ్బెరనూనె (యఫ్. ఓ. బి. టన్ను 1-కి)		రూ. 222/50

(నామకం)

(అ. ప్రె.)

మీ కుటుంబములోని వారి దంతములను కాపాడుటకు మితవ్యయ సాధనము

తల్లులకిది శుభవార్త! శ్రేష్ఠమైనటూత్ పేస్టు. ఖర్చుతక్కువ. ఇందులకు కారణమేమన మిగతా పేస్టులను వాడేదానిలో Kolynos కోలినాస్ పేస్టు సగము వాడిన చాలును. తదితర పేస్టుల కంటె రెండింతలు ఎక్కువసేపు ఉపయోగించును. బ్రష్‌పై అరఅంగుళము పేస్టు చాలును.

Kolynos కోలినాస్ దంతములను పరిశుభ్రపఱచి, మెరుగుపెట్టే విధానము నమ్ముటకు వీలు కానంత చిత్రముగా నుండును. దంతములకు హాని చేసూర్చు విషక్రిములను ఇది నిర్మూలించి, దంతములను తెల్లపరచును. అదా చేసి, మీకుటుంబమునకు శ్రేష్ఠమైన టూత్ పేస్టు ఉపయోగింపవలె ననిన కోలినాస్ Kolynos కొనుడు. ఇది శీఘ్రముగాను, ఎక్కువగాను శుభ్రపఱచును. సునాయాసముగా వాడవచ్చును.

పోడిమికి పెద్దట్యూబును కొనుడు.

కోలినాస్ Kolynos లో జంతువులక్రొవ్వు లేదు. మానవహస్తముతో స్పృశింపబడదు.

826

KOLYNOS
the economical
DENTAL CREAM

స్వాతంత్ర్య శంఖము

సిడ్నీ సభలో ఉపన్యాసాలు

సిడ్నీ, ఫిబ్రవరి 10:—

బ్రిటిషు సామ్రాజ్య సంఘటనలో ఆస్ట్రేలియా, గ్రీసు, స్వతంత్ర ఫ్రాన్సు ప్రతినిధులైన వక్తలు స్వాతంత్ర్యపు శంఖమును పూరించుచూ ఉపన్యసించిరి.

ఆస్ట్రేలియా కామన్వెల్తు సైనికమంత్రి అయిన స్పెండరుగారిట్లన్నారు. "పసిఫిక్ మహాసముద్రములో యుద్ధము జరిగేటి, నేనిది కూడా మధ్య ప్రాచ్యమున సామ్రాజ్య సైన్యజయాపజయములపై ఆధారపడి యుండును. రాబల ఆమరాలు కూడా విధి నిర్ణయమూర్తులు కావచ్చును. ఈ సంవత్సరంనాటి యుద్ధములో నిర్ణయాత్మకము కావచ్చును. ఒకటే దేశము, ఒకటే సామ్రాజ్యము, ఒకటే రాజు, ఒకటే పతాక, ఒకటే స్వాతంత్ర్యము. నీకృతజ్ఞతైన జయము మనకు ఉండవలెను.

"గ్రీసులు తమ స్వాతంత్ర్యమును నిధినిక్షేపంగా చూస్తారు. స్వాతంత్ర్యముకొరకుతమ స్త్రీలు, పిల్లల ప్రాణాలను వారు త్యాగము చేస్తారు. అని గ్రీసు కాన్సులు జెనరలు ట్రిపానిస్ పలికెను.

"స్వతంత్ర ఫ్రాన్సు పక్షము బ్రిటిషు సామ్రాజ్య పక్షము, అంతే ఒకటేనని ఆస్ట్రేలియాలోని స్వతంత్ర ఫ్రెంచి నాయకుడు జెనాస్ గట్టిగా చెప్పెను.

* * *

ప్రాశిక్యూటరుకు ప్రాశిక్యూషనుకు సంబంధించిన నోటీసు పంపుట మంచిదని నా అభిప్రాయము" అనిరి.

శ్రీ. ఎస్. జయరామయ్యరు, శ్రీ. గోపాల స్వామిగారలు అప్పెలెంట్లతరపున, వి. రామచంద్ర అయ్యరుగారు రెస్పాండెంటు తరపునను, పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రభుత్వ పక్షమునను వాదించిరి.

* * *

ఎగ్మూరు కోర్టు

చెన్నపురి, ఫిబ్రవరి 11:—

కాంగ్రెసు పార్టీలో సభ్యుడును, గాంధీ సేవాసంఘ సభ్యుడైన ఎస్. నారాయణస్వామి అను నాతడు గ్రాత్త వాకలిచేటలో సేవాసంఘభవనము ఎదుట నిన్న ఉదయం యుద్ధవ్యతిరేక నినదముల ప్రారంభించి పిట అంతయు తిరిగి పోలీసుస్టేషను ప్రాంతములకు వచ్చిన తరువాత అరెస్టు చేయబడెను. ఈ సత్యాగ్రహము ఆంధ్రకాంగ్రెసు సంఘ రాజమాన్యమున జరిగెను. ఇతనికి జుబ్బావిధి ఆలీగారు వివారించి నూరుపలలు కఠినశిక్ష విధించిరి. ఏ క్లాసు నిచ్చిరి.

చిత్రాదేవి నాల్గవసర్కిల్ కాంగ్రెసు సంఘ సభ్యుడు బి. ఎస్. బాలకృష్ణన్ గారు నిన్న 10-30 గంటలప ఆదికేశవ పెరుమాళ్లుకోవిల ఎదుట సత్యాగ్రహము చేసి నందులకు అరెస్టు చేయబడి వీర్రెజిడెన్సీ మేజిస్ట్రేటుచే మూడునెలలు కఠినశిక్ష విధింపబడెను. సి. క్లాసు నిచ్చిరి.

కొలాంబో రబ్బరు

కొలాంబో, ఫిబ్రవరి 11:—

నేడు రబ్బరు వేలవాపు, క్రేప్ తెంపూ 50 సెంట్లు.

నిన్నటి ముగింపుధర అణా

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి)		రూ. 34/50
కొబ్బెరనూనె (యఫ్. ఓ. బి. టన్ను 1-కి)		రూ. 222/50

(నామకం)

(అ. ప్రె.)

బందరు లేడీస్ రిక్రియేషను క్లబ్బు

నూతన కార్యవర్గపు ఎన్నికలు

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 10:—

బందరులోని లేడీస్ రిక్రియేషన్ క్లబ్బు వారి జనరల్ బాడీ మీటింగు నిన్న సాయంకాలము క్లబ్బు భవనమున జిల్లా కలెక్టరు గారి పతీమణిగారైన ఇ. యం. పాలంగారి అధ్యక్షతను జరిగెను. ఈ సంవత్సరంలో క్లబ్బుయొక్క కార్యనిర్వాహక వర్గమునకు మిసెస్ పాలుగారిని అధ్యక్షురాలుగను, జిల్లా డాక్టరు పతీమణి మిసెస్ శ్యామలాగార్ని ఉపాధ్యక్షురాలుగను, శ్రీమతి పి. వరుయుంతి జేగారిని కార్యదర్శిగను, మిసెస్ అనుత్తి భోక్కరమ్మగారిని కోశాధిపతిగాను ఎన్నుకొనబడిరి. శ్రీమతులు యస్. చెల్లమ్మగారు, అమ్మన్నగారు, కొల్లిపర శేషమ్మగారు, కె. సర్వజ్ఞాన గారి పతీమణిగారును ఇతరకార్యనిర్వాహకులుగను ఎన్నుకొనబడిరి.

ఈ పట్టణమునుండి జిల్లాబాబు సందర్శనమ జిల్లాజడ్జి భార్యగారగు మిసెస్ ఆర్. యస్. సుబ్రహ్మణ్య అయ్యరుగారు క్లబ్బులో స్త్రీలకు జరుపబడు పోటీ ఆట లన్నింటిలోను ఉత్తీర్ణులైనవారికి బహుమతి నిచ్చుటకును, బందరులేడీ ఆంధ్రిస్ ప్రభుత్వ పాఠశాలలోని శెలవుదినాలందు స్త్రీనింపాలు బాలికలకు జరుగు పాటి ఆట లన్నిటిలో ఉత్తీర్ణులైనవారికి బహుమతి నిచ్చుటకు రెండు వాయిలిన్ షీల్డు జంటికప్పులను బహుమతిగా నివ్వనున్నారు.

క్లబ్బు ప్రాకారపుగోడను పూర్తిచేయుటకు చల్లపల్లి రాణీగారు యిచ్చిన వెయ్యి రూపాయల విరాళము నిచ్చిరి. ఇందు నిమిత్తమే రాణీగారు గత సంవత్సరము మరొక వెయ్యిరూపాయలు విరాళ మిచ్చిరి.

ఇటలీకి బొగ్గు వెళ్లుటలేదు

గోధుమను అమెరికాలో డబ్బు దాచిపెట్టియుంటుట

కరాచి, ఫిబ్రవరి 10:—

పైలీషియా, సెలేనియా బొగ్గుగనుల నుండి ఇప్పుడు బొగ్గు ఉత్తర ఇటలీకి పోవుట లేదని బ్రిటిషు సామ్రాజ్య లక్ష్మి మండలిసంఘమునుండి వారి స్థానిక కార్యాలయమునకు ఇవ్వబడిన తంతి తెలిపినది.

గత 20 నెలల నుండి కార్బిక్, మెరిటియా బొగ్గు గనులు క్రమంగా ఇటలీకి బొగ్గు సరఫరా చేయుచుండినవి.

కేవలం తోలు అట్టలుగల జోళ్లను తయారుచేయుచూ దని గ్రాత్త ఇటాలియను ఉత్తరువు చేయబడిన కడ ఇటలీ స్థితి ఆతంతిలో తెలుపబడినది.

"20 లక్షల టాలర్లకు పైగా ఫీల్డు మార్షలు నోరింగు అమెరికాలోని దాని పెట్టియున్నాడని నిన్నటి పత్రిక ప్రకటనదని కూడ అతంతిలో తెలుపబడినది.

యుద్ధప్రారంభం మొదలు 1940 ఆగస్టు వరకు బ్రిటిషు కోస్తా దేశములు 4700 కార్గో నౌకలను కోల్పోయినట్లు తెల్పినది. అందు వల్ల 16500 నౌకలు ప్రయాణాలు చేయలేక పోవచ్చినది. అని కూడా ఆతంతిలో తెలుపబడినది.

బందరులో నూలువడుకు కేంద్రములు

డాక్టరు పట్టాభిగారి తనిఖీ

నూలువడుకు స్త్రీలకు డాక్టరు గారి హితము

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 9:—

బందరులో డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి ప్రధానత్వమున నడుపబడుచున్న నూలువడుకు కేంద్రములు నిర్మాణ కార్యక్రమములోని ముఖ్యనిబంధనయిన ఖద్దరువడుకు కేంద్రములు పట్టణము లో పదింటిని స్థాపించియుండిరి. డాక్టరు పట్టాభిగారు ఈకేంద్రము లన్నియు పోలీసు పనిచేయుచున్నవో తనిఖీ చే

ఫ్రాంకో-ముసోలినీ సమావేశం

ఆంధ్రపత్రిక

1941 సం. ఫిబ్రవరి 12 తేది బుధవారము

బాల్కన్లలో నాజీయుద్ధ ప్రయత్నములు

ఢిల్లీ అసెంబ్లీ

సుభాసుబోసుగారి పేరు పిలువబడుట

అడ్జర్నమెంటు ప్రతిపాదనలు త్రోసివేయబడుట

సింహళ నివేదికప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

కృష్ణకాంత మాలవ్యాగారి మరణమునకై సంతాపము

అసెంబ్లీ పద్యులుగానుండిన కృష్ణకాంత మాలవ్యాగారు మరణించినందున వారి మరణమునకై అసెంబ్లీ సభలోని పార్టీనాయకులు తమ సంతాపమును తెలియజేయుచు యుపన్యసించిరి. ముస్లింలీగు పార్టీయొక్క డిప్యూటీ నాయకుడగు జి. బి. సైరాంగారు మాట్లాడిరి. కాంగ్రెసు నేషనలిస్టుపార్టీ తరఫున యం యస్. అనీగారు మాట్లాడిరి. సభాధ్యక్షులు కూడా తమ సంతాపమును తెలియచ్చిరి. పండిత ప్యారేలాలు శర్మగారి మరణమునకై గూడ పై జెప్పినవారు తమ సంతాపము తెరిగించుచు ఉపన్యసించిరి.

పండిత కృష్ణ కాంత మాలవ్యాగారి పాండిత్య విశేషములను కొనియాడిరి. వారుహిందీలో గొప్ప పండితులు. భారతదేశములో గ్లైదరు విమానములు (సింహంగవాహనములు) యుపయోగించును ప్రోత్సహించుటకై కృష్ణకాంత మాలవ్యాగారు చాల శ్రద్ధ వహించిరి.

పండిత ప్యారేలాలు శర్మగారు కాంగ్రెసు వారగా నుండిరి. వారు సంయుక్త పంగణాల మంత్రిగా పనిచేసిరి.

మధ్యపరగణాలలో ఒక మహమ్మదీయ సమాధినద్ద నేనలు

గత నవంబరు 19 వ తేదీని మధ్య పరగణాలలోని బర్హాంపూరులో నున్న ఒకమహమ్మదీయ మహాత్ముని సమాధి నద్ద బ్రిటిష్ పటాల మొకటి మకాము చేసెను. ఆ పటాలము అక్కడ డేరాలు వేసికొనెను. ఆ డేరాలు ఆ పవిత్ర సమాధినద్ద వేయబడెను. సమాధి ఆవరణ యింతవరకు గలదో సరిహద్దు తెలియలేదు. ఆ పటాలము అక్కడనుంచి నుకాయి ఎత్తివేసి వెళ్లిపోయిన కిమ్మట దీనియత్నవేయగా ఆ పటాలము ఆసమాధి ఆవరణ కొంతభాగమును కూడా తెలియక ఆక్రమించెనని తెలిసినది. అందుకు పైనికాధికారులు తమవల్ల పొరబాటు జరిగినందుకు క్షమించవలెనని సమాధి ధర్మకర్తలను కోరిరి

ఈవిషయ సులను సైనికశాఖ కార్యదర్శి యగు ఒలివ్వీగారు సభలో తెలియజేసిరి

నవంబరు 19 తేదిని ఆ పటాలము ఆ మహాధిపతి ప్రదేశాన్ని బలాత్కారంగా ఆక్రమించిన దనియు దానిని గూర్చి, ఒక జరూరు తీర్మానమును ప్రతిపాదింప గోరుచున్నానని యు మాలానా జఫరాలీ గారు అట్టి జరూరు తీర్మాన ప్రతిపాదనకై అనుమతి కోరియుండిరి

సింహళ ప్రతినిధివర్గ రాయబార నివేదిక

సింహళ ప్రతినిధివర్గమునకును ఇండియా ప్రతినిధివర్గమునకును జరిగిన రాయబారమును గూర్చి సింహళ ప్రతినిధివర్గము తయారుచేసిన పత్రము స్టేటుపత్రములలో ప్రతిపాదించెను. ఆ నివేదికయున్ను, ఇండియా గవర్నమెంటు వారు సదరు సంభాషణలను వివరించుచు చేసిన ప్రకటనయున్ను ఢిల్లీ అసెంబ్లీసభలో నేడు విద్యాశాఖా కార్యదర్శియగు జే. డి. సైదుగారిచే ప్రతిపాదింపబడెను. ఆ నివేదికపాద ఇండియా గవర్నమెంటువారి అభిప్రాయప్రకటన కూడా నివేదింపబడెను. ఈ విషయమైన లండనులో గవర్నమెంటువారి ప్రకటనమాత్రము నక్షత్ర అసెంబ్లీ సభ్యులలో కొందరికి చెరకెదని యస్. యి. జేస్సుగారు చెప్పిరి ఈ రీతిగా ఒక ప్రకటన వెయుటకంటె, యీ అసెంబ్లీ సభలోనే గవర్నమెంటువారొక ప్రకటనను యీ ఛభ్యులెయెడ సుబతిచేసియుండవలసినది. ఎందువల్లనగా ఆ వ్యవహారవిషయము గూర్చి సుబ్బయైనది. లిఖితమైన ప్రకటన చేస్తి మగునారు పత్రికలలోమాత్రమే యీ సభ్యులు చదువుకోవలరు.

అప్పుడు సైదుగారు ప్రభుత్వ ప్రకటనను సభలో చదివి ఈ వ్యవహారవిషయమై 14.2.41 తేదిని (శేకర సభాన్యవహారములు లార్డ్రికాగానే) చర్చ జరుపబడును.

భీమాశాసన సవరణచట్టము

భీమాశాసనమునకు సంబంధించిన సవరణ చట్టము నొకదానిని సర్ రామస్వామి మొదలియారు గారు (వ్యాపారశాఖా సభ్యులు) ప్రతిపాదించిరి.

భీమాశాసనములోని 7 సె॥ ప్రకారంగా భీమాకంపెనీలు కొంత మొత్తమును సర్కారు వద్ద హామీడిపాజిట్టుగా కట్టవలెను. ఆ మొత్తమును వాయిదాలుగా చెల్లించవలెను. ఈ వాయిదా మొత్తములను తాత్కాలికంగా తగ్గించు నిముత్తమై యీసవరణ చట్టము దేశింపబడినది.

కొందరు సభ్యులు సూచించిన ప్రకారము శుక్రవారంనాడు యీచట్టము విషయమై చర్చింపబడుటకు తేదీ నిర్ణయింపబడెను.

అసెంబ్లీలో నేడు 8 అడ్జర్నమెంటు ప్రతిపాదనలు

నేడు అసెంబ్లీ సభలో 8 అడ్జర్నమెంటు తీర్మానములను ప్రతిపాదింపగోరిరి. కాని అసెంబ్లీసభ్యులు తగినంతమంది బలపరచకపోవుటవల్ల ప్రతిపాదింపబడలేదు.

జనాభా లెక్కలు

ఉర్దూ భాషలో జనాభా లెక్కల ఫారములలో ఏవియు నమోదు చేయబడరాదని యు హిందీలో వ్రాయబడవలెననియు మాంఘీరులో నిసెన్ససు ఆఫీసరు ఉత్తరువులను జారీచేసెను. ఈ ఉత్తరువు విషయమై ఆక్షేపించుచు యీ సాక్షి నేటుగారు ఒక తీర్మానమును ప్రతిపాదింపగోరిరి.

ఈవిషయమై గత సెప్టెంబరులోనే జరిగినది గనుకను, యిప్పుడ్రాత్రిగా జరిగిన విషయము కాదు గనుకను యీ వ్యవహారవిషయము నవంబరులోనే ముగిసెను. సెన్ససు కమీషనరు ఆ ప్రాంతము సందర్శించి అడ్డరులను రద్దు చేయించెను. కనుక ఆ విషయమై ఆక్షేపణలేదు. ఎన్యూమరేటర్లు ఉర్దూలో కూడా జనాభా లెక్క ఫారములలో నమోదు చేయవచ్చునని అనుమతింపబడెను. అని సర్ రెజినాల్డు మాక్సువెల్ గారు (హోంమెంబరు) చెప్పెను.

ఫారములు కూడా హిందీలోను లేదా ఇంగ్లీషులోను అచ్చువేయబడిన వనియు ఉర్దూమాత్రమే తెలిసినవారు ఆ ఫారములను చదువుకొనజాల రనియు నేటు యీసాక్షిగారు చెప్పిరి.

ఎన్యూమరేటర్ల కందరకు ఆ ఫారములలోని హెడ్డింగులు కంఠస్థమే యని రెజినాల్డు గారు చెప్పిరి.

ఆ తీర్మానం అందువల్ల ప్రతిపాదింపబడలేదు.

పంజాబులో సర్గోదాలోని టెలిగ్రాఫ్ అధికారుల చర్యలను ఆక్షేపించును సర్దారు శాంతిసింగారొక జరూరు తీర్మానం ప్రతిపాదింప గోరిరి.

నుకు గోవిందసింగు ఉత్సవం రోజున అచటి డిప్యూటీ పోలీసు కమీషనరుయొక్క చర్యలను గూర్చి ఒక లంతి వార్త పంపబడెను. ఆ టెలిగ్రాములో డిప్యూటీకమీషనరు యొక్క చర్యలు ఖండింపబడలేదు. కాని ఆ టెలిగ్రామును పంపవద్దని టెలిగ్రాఫ్ అధికారులకు డిప్యూటీ కమీషనరు ఉత్తరువు చేసెను. డిప్యూటీకమీషనరు ఉత్తరువుల ప్రకారం టెలిగ్రాఫ్ అధికార్లు ప్రవర్తించిరి.

వార్తా రహదారిశాఖా సభ్యులను సర్ ఆంధ్రూల్లాగారిట్లు చెప్పిరి:—

టెలిగ్రాఫ్ అధికారులకు సందేహం కలిగితే ఆ ప్రాంతంలో ఉన్న పెద్దసివిలు అధికారికి తెలియజేసి సందేహనివర్తిచేసికొనవచ్చును. సర్గోదాలోని టెలిగ్రాఫ్ అధికారులు ఆ ప్రకారంగా వ్యవహరించిరి. సాధారణ వ్యవహార చర్యలగూర్చిన విషయమై జరూరు తీర్మానమును ప్రతిపాదించుటకు వీలులేదు అని అధ్యక్షుడు ఆక్షేపించెను. తీర్మానం ప్రతిపాదింపబడలేదు.

సత్యాగ్రహం అరెస్టులు

యుద్ధవిషయంలో తమ అభిప్రాయములను న్యాయసమ్మతముగా వెల్లడించుచున్నవారిని ఇండియా డిఫెన్సు రూల్సుప్రకారం అరెస్టుచేయడం అక్రమం అనే తీర్మానం కాజీగారు ప్రతిపాదింపగోరిరి.

ఈ తీర్మానంలోని విషయం చాలా అతివ్యాప్తిగల విషయం. సదరు రూల్సుప్రకారం మేజస్ట్రీట్లు ప్రాసిక్యూషనులు చేయుచున్నారు.

ఈ ప్రాసిక్యూషనులు ఇండియా గవర్నమెంటు వారి ఆజ్ఞలు ప్రకారం జరుగుచున్న వని తీర్మానప్రతిపాదకుడు బుజువుచేయవలసియుండును.

కాజీ:—ఇండియా గవర్నమెంటువారు ఢిల్లీలోనైనా యీపని స్వయంగా జరిపించుచున్నారా?

అధ్యక్షుడు:—యీ తీర్మానము ఢిల్లీకి మాత్రమే సంబంధించినదికాదు గనుక ప్రతిపాదింప వీలులేదు.

యుద్ధగిరాకీ అలవెన్సు

యుద్ధగిరాకీ అలవెన్సులను గవర్నమెంటు ఉద్యోగుల కియ్యవలెను అను విషయమై సర్ జియాయుద్దీను గారొక జరూరుతీర్మానం ప్రతిపాదింపగోరిరి.

అధ్యక్షుడు:— అట్టి అలవెన్సును మంజూరు చేసితేనేగదా యివ్వవలెనా యివ్వక పోవడంగాని జరుగును.

(అ. ప్రె.)

సత్యాగ్రహం

ఉత్తర హిందూస్థానము

అంబాలబోర్డు సభ్యునికి శిక్ష

బీహారులో మరికొన్ని శిక్షలు

ముజఫర్పూరు, ఫిబ్రవరి 11:—

రఘునాతపూరులో యుద్ధవ్యతిరేక కేకలు వేసి సత్యాగ్రహం చేసినందుకు నిన్న అరెస్టు చేయబడ్డ శ్రీ రామనారాయణశర్మగారికి యీదినం 1 సం॥ కఠినశిక్ష విధింపబడెను. ఏ. క్లాసు యివ్వబడెను.

శ్రీ మదనమోహన ఛటర్జిగారికి ఖైదు

కలకత్తా, ఫిబ్రవరి 11:—

దెహిబక్పూరులో సత్యాగ్రహం చేసినందుకు అరెస్టు అయిన శ్రీ మదన్ మోహన్ ఛటర్జిగారు ఆరంబాగ్ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడు నిన్నటిరోజున 6 నెలల శిక్ష విధింపబడెను.

కర్కెండుబజారు (ధన్బాద్)లో ఫిబ్రవరి 4 వ తేదీని సత్యాగ్రహం చేయగా అరెస్టు అయిన శ్రీ మహాదేవ ఓఝాగారికి నిన్న 8 నెలల కఠినశిక్ష, రూ 50 జరిమానా దానిని చెల్లించనియెడల మరొకనెల శిక్ష విధింపబడెను.

శ్రీ దేవి భవానిమెహర్మాగారివాళ్ళ సాయంత్రం యుద్ధప్రతికూల కేకలు వేసినందుకు అరెస్టు చేయబడిరి.

రఘోపూరు తాణా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి, శ్రీ గౌరిశంకరుసింగారు హోతిపూరులో 4 నెలల కఠినశిక్ష రూ 25 జరిమానా విధింపబడెను.

మధ్యరాష్ట్రం

శ్రీ తికేదారుగారు మహాత్ముని చూచుట

వర్ధా, ఫిబ్రవరి 11:—

నాగపూరు కాంగ్రెసు అసెంబ్లీ సభ్యుడు శ్రీ బ్రజంగ్ తికేదారుగారు నాగపూరు సత్యాగ్రహం విషయమై మహాత్మునితో మాట్లాడిరని తెలుస్తున్నది.

శ్రీ సుఖదేవు అగర్వాల్ గారికి శిక్ష

నాగపూరు, ఫిబ్రవరి 11:—

శ్రీ సుఖదేవు అగర్వాల్ గారికి కోర్టు ముగిసేవరకు శిక్ష రూ 200 జరిమానా, శ్రీ పన్నాలాలు దూబేగారికి కోర్టు ముగిసేవరకు శిక్ష రూ 50 జరిమానా, శ్రీ బి.సి. పర్గారిగారికి కోర్టు ముగిసేవరకు శిక్ష రూ 200 జరిమానా, శ్రీ భక్తపతి దూబేగారికి కోర్టుముగిసేవరకు శిక్ష రూ 100 జరిమానా విధింపబడెను.

గుజరాతు

శ్రీ యస్. యస్. పటేలు అరెస్టు చేయబడుట

అహ్మదాబాదు, ఫిబ్రవరి 11:—

అహ్మదాబాదుజిల్లాలో చండభేడా గ్రామంలో శ్రీ శంకరభాయి పకిర్భాయి పటేలుగారు రేపాళ సత్యాగ్రహం చేయగా అరెస్టు చేయబడిరి.

సత్యాగ్రహ నేరానికై అరెస్టుచేయబడిన శ్రీమతి సుచిరతాకూరు శ్రీమతి సుకన్యాబెన్ పటేలుగార్లకు కోర్టు ముగిసేవరకు శిక్ష రెండు రూ 200 జరిమానా దానిని చెల్లించనియెడల మరి 3 నెలల నిడిబైయా విధింపబడెను.

శ్రీ ఫకీర్భాయి గోవిందపటేలుగారికి యీవాళ 6 నెలల నిడిబైదు విధింపబడెను.

వంజాబు

వైజాడ హన్సురాజ్ సతి అరెస్టు

లాహోరు, ఫిబ్రవరి 11:—

బుధవారం సత్యాగ్రహం చేయినట్లు తెలిపిన వైజాడా హన్సరాజ్ సతి శ్రీమతి లాల్ దేవిగారు సుంగళవారం సాయంత్రం జలందరులో అరెస్టుచేయబడిరి.

శ్రీ బి. మంబలవాన్ భార్గవా గారికి (అజ్మీరుమెవారు రాష్ట్ర) కాంగ్రెసు కార్యదర్శి) ఆజ్మీరులో మంగళవారం మధ్యాహ్నం దేశరక్షణ నిబంధనల క్రింద 1 సం॥ కఠినశిక్ష రూ 100 జరిమానా, దానిని చెల్లించనియెడల మరి 2 నెలల శిక్ష విధింపబడెను.

అంబాలాబోర్డు సభ్యునికి ఖైదు

అంబాలా, ఫిబ్రవరి 11:—

అంబాలాజిల్లా బోర్డు సభ్యుడు శ్రీ జస్వంతసింగుగారికి దేశరక్షణ నిబంధనల క్రింద 1 సం॥ కఠిన శిక్ష విధింపబడెను. వారు బితరగతిలో నుంచబడిరి.

శ్రీ. ఖేరుసింగుగారికి 1 సం. కఠినశిక్ష సత్యాగ్రహ నేరమునకుగాను విధింపబడెను.

బెనారెసులో అరెస్టులు శిక్షలు

బెనారెసు, ఫిబ్రవరి 11:—

శ్రీమతి కమలాదేవి, శ్రీరామదేవ ఆర్యా, శ్రీ గంగాశంకరు దీక్షిత్, (బెనారెసు విద్యార్థుల సంఘాధ్యక్షులు) శ్రీ. వి. నారాయణ, సింగ్, శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ భగవాన్ దాస్ గార్లు సత్యాగ్రహం సందర్భమున అరెస్టు చేయబడిరి.

శ్రీమతి నిరుపాలదేవికి 2 నెలల శిక్ష, శ్రీమతి భగవతి దేవికి 3 నెలలశిక్ష, శ్రీయుతులు గోపీనాథ్ పరిక్, మన్నాలాలు మహాదేవసింగు జగన్నారాయణ్ గార్లకు జరీ 6 నెలల శిక్ష విధింపబడెను.

బొంబాయి

బొంబాయి కార్పొరేషను సభ్యులు ప్రస్తుతం సత్యాగ్రహం చేయరాదు

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బొంబాయి కార్పొరేషనులో కాంగ్రెసు పార్టీ సభ్యులైన వారు సత్యాగ్రహ ప్రమాణములో సంతకంచేసియుండి యిప్పటివరకు యింకా సత్యాగ్రహము చేయనట్టి వారు ప్రస్తుతం సత్యాగ్రహం చేయరాదని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు వారికి చెలిపెను.

సంయుక్తరాష్ట్రం

అలహాబాదునగర మేజిస్ట్రేటు యీక్రింద వారిని దేశరక్షణ నిబంధనల క్రింద శిక్షించెను.

ముజఫరుహు నేను 15 నెలల కఠినశిక్ష, రూ 50 జరిమానా, దానిని చెల్లించనియెడల మరి 6 వారాలశిక్ష. మసురిమద్దిన్ గారికి 1 సం॥కఠినశిక్ష రూ 50 జరిమానా దానిని చెల్లించనియెడల మరి 6 వారాలశిక్ష. నగర కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ నెయిన్ సింగ్ కపూరుగారికి 1 సం॥ కఠినశిక్ష రూ200 జరిమానా దానిని చెల్లించని యెడల మరి 3 నెలలశిక్ష శ్రీ అజుద్యప్రసాద్ గారికి 1 సం॥ కఠినశిక్ష, రూ 50 జరిమానా దానిని చెల్లించనియెడల మరి 6 వారాల శిక్ష విధింపబడెను.

నూఢిల్లీ

శ్రీ వైద్యరతన్ గారికి 18 నెలల కఠినశిక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—

శ్రీ వైద్యరతన్ గారికి 18 నెలల కఠిన శిక్ష విధింపబడెను.

వీర అర్జున్ సంపాదకుడు శ్రీ జయంతకుమార్ గారికి 1 సం॥ కఠినశిక్ష రూ 50 జరిమానా దానిని చెల్లించని యెడల మరి రెండునెలల శిక్ష విధింపబడెను.

సిద్ధవటం తాలూకా

శ్రీ చేకూరు అయ్యపశెట్టిగారి అరెస్టు

బంగిట్టు, ఫిబ్రవరి 10:—

ఫిబ్రవరి 10 తేదీ పురుషయం 6 గంటలకు సిద్ధవటం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ చేకూరు అయ్యపశెట్టిగారు తన స్వగ్రామమగు యల్లంపేటలో సత్యాగ్రహముచేయగా ఒంటినిట్ట సబ్ యిన్స్పెక్టరు శ్రీ చిన స్వామినాయుడుగారు అరెస్టుచేసి 15 రోజులు రిమాండుకోరి రాజంపేట శ్రీ జాయింటు మేజిస్ట్రీటువారిదగ్గర పంపియున్నారు.

(జ. వి.)



కడచిన శనివారం లక్నో విశ్వవిద్యాలయములో విద్యార్థుల క్రికెటు జట్టుకు, విద్యార్థుల క్రికెటు జట్టుకు జరిగిన పోటీలో విద్యార్థులజట్టు గెలిచినది. కుడిపైపున కడపటనున్న టాజీను నాబిబుల్లాసన్య విద్యార్థుల జట్టు కాప్టను. ఈమతంత్రి లక్నో విశ్వవిద్యాలయపు నైనుధాన్సలరు.

గాంధిగారి మీద జవ్వు వారంటు

తాణా మునిసిపాలటీ జారీచేయ నిశ్చయించుట

"గాంధి ఆశ్రమం" పన్నుకై చర్య

బొంబాయి, ఫిబ్రవరి 11:—

తాణాలోనుండే గాంధి ఆశ్రమం చెల్లించవలసిన పన్నుకై మహాత్మాగాంధిగారి మీద నొకజప్తు వారంటును జారీచేయ తాణా మునిసిపాలిటీ నిశ్చయించెనని "ఈవెనింగు న్యూస్" తాణానిలేఖరి తెలుపుచున్నాడు.

ఈ ఆస్తి మహాత్మా గాంధిగారికి 1928 సంవత్సరమున దానమివ్వబడెను. కొంతకాలం యీఆశ్రమంలో డా॥ అంబేద్కరుగారు హరిజన విద్యార్థులకుగాను నొక ఉచితవసతిస్థానం నిర్వహించిరి. 1936 సంవత్సరం మహాత్మాగాంధిగారు యీఆస్త్రమానికి ధర్మకర్తలను నియమించి ఆస్తిని వారికి అప్పగించిరి. ఈఆశ్రమము ధర్మసంస్థ యనియు అందువల్ల తాణామునిసిపలు చట్టం ప్రకారం పన్నును చెల్లించవలసిన పరిస్థితియు ధర్మకర్తలు అంటున్నారు.

ఆశ్రమం ఆస్తికి 1928 నుండి 1936 సంవత్సరంవరకు మహాత్మాగాంధిగారి చేతులలో నున్న కాలమునకు మహాత్మాగాంధిగారి పేరుమీద నుండి ఆస్తిపరిరక్షణ కాలమునకు ట్రస్టీల పద్దమీదనున్న పన్ను వసూలుచేయుటకు మునిసిపాలిటీ నిశ్చయించినది. (అ. ప్రె.)

రోయిరికు కుటుంబం

తండ్రికొడుకుల చిత్రకళాకౌశల ప్రదర్శనం

త్రివేంద్రం, ఫిబ్రవరి 11:—

నికలను రోయిరికుగారున్నూ, ఆ యన కుమారుడు స్వెటోస్లావు రోయిరికుగారున్నూ రంగులపటాలను చిత్రించడంలో చాలా ప్రఖ్యాతినిపొందారు. వీరు చిత్రించిన రంగులపటాల ప్రదర్శనము యిక్కడ యీవాళ్ళ వుదయం ప్రారంభమయింది. 32 పటాలను ప్రదర్శించారు. వీటినన్నిటిని వీరు కొత్తగా యీసమయమే చిత్రించారు. హిమాలయ పర్వత ప్రాంత సీనరీ వీటి అన్నిటిలోను చిత్రించబడెను. స్వెటోస్లావుగారి వారంలో త్రివేంద్రంవచ్చారు. వీరి పరిశీలనకి దక్కనే యీ ప్రదర్శనమును యేర్పరిచారు. చిత్రకళల ఆవశ్యకతనుగురించి వీరు ఉపన్యసించారు. మహారాణీ నేతు పార్వతీబాయిగారొక్కరు నిన్నపచ్చి యీ ప్రదర్శనమును చూశారు. అప్పు డెవరిని లోనికి రానీయలేదు.

బళ్లారి జిల్లాలో దౌర్జన్యం

ఒకడు మృతినొందుట

బళ్లారి, ఫిబ్రవరి 10:—

బళ్లారిజిల్లాలో బళ్లారికి 6 మైళ్లదూరంలో వున్న దొలేగలుగ్రామంలో హెచ్. కె. ఎల్లప్ప బోయభీమ అనే వారిద్దరు హనుమంతే అనే వాని భార్యతో వ్యభిచరిస్తున్నారని హనుమంతే అనేవాడున్నవాని స్నేహితులు కెలసనమారిగ, తలారి, పరశ, జేవగ, వాడరిమారిగ అనే వారు యీనెల 6 వ తేదీ రాత్రి ఆశ్రమంలో మొసరం పండుగలో ముస్లీములు నిప్పులమీదనుంచి నడవడానికి తవ్వబడిన గుండువద్ద ఎల్లప్పను భీమును కర్రులతో పొడిచారు. కర్రలతో కొట్టారు. వీరి నిద్దరిని బళ్లారి ఆసుపత్రికి తీసుకొనివచ్చారు. వీరిలో ఎల్లప్ప ఆసుపత్రిలో చనిపోయాడు. కెలసనమారిగను మొన్నమన్న తిక్కనవానిని నిన్నమన్న పోలీసువారు అరెస్టు చేశారు. పోలీసుపరిక్షలుయిన స్పెక్టరు ఎం. రామయ్యగారున్ను కస్సా పోలీసు సబుయిన స్పెక్టరున్ను వాకబుచేసి వీరిని 6 గురిని అరెస్టు చేశారు.

(స్వ. వి.)

మీ క్షేమము త్యాగము చేయకుడు

శ్రేష్ఠమైన

వాస్లైన్

పెట్రోలియం జెల్లీ నుంచుకొనుడు కత్తికోతలకు, కాల్పులకు నమ్మకమైన చికిత్స. అందుచే "వాస్లైన్" జెల్లీ అందు బాటులో నుంచుకొనవలెను. చౌకరకము హాని కలిగించును. "వాస్లైన్" జెల్లీ శీఘ్రముగా ఉపశమనము కలిగించును. గాయపడిన తావును పరిశుభ్రముగానుంచును. చర్మదురద తీటలకు శ్రేష్ఠమైనది. ప్రేదుమార్కు "వాస్లైన్" మాత్రము గమనింపుడు.

Vaseline

18-O



ఆఫీసు: పాపు, బెజవాడ.

బన్నూలో సత్యాగ్రహం

కాంగ్రెసు వాదులకు త్రోత్త ప్రచారవాక్యం

గాంధిగారు అనుమతించుట

బన్నూ, ఫిబ్రవరి 11:—

బన్నూలో కాంగ్రెసువాదులు యితర కేకలుపేయడానికి బదులు ఇన్కిలాబ్‌కిని. ఆతని దవానికిని జనులు పట్టుయివ్వరాదని కేకలు వేయుటట్లు మహాత్ముడు ఆజ్ఞేశించవలెనని బన్నూ డిప్యుటీకమిషనరు ఖా॥ బ॥ మస్తాన్ దిలవార్ ఖాన్ గారు మహాత్ముని కోరినట్లు అందరులకు మహాత్ముడు అంగీకరించినట్లును అలాగు సంప్రదింపులో తెలిసెను. బన్నూలో పరిస్థితిబట్టి యిట్టిపని అంగీకరించుటకు చాలా అవసరమని వారు తెలిపిరి. (అ. ప్రె.)

భావస్వాతంత్ర్యము

సూళ్లూరుపేటలో గిలెటిగారి ఉపన్యాసము

(స్వకీయవిలేఖకుడు)

సూళూరుపేట, ఫిబ్రవరి 10:—

విజ్ఞానోదయ మండలి యీజనవాన్యమున స్థానిక సంస్థోన్నత పాఠశాలాభవనమున ప్రధానోపాధ్యాయులు శ్రీ కనుపర్తి వెంకట సుబ్రహ్మణ్యం ఎం. ఎ యల్. టి గారి అధ్యక్షతను సభ జరుపబడెను. ఆర్. గెల్లెటి గారు, ఐ. సి. యస్. (సూళూరుపేట సబ్ కలెక్టరు) "వాక్స్వాతంత్ర్యము" ను గురించి ఉపన్యసించిరి. మిట్టర్ మహాశయుని గ్రంథమునుండి ఉదాహరణ యుక్తముగా కొన్ని 'అణిముత్యములను' వివరించి, ఆంగ్లలేఖ మండలి వాక్స్వాతంత్ర్యాభివృద్ధిని విశదీకరించిరి. మతకర్తల యొక్కయు, రాజకీయ నేతలయొక్కయు ఆక్షేపణలను ఆలాలించి తమగా అనుసరింపక తమ ఆత్మ విజ్ఞానముచే పరిశీలించి అనుకరించుట సర్వశ్రేయ మని ఉద్బోధించిరి. మత రాజకీయ సంఘటనలందు వ్యక్తి స్వయం నిర్ణయాధికారతను బలపరచుచు అధ్యక్షులు సభ ముగించిరి.

బోసుగారి ఢిల్లీపయనం

సర్ జార్జిబోసుగారు ఐ. సి. ఎస్. గవర్నరుగారు ఢిల్లీలో జైప్రాయిగారి దర్శనమునకు పోయివచనియు, అచట వేరుశనగ సభకు హాజరగుదురనియు తెలియుచున్నది.

శ్రీ కిరణ్‌శంకరరాయిగారు వర్ధాకువెళ్ళనుండుట

కలకత్తా, ఫిబ్రవరి 11:—

శ్రీ కిరణ్‌శంకరరాయిగారు బెంగాలు కాంగ్రెసు పార్టీ మెంబరీ పార్టీనాయకుడు రాబోవువారమున వర్ధాకు మహాత్మాగాంధిగారితోను, శ్రీ రాజేంద్రప్రసాద్ గారితోను రాష్ట్రీయశాసనసభ్యులకు సంబంధించిన విషయాలను చర్చించుటకు వెళ్లెదరు. (అ. ప్రె.)

50 సంవత్సరాల ప్రఖ్యాతి చెందిన

మదనమంజరి

ఛార్మినార్, స్వర్ణపుష్పరసము, పిల్లికిక్కర్పుపొడి గుణమును బట్టి కర్తవ్యము, కర్తవ్యము అధికారపడుచుము. రు. 1

మదనమంజరి ఫార్మసీ, సైదాబాదు, మదరాసు.

గుంటూరు ఏజంట్లు:—లక్ష్మీ మెడికలు స్టోర్సు.

నర్సీపట్నం ఏజంట్లు:—కె. ఆర్. బాబుగెస్టు.

కడుపునొప్పితో పిచ్చిపట్టినట్లయినది

మీ కడుపునొప్పి ఎంతకాలము నుండి ఉన్నదైనను—ఎంత తీవ్రముగా నున్నను—మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు ఆ కడుపునొప్పిని, దాని కారణమును కూడ నివారించును.

"జె. ఆర్." విషయము చూడండి. ఆయన గత యుద్ధానంతరము సైన్యమునందలి పేసిన పటినుండి కడుపులోని ఆమ్ల సంబంధమగు వ్యాధితో బాధపడుచుండెను. పండ్లన్నియు పీకివేసికొన్నాడు. అయినా ఏమీ గుణము కన్పించలేదు. చౌక మందు లెన్నో వాడినాడు. బాధలలాగే వుంది.

ఆయన వ్రాసేది చూడండి:—

"నాకు బాధవల్ల పిచ్చ ఎక్కినట్లయింది. నాబాధ ఎవ్వరికి తెలియదు. మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు కొనడానికి నిశ్చయించుకొన్నాను. నేను 1½ చెంచాడు భుజ్యగానే నొప్పి కొంచెముగా తగ్గటము నాకు ఆశ్చర్యము కల్గించింది. చాలా అద్భుత మనిపించింది."

మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ MACLEAN BRAND Stomach Powder వాడుటవల్ల త్వరలో బాధ నివృత్తి పొందిన వేనకువేల కేసులలో ఇది యొకటి. ఈ ప్రఖ్యాతిపొందిన (లేక ఒక్కలను) మీ కొప్పైకి కూడ ఏల వాడరాదు? వాడుటవల్ల మీ రెక్కువ కాలము కడుపునొప్పి సహించవలసిన అవసరముండదు. కాని, కార్టన్ సీసాల మీదను,

Alex. C. Maclean

కార్టన్ పైన ఎర్ర సీలుపైనను "ALEX C. MACLEAN" అనే సంతకము ఉన్నదో లేదో అని గమనించండి. ఇట్టి సంతకము లేనిచో అది నకలుమైనది కాదు. ఎప్పుడూ విడిగా అమ్మబడదు. కార్టన్లలో సీసాలలో (పౌడరి లేకపిల్లల రూపముగా) నే అమ్మబడును. అందరి కెమిస్టులవద్దను, అన్ని స్టోరులలోను దొరకును.



Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras